REGD: NO H. 18 | విడిప్రతి 0–20 పై. | 20–11–64 శుక్రవారం

జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 36] | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | [సంచిక 47

నెహ్రూకు అంతర్జాతీయ స్మారకచిహ్నం

"ఆధునిక ప్రపంచంలో జవహర్‌లాల్ నెహ్రూ నిర్వహించినపాత్ర" అనే విషయంపై ఒక రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సును యేర్పాటుచేసి, ఆ సమావేశానికి ప్రపంచ ప్రఖ్యాత తత్వవేత్తలు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, రచయితలు, కళాకారులను రావించి మానవ నాగరికత వైభవులను గురించి చర్చించే యేర్పాటు చేయాలని పశ్చిమ జర్మనీ ప్రతిపాదించిన తీర్మానాన్ని యునెస్కో కార్యక్రమ నిర్ణయ సంఘంవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఈ నెహ్రూ స్మారక సమావేశాలు రెండుసంవత్సరాల కొకపర్యాయం జరుగుతాయట. సభ్యరాజ్యాలు కనీసం ఒక లక్ష డాలర్లయినా విరాళంగా యివ్వాలనికూడా కోరడమైంది. అంతర్జాతీయ స్థాయిలో యింతటి బృహత్తర కార్యక్రమం ఏర్పాటు కావడం నెహ్రూ విశాలవ్యక్తిత్వ వైభవానికి ఒక తార్కాణం.

'ఉక్కు' మంత్రి కంచువిగ్రహ రభస!

అవిష్కరణకు ప్రధానిమీద ఒత్తిడి: చేయనందుకు వారిపై కినుక!

మూడుమాసాలనుండి జరిగిన ఈ ప్రయత్నం తెలియదా?

(మా హైదరాబాదు విలేఖరి)

కేంద్ర ఉక్కు గనులమంత్రి, తిమ్మారెడ్డిగారి మాటల్లో చెప్పాలంటే, భారత ప్రబుద్ధనాయకుడు నీలం సంజీవరెడ్డిగారి కంచువిగ్రహ ప్రతిష్ఠాపన విజయవాడలో ఒక పొరపాటుగా, అటు సంజీవరెడ్డిగారికికాని, యిటు విజయవాడ పౌరులకుకాని గౌరవప్రదంకాకుండా తయారైంది. ప్రకాశంగారి తరువాత అంతటి ప్రజల "అమంగనాయకుడు"గా చెప్పబడుతున్న ఆయన విగ్రహాన్ని సాయుధ పోలీసులు కావలా కాయవలసినస్థితి యేర్పడింది.

ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి ఈ విగ్రహావిష్కరణ చేయవలసిందికాని ఆయన చేయ నిరాకరించారని, చివరికి ఈ లాంఛనం నెరవేర్చడానికి కామరాజ నాడార్‌గారే శరణ్యమయ్యారని ఈపాటికి అందరికీ తెలిసిన రహస్యమే. అయితే ప్రధాని తమ నిర్ణయాన్ని చాలా అలస్యంగా తీసుకున్నారు. తీసుకున్నతరువాత దృఢంగా కట్టుబడివున్నారు. నవంబరు 9 సాయంత్రం ఆవిష్కరణోత్సవం జరిగింది. నవంబరు 8 దాకా, ఆవిష్కరణ ప్రధానిగారే చేస్తారని ప్రచారం జరిగింది. అయితే టి. టి. కృష్ణమాచారి ప్రభృతులు ప్రధాని యిలాంటి పనిచేయరు అని విలేఖరులకు యితర్లకూ చెబుతూవచ్చారు. చివరి సమయంవరకు ప్రధానిపైన ఆవిష్కరణ చేయమని తిమ్మారెడ్డి, అతుల్య



ఘోష్ లాంటి 'ఉక్కు' మంత్రిఅనుయాయులు, మిత్రులు వత్తిడి తెస్తూనేవున్నారని ప్రధాని సన్నిహిత వర్గాలద్వారా తెలిసింది. చివరికిఅయిన వుత్సవంలో పాల్గొనడానికిమాత్రం సమ్మతించారు. ఆవిష్కరణ చేయలేదు.

సంజీవరెడ్డిగారు తిరుపతిలో, తమ విగ్రహప్రతిష్ఠాపనకు సంబంధించిన వివాదంపైన వ్యాఖ్యానిస్తూ, విగ్రహాన్ని తొలగించమని తమ మిత్రులకు సలహానిచ్చారు. మరొక మాటకూడాచెప్పారు. స్వర్గీయ నెహ్రూగారు కామరాజ్‌గారి విగ్రహాన్ని మద్రాసులో ఆవిష్కరించారుకదా అని. ఇందులో లాల్‌బహదూర్‌శాస్త్రిగారి వైఖరిపై కినుక కనుపిస్తున్నది. అసలు ప్రతిష్ఠాపన చేయడమే తప్పయితే, ఇప్పుడు తొలగించి వేయడం ఇంకా తప్పుఅవుతుంది. ఈ ప్రతిష్ఠాపన కార్యక్రమమంతా మూడు మాసాలనుంచి జరుగుతున్నది. దీని విషయం తమకేమీ తెలియదని సంజీవరెడ్డిగారు చెబితే వింతగా ఉంటుంది.

కస్తూర్బాగాంధీ స్మారకనిధి వసూళ్ళు ముమ్మరంగా సాగుతున్నరోజుల్లో, అబ్దుల్ కలాం ఆజాద్‌గారి కార్య నిర్మాణంకూడా జరిగింది. వెంటనే కొందరు ప్రముఖులు వేగంఆజాద్ స్మారకనిధివసూలుకు విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తిప్రకటన చూసిన తక్షణమే ఆజాద్‌గారు వ్యతిరేకించారు. మిత్రుల సద్భావానికి కృతజ్ఞత తెలుపుతూ, ఈ నిధి

—తరవాయి 6వ పేజీలో

గుంటూరు మార్కెటింగుసొసైటీఎన్నిక

కుల ప్రాతిపదికమీద చీలిక: జాగర్లమూడి ఆధిపత్యాన్ని తొలగించాలనే అధికారవర్గ ప్రయత్న విఫలత

ఏ. ఐ. సి. సి. సమావేశం ఏమోకాని గుంటూరుజిల్లాలో కులతత్వం ఇంకా స్థిరపడిపోయింది. అలపాటి వెంకట్రామయ్య, హనుమయ్య లాంటివారు కొందరు ఇంకా ఉన్నా; మంతెన వెంకట్రాజు, కల్లూరి చంద్రమౌళి లాంటి గుంటూరుజిల్లా కాంగ్రెసుమూలవిరాట్టులు విస్మరింపబడినతరువాత, ఆ జిల్లాలో కాంగ్రెసంటే, ఒక ప్రత్యేక కులసంస్థ అనే భావం ఆ జిల్లా అంతటా కనపడుతున్నది. ఏ. ఐ.సి. సి. సమావేశం ముగిసిన రెండురోజులకే జరిగిన గుంటూరుజిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఎన్నికల్లో ఈ కులప్రాతిపదికపైన చీలిక ప్రస్ఫుటమైంది. ఈ సొసైటీని తమ ప్రత్యర్థిఅయిన జాగర్లమూడి

మా హైదరాబాదు విలేఖరి

చంద్రమౌళి అధిపత్యంనుంచి ఏవిధంగానైనా తప్పించాలని గత ఐదారు సంవత్సరాలనుంచి, జిల్లాకాంగ్రెసు నాయకులు ముఖ్యంగా మంతెన వెంకట్రాజు, బ్రహ్మానందరెడ్డిగార్లు ప్రయత్నిస్తూవచ్చారు. ఈ విషయంలో ప్రభుత్వాధికారాన్ని ప్రాబల్యాన్ని ధర్మవిరుద్ధంగా న్యాయవిరుద్ధంగా ప్రయోగించడానికి ఏమాత్రం వెనుకంజ వేయలేదు. కేవలం తన రుజువర్తన, చట్టసమ్మతమైన నిర్వహణమూలంగా, జాగర్లమూడి చంద్రమౌళిగారు తమ అధ్యక్షపదవిని ఇన్నాళ్ళూ పరిరక్షించుకుంటూ వచ్చారు. ఈసారివివిధంగానైనా గుంటూరు జిల్లాపరిషత్తు అధ్యక్షపదవి పోయినప్పటినుంచి ఖాళీగా వుంటున్న ముఖ్యమంత్రి సోదరుడు వెంగళరెడ్డిగారు సొసైటీని

—తరవాయి 6వ పేజీలో

జీవితభీమా
కార్పొరేషన్‌వారి ప్రదర్శనం.
★ ★ ★
నెల్లూరు పురమందిరంలో
25–11–64 సా॥ 5–30 గం॥కు
డా॥ బెజవాడ గోపాలరెడ్డిగారు
జీవితభీమా కార్పొరేషన్‌వారి ప్రత్యేక ప్రదర్శనకు
ప్రారంభోత్సవం గావించెదరు.
25-11-64 నుండి 29-11-64 వరకు
సా॥ 5–8 గంటలమధ్య ప్రతిరోజు చూడవచ్చును.
ప్రముఖులచే ఉపన్యాసములు - వివిధ సాంస్కృతిక
ప్రదర్శనలు–చలనచిత్రప్రదర్శనలుగూడ కలవు
ఉచిత ప్రవేశము
అందరూ రా గోరుచున్నాము.

నిర్మల
కాఫీ పొడి
వక్క పొడి

ఉమ్మడిరైతు

శ్రీ క్రోధి కార్తీక బహుళ పాడ్యమి
శుక్రవారం 20-11-1964

నాగాల సమస్య

మనకు ఏ సమస్య వున్నప్పటైనా అది రావణాసురుని కాష్ఠంలాగా కాలుతూ, చికాకు పరుస్తూ, కలవరపెడుతూ, మన ధనాన్ని కాలాన్ని వృధాచేయడమేకాని; ఒక్కటీ ఒక్క అడుగైనా పరిష్కారమై మనకు మనశ్శాంతిని కల్గించేట్లులేదు. మవం ఎంత సామరస్య దృక్పథంతో, స్నేహ సౌహార్దవైఖరితో వ్యవహరిస్తామో, అవతలివారు అంత బిరబిగుసుకుంటారు, ఆ సమస్యా పరిష్కారం అంతదూరమై పోతుంటుంది.

అటువంటి వాటిలో నాగాసమస్య ఒకటి. ఈ నాగాప్రజలకు ఏమి కావలిస్తే అవంతా యిస్తున్నది ప్రభుత్వం. అందరికంటే మిన్నపట్ల ప్రత్యేక అదరాన్ని ప్రదర్శిస్తున్నది. మిది ఆర్థిక సాంఘికాభివృద్ధికి కృషిచేస్తున్నది. కడకు రాజ్యాంగానికి లోబడి విశిష్ట ప్రతిపత్తితో ప్రత్యేక రాష్ట్రాన్నికూడా ఏర్పాటు చేసింది. ఏతో శిష్యులైన తిరుగుబాటు నాగాలతో శాంతి సంధి చేసుకుంది; శాశ్వత పరిష్కారానికి ప్రయత్నం చేస్తున్నది. ఇప్పటికి మూడు సమావేశాలయ్యాయి. ప మ స్య మాత్రం మొదటికి వచ్చింది.

తిరుగుబాటు నాగాలు సర్వస్వతంత్రమైన నా గా రా జ్య ధోరణిలోనే వున్నారు. భారతప్రభుత్వం నాగా భూమిమీద అధికారాన్ని వదలుకోవాలట! ప్రిటిష్ ప్రభుత్వంలోకూడా తాము స్వతంత్ర ప్రతిపత్తిని అనుభవించారట! అట్లాకాకుండే ఈ వివాదాన్ని అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించాలట! యివన్నీ గొంతెమ్మ కోర్కెలు తప్ప, ఆమోదించేవి కావు, ఆమలుజరిగేవికావు. ఇన్నిరోజుల నుండి సంప్రతింపులు జరుపుతుంటే తమ వుద్దేశ్యమేమిటో బయటపెట్టకుండా, మూడవ సమావేశంలోకూడా వెట్టిందకుంకా, భారత ప్రతినిధివర్గ వాయకుడు దిల్లికి పయనమైనతర్వాత వుత్తరంద్వారా తమ అశయాన్ని ప్రకటించారంటే, వీరు లోలోపల యేదో కుట్రపన్నుతున్నారని, వీరిమెనుక భారతదేశ వ్యతిరేకశక్తియేదో సహాయకారిగా వున్నదనేది స్పష్టమవుతున్నది. అడీగాక, శాంతిసమావేశాలు ఒకవైపు జరుగుతుండగా 1300 నాగాలు తూర్పుపాకిస్థాన్‌లోకిపోవడం, అంతర్జాతీయ సరిహద్దులో కాల్పులుజరగడం, కొహిమాకు ఐదుమైళ్ళదూరంలోకూడా స్వతంత్ర నాగారాజ్యపక్షంగా పన్నులు వసూలు చేయబడుతుండడం...ఇవన్నీ కూడా వారి అంతరంగిక దురుద్దేశ్యాలను వెల్లడిస్తున్నది. ఇ లాంటి పరిస్థితుల్లో సామరస్య సమావేశాలవల్ల ప్రయోజనమేమి వుంటుందనేది ఆలోచనీయాంశం.

నాగాభూమి విషయంలో స్వతంత్ర ప్రతిపత్తిప్రశ్నేలేదని విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్ స్పష్టంచేశాడు. కాని పూర్తిగా భగ్నమయ్యేవరకు నాగాలతో ప్రభుత్వం చర్చలుజరుపుటకే నిర్ణయించినట్లున్నది. వాల్గవ సమావేశం యీ నెలాఖరులో జరుగుతుందటకూడా. వ మావేశాలు, చర్చలవిషయం ఎట్లున్నా; తిరుగుబాటు నాగాలనుండి ఆకస్మాత్తుగా యిటువంటి విపత్తు వున్నప్పటైనా, దానినిఅణచి, ఆ ప్రాంతంలో శాంతిని స్థాపించుటకు

ఈ వారం విశేషాలు

"ఏవరైనా నన్నుగూర్చి ఆలోచించదలిస్తే, వారు ఈవిధంగా చెప్పాలని నా అభిలాష: ఇదిగో ఈ మనిషి, పరిపూర్ణమైన తన మనస్సు, తన హృదయంతో భారతదేశాన్ని, భారతప్రజలను గాఢంగా ప్రేమించినవ్యక్తి. వారుకూడా అతనిపట్ల ఎంతో దయాళువులై వర్తించారు; తమ ప్రేమాతిశయాలను అతనిమీద విస్తారంగా, వివరీతంగా వెదజల్లారు".

అని శ్రీ నెహ్రూ చెప్పుకున్నారు. భారతప్రజలుమాత్రం వారిఆశలను వమ్ము చేయలేదు. వారుఆశించినదానికంటేవారిని ప్రేమిస్తున్నారు, పూజిస్తున్నారు, గౌరవిస్తున్నారు.

నెహ్రూ 75 వ జన్మదినమైన నవంబరు 14 తేది నెహ్రూ బాణాలు చెలామణికి వచ్చాయి. రిజర్వ్‌బ్యాంకు గవర్నరు శ్రీ భట్టాచార్య మొదటి నెహ్రూ బాణాలను ప్రధాని శ్రీ శాస్త్రికి యిచ్చారు. ఈ సందర్భంలో ఒక దిన్న సభకూడా జరిగింది. నెహ్రూ బాణాల అ లో చ న మొదట తట్టింది ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారికే నని శ్రీ లాల్‌బహదూర్ వెల్లడించారు. ఈ వివాదం ఎట్లున్నా; బాణాలమీద 7 వ ఎడ్డాన్ని బొమ్మవలె, గాంధీ బొమ్మేలేని బొడితలతో నెహ్రూబొమ్మను ముద్రించడం మిమి బాగలేదు. నెహ్రూ గాంభీర్యతంతా బోసిలోనేవుంది. బోసిలేనినెహ్రూదిగంబరంగా వున్నట్లుంటారు. ఇప్పు డైనా పిలుంపే నవరించండి.

ప్రధానిగా శ్రీ నెహ్రూ 16 పిల్లనివసించిన 'తీనమూర్తి భవనం' నెహ్రూ మ్యూజియంగా, ప్రదర్శనశాలగా తీర్చిదిద్దబడి, 14 తేది రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్‌చే ప్రారంభోత్సవం జరుపబడింది. శ్రీ నెహ్రూ చిత్రాలు, బొమ్మలు, పుస్తకాలు, వారువాడిన వస్తువులు...అన్నీ ఈ భవనంలో చక్కగా అమర్చబడి, నెహ్రూ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబింపజేస్తున్నాయట. ఈ సంవర్భంలో కేంద్రవిద్యామంత్రి శ్రీ దాగ్లా మాట్లాడుతూ భాష, భావాలరీత్యా ఉత్తమము, పుదాత్తమైన నెహ్రూ పిలుపామేను విద్యార్థులకు పాఠ్యాంశం చేయగలమని ప్రకటించారు. ప్రంశసీయమైన నిర్ణయమిది.

కష్టమైన ఆ హా ర పరిస్థితి, అశాంతికరంగా పరిణమించిన ఓ రి స్సా సమస్య వేడివేడి వాతావరణంమధ్య, పార్లమెంటు, రాజ్యసభల శీతాకాల సమావేశం మొన్న సో మ వా రం ప్రారంభమైంది. వాయిదా తీర్మానాలు, అభినందన ప్రతిపాదనలు, వాద ప్రతివాదాలు గరంగరంగావున్నవి. హద్దులు దా టి వ ర్తిం చి స్పీకర్ అప్పుడే సభ్యులను హెచ్చరించవలసివచ్చిందికూడా!

ప్రభుత్వ ధాన్యం వ్యాపారసంస్థ నిర్మాణానికి సంబంధించి లోకసభలో ఒకబిల్లు ప్రవేశ పెట్టబడింది.

కేరళలో ఆహారపరిస్థితిమీద వుభయ సభలలో వు ద్రేక వాతావరణం కాగ ప్రస్ఫుటించింది. ఈ దుస్థితి కేవలం ప్రభుత్వ అసమర్థతవల్లనేనని సభ్యులు ఆరోపించారు. "చేతనైతే రాజ్యంచేయండి, లేకుంటే గద్దెదిగండి" అనికూడా నిర్మొగమాటంగా అనేశారు. ఆహారమంత్రి సుబ్రహ్మణ్యాన్ని రాజీనామాయిచ్చి ఇంటికి పొమ్మనికూడా కోరారు.

ప్రభుత్వం అయత్తమైవుండడం అవసరం. తిరుగుబాటునాగాలతో యీ చర్చలను కాలనిర్ణయంలేకుండా జరుపుతూ, వారు బలపడుటకు అవకాశం కల్గించడం కంటే, ఈ సమస్యను తాడోపేడో తేల్చుటకు పూనుకోవడం అవసరం.

సుబ్రహ్మణ్యంగారు ఏమి దాచిపెట్టుకోలేదు: జరిగిందేదో జరిగిపోయింది; కేరళకు బియ్యం ధారాప్రవాహంగా నిత్యం పోతున్నది; పరిస్థితి మెరుగుపడింది; మునుపటి పరిస్థితి మళ్లీ పిర్పడికే అవ్పుడడగండి అని సంజాయిషీ చెప్పుకున్నారు. రాజీనామా యిచ్చిపోవడం వారు పోయిగానే వుంటుంది, కాని ఈ క్లిష్టసమయంలో కార్యశక్తి విస్మరించి పారిపొయ్యే పిరికితనానికి నేను పూనుకోలేమ అనికూడా వారు చెప్పుకున్నారు.

ఆహారసమస్యమీద పాలకవర్గం, ప్రతిపక్షాలు అనే శేదకూడా పోయింది. ఈ సమస్యపై ప్రతిపక్షంవారు ఒక వాయిదా తీర్మానం ప్రవేశపెట్టినవుడు, దానిని అనుమతించడమా లేదా అని స్పీకరు సభ్యుల నడిగితే, కాంగ్రెస్ సభ్యులు మౌనం వహించారట. పార్టీ 'కారడా' లేకుంటే దాల విషయాల్లో కాంగ్రెస్ సభ్యులు ఈ విధంగానే స్వతంత్రంగా వ్యవహరించేట్లున్నది.

లక్షటన్నుల బియ్యంతేదే పరిస్థితి అదుపుకురాదని కేరళ గవర్నరు శ్రీ గిరి ప్రధానమంత్రికి తంతియిచ్చారట. పరిస్థితి యింత గడ్డుగా తయారయ్యేవరకు, ప్రజలు తిరుగుబాటు జేసేవరకు, ప్రభుక్వం ఏమి చేస్తుందిలో తెలుసుకుందామంటే ఆహార మంత్రి ప్రకటనలలో దానికి ఎక్కడా సమాధానంలేదు. ఈ పరిస్థితికి ప్రతిపక్షాలు-అందులో ముఖ్యంగా, కమ్యూనిస్టులు మిత్రులు-కారణమని సుబ్రహ్మణ్యంగారన్నారు. ప్రభుత్వంమీద ప్రజలమండ్రెడ్డగొట్టుటకు అవకాశం దొరికితే ప్రతిపక్షాలవారు దాన్ని జారవిడుస్తారని సుబ్రహ్మణ్యంగారు భ్రమపడినారా? వారికి అవకాశాన్ని కల్గించడమే ప్రభుత్వం తప్పగదా!

తోసులపద్ధతి తిరుగా ప్రవేశపెట్టమని పార్లమెంటు సభ్యులుకోరుతున్నట్లున్నది. దక్షిణమంత్రిలో స్వేచ్ఛగా రవాణాను అనుమతించవలసిందిగాకూడా వారు ప్రభుత్వంమీద ఒత్తిడి చేస్తున్నట్లున్నది. విద్యాలు అమలుజరపవలసిన ముఖ్యమంత్రుల సమ్మతితో రూపొందే విద్యావిధే విజయవంతంగా అమలు జరగగలవని గ్రహించిన ఆహారమంత్రి, ఆ భారాన్నంతా ముఖ్యమంత్రులమీదనే వేస్తున్నారు. ఇక మిగులు రాష్ట్రాలనుండి కేంద్రం కానే ధాన్యాన్నంతాకాని, తరుణ రాష్ట్రాలకు సరఫరా చేస్తుందట. అంటే ధాన్యం వ్యాపారంలో ప్రయివేటు వ్యాపారులకు యిక బోపేవుండదోదన్నమాట. మి గు లు రాష్ట్రాలను అనుమానించడంకంటే, వాటినుండి కానే సేకరించి, తరుణరాష్ట్రాలకు సరఫరాచేసే బాధ్యతను కేంద్రప్రభుత్వమే వహిస్తే, పరిస్థితి పూర్తిగా తనచేతిలోనే వుంటుంది; ద్వంద్వ విధానానికి అవ్కారం శేషుండా పోతుంది.

ప్రభుత్వంతో రా జీ పడి, స్కూళ్లకు, కాలేజీలకుపోయిన ఓ రి స్సా విద్యార్థులు, తిరుగా ప్రభుత్వంతో పేచీపెట్టుకొని బడులకు యిగ్గొట్టి, అల్లర్లకు దిగారు. రాష్ట్రమంతటా 144 సెక్ష న్ రాజ్యంచేస్తున్నది. ముఖ్యమంత్రిని, విజాపట్నాయక్‌ను కూడా గల్నాపట్టిందారు విద్యార్థులు; ఇక యితరులసంగతి లెక్కా డొక్కా! ఒక విద్యార్థిని అతని తండ్రి దండించాడట - ఏమిటీచమ్మెలు, వ్యవహారాలు అని. అంతే, ఆ విద్యార్థిపోయి ఒక యాభైమంది విద్యార్థులను పట్టుకొచ్చేశాడు; వారంతాకలసి, తండ్రిచేత కొడుక్కు క్షమాపణచెప్పించి పోయారట. ఓరిస్సావరిస్థితి ఎంత భయంకరంగా, భీభత్సంగా తయారైందో తెలిసికొనుటకు ఈఒక్క దిన్నసంఘటన చాలు!

అల్లర్లతో, అరాచకచర్యలతో విసిగి వేసారిపోయినపోలిస్ కనబడినవారందరినీ విచక్షణారహితంగా బాదుతున్నట్లున్నది. అనలుఅందోళన అట్లుండగా, పోలిస్ విపరీతప్రవర్తనమగూర్చిన అలజడి అధికమై పోయింది.

పరిస్థితిని అదుపులో పెట్టడం విరోధి మిశ్రా మంత్రివర్గం చేతగాదనేది శేషిపోయిందని, కేంద్ర హోంమంత్రి స్వయంగా వచ్చి వరిస్థితిమూది తగినచర్యలు తీసుకోవాలని అన్నిపార్టీల నాయకులు-కడకు కాంగ్రెస్‌వాదులుకూడా - కోరుతున్నారు. కేంద్రినాయకులూ తీవ్రంగా ఆలోచిస్తున్నారు. విరోధమిశ్రాకు నేడో రేపో వుద్వాసన జరగడం ఖాయమంటున్నారు. అది జరిగిన మరుక్షణంలో ఆరాష్ట్ర పరిస్థితి కూడా చక్కబడవచ్చు. శుభస్యశీఘ్రం!

ప్రపంచ క్రైస్తవమహానభ ఈవారంలో బొంబయిలో ప్రారంభం కాబోతున్నది. అన్నిరోడ్లు రోంకు దారితీస్తున్నవనేది పాతనానుడి. ఇప్పుడు రోమే బొంబయికి వస్తున్నది. ప్రపంచ క్రైస్తవమతగురువులైన పోప్ బొంబయికి వస్తున్నారు, నాలుగు రోజులపాటు బొబ్బయిలోనే వుంటారట. పోప్ తన మతసామ్రాజ్యవిస్తారాన్ని వదలి బయటకు రావడమంటే సామాన్యమైన విషయం కాదు.

ఈ మహానభకు భారతప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలందజేస్తున్నది. క్రైస్తవమహానభ జరుగుతూ, పోప్ వస్తున్నవుడు వారి స్వాగతసత్కారాలకు సముచితంగావుంటుందనే వుద్దేశ్యంతో క్రైస్తవమతస్థుడైన డాక్టరు చెరియన్ మహారాష్ట్ర గవర్నరుగా నియమించింది. మహానభకువెళ్లే ప్రజలకొరకు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నది. ఇంకా అవసరమైన సహాయాన్నంతా చేస్తున్నది. కాని ప్రభుత్వం యీవిధంగా సహాయపడకూడదంటూ హైకోర్టులో కొందరు దావాలు వేసివున్నారు. ఇంతమందిలో ఈవిధంగా మనం న్యూనతచెందడం యిందుకు?

గాంధీజీహత్యానేరంలో జీవితఖైదునను భవించిన గోపాల్ గోడ్సే, మరొకరి విడుదలకు పూనాలో కొందరు సత్యనారాయణ వ్రతం జరుపుకున్నారట. ఒక ఆర్. ఎస్. ఎస్. వాయకుడు వారాంరాంబాయర గోడ్సే వర్గంతిలో పాల్గొనుటకు సంస్థలోని తనపదవికి రాజీనామా యి చ్చా డట. గాంధీజీని హత్యచేయాలనే సంకల్పాన్ని గోడ్సే తనతోమంచే వెలి బు చ్చిన ట్లు 'తరుణభారతి' వత్రిక (పూనా) సంపాదకుడు కేత్కర్ బయటపెట్టడం చే శం లో పెద్దవివాదాన్ని రేపింది.

ఈ సంఘటనలన్ని పూనాకు అవమానకరమైనవేకాదు, భారతజాతిరాంతటికిని తలవంపులు తెచ్చేవి. జాతిపితను పొట్టనపెట్టుకున్నవారిని పూజించే జాతిసభ్య ప్రపంచంలో తలఎత్తుకొని తిరగడంఎట్లా?

వుల్వార్ పార్లమెంటు ఉపఎన్నిక (స్వర్గీయ నెహ్రూ స్థానం) మంచి చట్టులో వున్నది. కాంగ్రెస్ గెల్చితీరుతుందనే నమ్మకమైన వాతావరణం లేదట. ఎవరు గెలుస్తారో అనే సందిగ్ధ వాతావరణమే ఈనాటికి వున్నదట. ఇటుకాంగ్రెస్, అటుసంయుక్త సోషలిస్టుపార్టీ 'కావు-వ్రతుకుల' పోరాటంగానే తీకొంటున్నారట. ప్రతిపక్షాలలో ఐక్యత లేకపోవడం, శ్రీలలో జాగృతి ఎక్కువగా కలుగడం, కాంగ్రెస్ అభ్యర్థిని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ విజయ సూచనలుగా పరిగణింపబడుతున్నవి.

శ్రీ నీలం సంజీవరెడ్డి ఆంధ్రరాష్ట్రనుండి రాజ్యసభకు పోటీలేకుండా ఎన్నుకోబడినట్లు ప్రకటించబడింది. ఎంత పెద్ద విజయం!

కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ రాజగోపాలన్ నాలుగురోజులపాటు ఎ. ఐ. సి. సి. కార్యక్రమాలపంతా నిర్వహించి, గుంటూరులో ప్రా ణా లు కోల్పోయాడుకాబట్టి, వారి కుటుంబానికి 50 వేల రూపాయలైనా సహాయంచేయడం మన ధర్మమని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు అభిప్రాయ పడుతున్నారట. ఎ. ఐ. సి. సి. అడంబరాలకుతగ చేసిన లక్షలతోపోల్చితే, ఇది యెంతో సార్థకమైనకార్యంగా వుండగలదు.

కృష్ణమేనన్ పతనం గావించబడినాడనే విజయగర్వంతో హాస్కో మంతనాలకు పోయిన చైనా ప్రధాని చౌ-ఎన్-లై తోకముడుచుకొని పోయినదారినే తిరిగి చేరుకున్నాడట.రష్యాలోకృష్ణమేనన్ పొయ్యాడేగాని, అతని విధానాలలో మార్పేమీలేదట. అందువల్ల రష్యా క్రొత్తనాయకులవద్ద చా పప్యలేమీ పుడకలేదట.

కృష్ణమేనన్‌ను పదభ్రష్టుని చేసిన నిజమైన కారణాలను తెలిసికోవాలనే ఆరాటంతో రెండవ పర్యాయంగా పోయిన బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర్గం ఒకటి-వారి పతనానికి వారి వైదేశిక విధానం కారణం కాదని; అంతరంగిక విధానాలు, అందులో సహచరులసుకూడా విస్మరించిన కృష్ణమేనన్ స్వాతిశయం-వారి పదభ్రష్టతకు కారణమనిఅభిప్రాయం వెలిబుచ్చిందట. ఈ బ్రిటిష్ కమ్యూనిస్టులకు ఈవాదంమీద కూడా పూర్తినమ్మకం కుదిరినట్లు లేదు.

రాజకీయ కదనరంగంగావున్న దక్షిణ పిల్లాంకు యుద్ధంమూలంగాకాక, ప్రకృతి ప్రతీకారంవల్ల కనిపినీయెరుగని నష్టం కలిగింది. తుపానులు, వె ల్లం వల్ల పదివేల మంది ప్రాణాలు కోల్పోయారు. కొన్ని గ్రామాలు యిప్పటికినది గుర్తుతెలియకుండా తుడుచుకొనిపోయాయట.

స్థళం అమ్మకం

నెల్లూరు శ్రీనివాసఅగ్రహారం కూడలిలో నా కాలాతు 60 అంకణముల ఇంటి కాళీస్థళం అమ్మబడును. అన్ని విధ సౌకర్యములు కలిగిన స్థళం. ప్లాటుకు రెండువైపులా రోడ్డుకూడాకలదు. No brokers.

— వివరములకు —

డి. వి. రెడ్డి,
16/590, శ్రీనివాసఅగ్రహారం-నెల్లూరు.

చలికాలానికి

ఉలెన్

★ స్వెట్టర్లు -
★ మఫ్లర్లు -
★ బేబీసూట్లు -
★ టోపీలు -

★

సిటీడ్రెస్‌హోం

ట్రంకురోడ్డు
నెల్లూరు

ఫోన్ : 444

ఇదీ లోకవృత్తం

లోకసంచారి

★ అలీనరాజ్యాల పూనికమీదనే అణ్వస్త్ర రాజ్యాలసభ జరగడం సముచితం

★ చైనా-రష్యాలకికనైనారాజీకుదుర్తుందా

★ కీన్యా నమూనా ఆఫ్రికా స్వతంత్ర రాజ్యాలకు ప్రామాణికమైపోతుందా?

★ నోబెల్ బహుమతి నిరాకరించినసార్త్రా

చైనా బాంబును ప్రతిఘటించే మార్గం? ఎర్రచైనాను దారికితెచ్చేమార్గం? లోకమంతటా ఇదే ఆలోచన.

ఈ సందర్భంలో మన రాష్ట్రపతి డాం॥రాధాకృష్ణన్ గావించిన సూచన ఉత్తమమైనదని మా అభిప్రాయం. అలీనరాజ్యాల సంస్థకు మూలస్తంభములైన రాజ్యాలు పూనుకుని పిలిపించే మహాసభలో అణ్వస్త్ర రాజ్యాలన్నీ పాల్గొనడం సబబుగా వుంటుందని ఆ సూచన సారాంశం.

ఈరాజ్యాలు ఎర్రచైనాకు శత్రువులేవి గావు. దానితో ఎక్కడా ఘర్షణ పడగలిగే రాజ్యాలుగావు. ఆసియా-ఆఫ్రికా-యూరప్ ఖండాలకు యివి ప్రాతినిధ్యం వహిస్తున్నవి. ఇవి పిల్చేసభ నిజంగా ప్రాపంచిక స్వభావాన్ని వెల్లడిచేస్తుంది. తానై ఎర్రచైనా పిల్వదలచిన సభయొక్క రూపానికి, దీనికి పోలికవున్నది.

ఇంకొకవిధంగా ఆలోచించినా, ఎర్రచైనా ఆనందించవలసిన మార్గమిది. తెల్లవారి రాజ్యాలు (రష్యా దానిపరకు అర్హదేగదా), అమెరికా-యూరప్ ఖండాల రాజ్యాలు పిల్చే సభకు 'నల్లటి' ఎర్రచైనా పోనక్కరలేదు. ('తెల్లటివి' కానివన్నీ 'నల్లటివి'). కాగా, దాయాది రష్యా ప్రముఖంగావుండి పిలిపించే సభకు తాను పోనవసరంలేదు.

మన రాష్ట్రపతి గావించిన సూచనకు యిది అనుగుణంగావున్నది.

కాగా, అలీనరాజ్యాల ఒత్తిడివల్లనే ప్రపంచశాంతి స్థిరపడి వర్ధిల్లే అవకాశం వున్నపుడు, వాటి పూనికమీదనే అణ్వస్త్ర రాజ్యాలసభ జరగడం సముచితం.

ఇటువంటి ప్రపంచ సభలు అలీన రాజ్యాలు అజెండాలో వుంచవలసిన అంశమే, న్యాయంగా!

• • •

కీన్యా నమూనా ఆఫ్రికా స్వతంత్ర రాజ్యాలకు ప్రామాణికమైపోవునా? అది విషాదకరం. కాని, తెలిసిన మూర్ఖత్వమైనందుకు సంతోషింతాం.

ఘన, కీన్యా, టనీషియా, న్యాసాలాండ్ (మాలావి), ఉత్తర రోడిషియా (జాంబియా), టాంగన్యికా - జాంజిబార్ కలిసిన టాంజనియా సీమలలో నాయకులు మన (ఇండియా) నేతలవలెనే బ్రిటిష్ పార్లమెంటరీ విధానపు సంస్కారంగలవారు. విద్యాగంధంగల సమర్థులు. జనవృత్తికి, ఆఫ్రికా తెగల తెగుళ్లు పిరికోత్తికిమించిపోయి, వీరిని మింగివేసినవి. వర్యవసానం విశదమౌతావనం.

కాంగోలో తెగల తెగుళ్లు విపరీతమై, వికటాట్టహాసంచేసి నిరాదరుకై, ఆసీమను సర్వనాశనం చేసినవి. అతివికృతమైన, స్వతంత్ర ఆఫ్రికా స్వరూపమది. సర్వ సాధారణమైన స్వతంత్ర ఆఫ్రికా సీమ కీన్యావలె వుండబోతుంది!

కాడూ (KADU - Kenya African Democratic Union) తనంతట తానే రద్దయిపోయి, కానూ (KANU - Kenya African National Union) అనే పార్టీ ఒక్కటే మిగిలింది. ఒకప్పుడు కారాగారంలో మ్రగ్గిన కీన్యాటా తన సీమకు మకుటంగల చక్రవర్తి అనాడు దాదాపుగా!



అఖండవిజయులైన అమెరికా అధ్యక్ష, ఉపాధ్యక్షులు లిండన్ బి. జాన్సన్ (ఎడమ), హ్యూబర్ట్ హంఫ్రీ (కుడి)— ఇరువురూ డెమొక్రటిక్ పార్టీవారే.

ఈనమూనాలో ప్రజాస్వామికం ఎన్నదగినదికాదు. దానికి వచ్చేది మైనస్ మార్కులే. సోషలిజం అమల్లోకివస్తుంది— సీమకొకతీరుగా!

డెమొక్రటిక్ సోషలిజం మనకే రిజర్వేషన్ అయినది. సింహళంలో ప్రతికారంగాన అది ఘనీభవించినది. బర్మాలో మిలిటరీ రాహువు దానిని కబళించింది. పాకిస్తాన్లో కేతువు కాటేసింది. ఇండోనీషియాలో అది సుకర్ణాయ పాలబడినది. మలేషియాలోమాత్రం అది యింకా సజీవంగావున్నది.

జపాన్లో డెమాక్రసీ చావలేదు; పునరుజ్జీవనాన్ని పొందినది, ద్వితీయ మహాసంగ్రామానంతరం.

ఎర్రచైనానుగూర్చి వ్యాఖ్య అనవసరం. పర్షియాలోవుండేది వల్లమీ ప్రజారాజ్యం. అరబ్బీ ఆసియాలో సరేసరి. సిరియాలోనే ఎప్పటికైనా ప్రజాస్వామికం సజీవంగా కొంతవరకు వుండగలదేమో?

అరబ్ రిపబ్లిక్ హంగామా ఆఫ్రికాంతానికి నమూనా. దానివలన ప్రభావితమైన వర్యవసానం సాటి అరేబియాలో కన్పించిందిగదా! సాద్వ్రభువు హయాం అంతరించి, ఆకస్మికంగా సైనిక్ రాజ్యావతరణ జరిగింది.

ఇటువంటప్పుడు ఆఫ్రికా ఖండాన ప్రజాస్వామిక పక్షాలు వర్ధిల్లే ప్రజారాజ్యం కావలెనని భావించడం గొంతెమ్మ కోర్కె కాదా?

ఆఫ్రికాలో యిక సోషలిజం సాగుతుందిగాని ప్రజాస్వామికం సాగదని తేలింది. ఈ నల్లటివారికి మాస్కోలో దొరికిన సర్వతంత్రస్వతంత్ర ప్రతిపత్తి

—కొరవ 8-వ పేజీలో

అథమస్థాయినిఅధిగమించిన కమ్యూనిస్టుపార్టీ!

ఈ 'అధినివేశ ప్రతిపత్తి' నుండి 'సంపూర్ణస్వాతంత్ర్యం' ఎప్పుడో?

ఇది విన్నారా?

ప్రపంచ ప్రజాభిప్రాయం యేవిధంగా రాజకీయమైన మార్పులను గమనిస్తుందో నని అంతాన్ని మనసులోవుంచుకుని కాను అత్యవసరమనిభావించిన క్రెమ్లిన్ నేతృత్వంలో మార్పులను రష్యా కమ్యూనిస్టు పార్టీ చేసినది. క్రుష్చేవ్ అతి స్వల్పమైన వృద్ధాప్య-అనారోగ్యకారణాలవలన రాజీనామాయిచ్చినాడని వార్త వచ్చేసరికి ప్రపంచంలోని పురోగామివర్గాలలో సంభ్రమాశ్చర్యాలు కలిగినవి. ఇతర కమ్యూనిస్టుపార్టీలతోపాటు భారత కమ్యూనిస్టు పార్టీకి యీవిధంగానే తోచింది.

క్రుష్చేవ్ రాజీనామాప్రకటనలో అతడి సేవకు ప్రశంసలేకపోవడం, అతడి తప్పులనుగాని, అతడి రాజీనామాకుగల యే కారణాలనుగాని అందులో నామమాత్రంగానైనా ప్రస్తావించకపోవడం సర్వత్రా అందోళన అత్యధికంగావడానికి తోడైనది.

ఈమార్పుజరిగినవిధానం ఒకఅంశాన్ని మళ్లీ స్పష్టీకరిస్తున్నది. అదేమనగా, సోషలిస్టుడెమొక్రసీ అమలుజరిగే విషయం ప్రాధాన్యంపొందినది. ఇంకా ఆ విషయమై చర్చలు జరగవలసినఅవసరం ఏర్పడింది.

క్రుష్చేవ్ సాధించిన ఘనకార్యాలు, చేసినసేవ యెన్నదగినవి. ప్రజాకోటికంతకు అత్యంత శ్రేయోదాయకమైనట్లుగా క్రుష్చేవ్‌హయాం నడిచింది. ప్రపంచ కార్మికజనావళికంతకూ యిది మరింత ముఖ్యమైనఅంశం.

అంతకుపూర్వం వ్యక్తిపూజావిధాన సమయంలోవుండిన కరుకుగట్టినతత్వం, జనులనుండి అతిదూరంగా వుండిపోవడం అనేవధ్వకులుపోయి, జనులతో స్నేహం, ఆప్యాయత పెంపొందినవి. కేవలం లాంఛనప్రాయంగాగాక, సంబంధాలు ఒకవిధమైన స్వేచ్ఛతోగూడిన సహజమైన ప్రేమను వెలిబుచ్చే మార్పువచ్చింది. క్రుష్చేవ్ హావభావప్రకటనలందు సహజమైన మానవత్వం తాండవించేది.

క్రుష్చేవ్‌నాయకత్వంలోనే, ఇండియా-చైనా సరిహద్దు వివాదంతో నిమిత్తం లేకుండా, రష్యా-ఇండియా మైత్రి మరింత స్థిరపడింది.

• • •

వారం. వారం..

దేశద్రిమ్మరి

పై వాక్యాలద్వారా భారత కమ్యూనిస్టుపార్టీ 'అథమస్థాయి'ని అధిగమించినది. [ఈపార్టీ నేషనల్‌కౌన్సిల్ (సి. పి. సి. సి. కి సమానమైన పార్టీ సమావేశం) నవంబర్ 1న తిరువనంతపురంలోకూడి పైవిధంగా తీర్మానించింది.] ఇది 'డొమినియన్ స్టేటస్'తో సమానం. ఈ అధినివేశ ప్రతిపత్తిలోనుండి సంపూర్ణస్వరాజ్యం, ఆ తర్వాత సంపూర్ణస్వాతంత్ర్యం యీపార్టీ కెన్నడు లభించునోగదా?

మనదేశానికి స్వరాజ్యంవచ్చినా యీ పార్టీకి రాలేదు. అందువలన, మనదేశానికి రాలేదని యీ పార్టీ చిత్తభ్రమను పొంది, తన్ను తాను క్రమాక్రమ నాశనం చేసుకున్నది. చైనాదండయాత్రలో ఇది నామరూపాలు లేకుండా పోయేదేగాని, కటువైన మేల్కొని చైనాదురాక్రమ ఖండించింది. దానితో చీలికవచ్చింది.

దురాక్రమణను ఖండించినపక్షం చైనా అటుంబాంబు పేలుడును నిర్మొగమాటంగా ఖండించింది. తనవెనక రష్యాబలం వుండబట్టే అవని చేసిందన్నారు. ఇప్పుడేమంటారు?

రష్యాలోవచ్చిన మార్పుల విషయమై యితర క. పార్టీలు వ్యాఖ్యానించినట్లు ఇది చేయలేదని మేము దీనికి 'అథమస్థాయి'ని అంటగట్టినసంగతి పాఠకులకు విదితమేగదా! ఇప్పటి వ్యాఖ్యవలన ఆ స్థాయిని మేము పైనపేర్కొన్నట్లు అధిగమించదగినది.

• • •

ఈపార్టీకి సంబంధించిన పుద్యమం ప్రజలకు సమ్మతంగావడానికి కావలసిన మార్పులను కొన్నిటిని మేము సూచించిన సంగతి చదువరులు గమనించివుంటారు. అది గిట్టనివారిచ్చే సలహాలని కొందరు భావించివుండవచ్చును. కాని, తమవారైన మోహిత్ సేన్ (అనేకపార్టీల అంతర్జాతీయగోష్ఠులలో పాల్గొనివచ్చి) చేసిన ఈ సూచనలను పరికించండి:

'సిద్ధాంత సమస్యలపైన 'ముసాయిదా'లో (ముసాయిదా అనగా భారత కమ్యూనిస్టుపార్టీ దర్పించబోయే కొత్త సైద్ధాంతిక - సైద్ధానిక మార్గపథకం —దే.ద్రి.) ప్రధానవైఫల్యం ప్రపంచ కమ్యూనిస్టుద్యమ సిద్ధాంత వివాదంలోని నూతనదశలోకి అది యింకా చొరబడలేదు. ఇంతకుపూర్వం దశలోకూడా చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వ వ్యతిరేక ధోరణిని బట్టబయలుచేయడం వాక్కుచాలదు. నూతనదశలో కావలసినది స్వజనాత్మంగా పద్ధతిని వివరించడం, సమస్యలను ధైర్యంగా యెదుర్కోవడం, కొత్త భవిష్యదవకాశాలను తెలియజేయడం. నిస్సందేహంగా యిందుకు మేధస్సునుపయోగించి, ఎంతోకష్టపడి కృషిచేయాలి.'

—కొరవ 10-వ పేజీలో

CORPORATION BANK

offers increased rates of interest on term deposits.

	per cent per annum
91 days and over but less than 2 years (for varied terms.)	$4\frac{1}{4}$ — $5\frac{1}{4}$
2 Years and over but less than 3 years	$5\frac{1}{2}$
3 Years and over but less than 5 years	$5\frac{3}{4}$
5 Years and over upto and including 7 years.	$6\frac{1}{2}$

The Canara Banking Corporation Ltd.,

(Estd 1906)

Regd. office: UDIPI.

Admn. office: MANGALORE.

జాతి నేతకు జోహార్లు!

పండిట్‌జీ జన్మదినం పల్లెప్రజకు పర్వదినం

జరుపుకున్నాము మేము సి జన్మదినము
ఈ నవంబరు పదునాల్గు ఏకధాటి
దూరమైనావు మా మాంసదృక్కులకును
మరుగునపడ్డావు మేఘాంతరాళ నెహ్రూ.

—శివారెడ్డి.

★

జాతినేత శ్రీ జవహర్‌లాల్ రూపం ద్వారా తీయ ప్రజాహృదయాలలో ఎంతగా హత్తుకొనిపోయింది, అది ఎంత నిత్యనూతనంగా వున్నది నవంబరు 14 వేది దేశమంతటా జరిగిన వారి 75 వ జన్మదినోత్సవ కోలాహలమే సాక్షి. జాతిపిత గాంధీజీ జన్మదినము, సాతంత్ర్య-దివస్లక్ దినోత్సవాలుకూడా జరుగుతాయికాని ఆ వంతా ఒకఎత్తు, ఈ పండిట్జీ జన్మదినోత్సవం ఒక ఎత్తు అనిపించింది. యింత వుత్సాహము, ఇంత ఆత్మీయత, ఇంత ప్రేమాతిశయాలు వారివిషయంలో ద్యోతకంకావు. పండిట్జీ జన్మదినం పల్లెప్రజకు ఒక పర్వదినమైంది.

నెల్లూరులో గులాబీల ఘుమ ఘుమలు!

14 వేది నెల్లవారేనరికి సింహపురి గులాబీల ఘుమఘుమలతో పరవళింది పోయింది. ఎక్కడచూచినా అపూర్వ నందనమే; ఎటువైపు దృక్కులుపారించినా అనందోత్సాహాలే. ఎవరి దొక్కాకు చూచినా రోజావువ్వే. ఏ యువతి జడ పరికించినా గులాబీయే! కడకు సైకిళ్ళవంటి వాహనాలకుకూడా వస్త్రిరువుల అలంకరణే! నెల్లూరు గులాబీలమయమైపోయింది, ఆ సువాసనలతో గుబాళించింది! ఆరోజు ఒక్క గులాబీ 30 పైసలు అమ్మిందంటే, వాటికి ఎంత గిరాకీ కలిగిందో వూహించండి బోవ్వు.

రంగురంగుల దుస్తులతో, ఆమాయకత్వం తొంగిచూచే అనుచవు ముఖాలతో బడిపిల్లలు, వేనకవేలమంది, వివిధపాఠశాలలనుండి జవహర్ నేతకు జేజేలుచెప్తూ పట్టణంలో పుత్పంగాతిరిగి, కాశేది మైదానానికిచేరి, క్రమశిక్షణతో విన్యాసాలుచేసి, పెద్ద వందుగ జరుపుకున్నారు. ఇంతమంది చిన్నపిల్లలు ఒక్కచోటచేరిన ఈ అపూర్వదృశ్యం నేత్రానంద కరమైనది, హృదయరంజకమైనది! ఇంతటి బ్రహ్మాండమైన బాలానందాన్ని సింహపురి పౌరులకు చేకూర్చిన జిల్లా విద్యాశాఖాధికారి, రెడ్‌క్రాస్‌వంటి సంఘసేవానంస్థలు, వ్యక్తులు మిక్కిలి అభినందనీయులు.

నెహ్రూ చిత్రప్రదర్శనం

నెల్లూరులో బాలానందం ఒక ఎత్తైతే, దానికి మించినది శోక సంతోషానుభూతులను కల్గించిన, శ్రీ డి. సి. శ్రీరాములు (నాయుడుపేట) ఏర్పాటుచేసిన నెహ్రూ చిత్రప్రదర్శనం.

మహోజ్వలమైన జవహర్ జీవితంలోని వివిధ ఘట్టాలకు, నన్నివేశాలకు సంబంధించిన దాదాపు 700 చిత్రాలతో జిల్లాపరిషత్తు మీటింగుహాలులో ఏర్పాటుచేయబడిన ఈ ప్రదర్శనాన్ని రేక్మాత్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు ప్రారంభించారు.వవద

—కొరవ 11-వ పేజీలో

కవుల నివాళి

శాంతి పాపురాలు

"రసిక"

చిన్నచిన్నదేశాలే శాఖలుగా
సహృదయత మూలంగా
విశ్వశాంతి మహోవృక్షం
వెలసివుండె ముచ్చటగా

ప్రతిజాత్మును ఒక పక్షులరాజ్యం
ప్రతిరాజ్యానికి ఒక పావురం రాజ
శాంతివృక్షంలోని శాఖలకు
అదినుండీ అదే 'రివాజ'

ఆ కొమ్మలలో ఒక మూడు
అతి విశిష్టమై అలరేవి
ఆ మూడిటి కేలికపై
మూడుపావురాలు తనరేవి

అన్నిశాఖల పక్షులకూ
అన్నిపక్షుల రాజులకూ
ఆ మాటిపై మిక్కిలిమక్కువ
వాటిమాటపై మన్ననెక్కువ

అతి సన్నిహితులై ఆ మూడున్నూ
పరస్పరం వర్తించేవి
శాంతివృక్షం ఘనతను పక్షులన్నిటికీ
శ్రద్ధతో భక్తితో బోధించేవి

ఆ మూడిటి ఆధ్వర్యంలో
పృథ్వైక కుటుంబత్వం
అందుకోగలమని పక్షులన్నీ
ఆశగా ఎదురుచూచేవి

ఆ ఆశలు అడియాశలుగా
కాలమహిమకు దివ్వాంగా
దారుణమో సంఘటనలు
దావురించె నొకటొక్కటిగా

ఆ మువ్వురిలో ఒక యువనేత
అజాతశత్రు డనదగిన శాంతిభూత
ఉన్మత్త కిరాతకు డొకనిచేత
మృతినిబొందె, తప్పదుగా నుదుటిగీత

ఆరునెలల అనంతరం
అమరలోకంనుండి ఆహ్వానం
అందుకొన్న రెండవపావురం
విడిచె వ్యాధిపీడిత దేహపంజరం

ఏకాకియైన మూడవ కపోతాన్ని
అక్కాచెల్లెళ్ళే అపార్థంచేసుకొని
చీకాకుపరచి, జీవద్భావాన్నిజేసి
అంధకారంలోకి అణగద్రొక్కాయి

ఆ మువ్వురి నిష్క్రమణతో
అలముకొన్న దెబ్బెడలా వైరాగ్యం;
అనాదినుండి శాంతివృక్షం
మౌనంగా రోదిస్తోందహోరాత్రం

కిలకిలల మారుగా రణగుణధ్వనులు
కాంతిగీతం బదులు యుద్ధవాదాలు
కొమ్మకొమ్మను నేడు పట్టిడాపాయి
రెమ్మరెమ్మను నేడు నలిపివేశాయి

శాంతివృక్షం శాఖలకు శక్తితరిగింది
శాంతివృక్షం పక్షులకు రక్షపెరిగింది
శాంతిదూతల జాడ లన్వేషిస్తూ
శాంతివృక్షం మూలం సాగిపోయింది

నవంబరు 14

వి. రాజగోపాలరావు ఎం. ఎ.

పదునాలుగు
నవంబరు పదునాలుగు

—కొరవ 8.వ పేజీలో



లోకోత్తరుడైన తండ్రి తనయులు
శ్రీ మోతీలాల్ నెహ్రూ – శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ

జనవాణి

సెంట్రలు బ్యాంకు– వాదోప వాదాలు

'ఉమ్మడిరైతు'లో నెల్లూరు సహకార సంస్థలపై శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు విసర్జదినరడం, దానికి శ్రీ అనం వెంకటరెడ్డిగారు జవాబులు యివ్వటం, తిరుగా రాఘవయ్యగారు సమాధానం వ్రాయడం జరిగింది.

జిల్లాసహకార బ్యాంకునేడు చెల్లింపు వున్నది. దానికికారణం ఈనాటి వరిపాలనా లోపంకాదు. లోగడ ఐదారు సంవత్సరాలుగాజరుగుతున్నలోపములన్నీ వాయిదాలువడి, నేడు అన్నీరుట్టుకొని దివాళా సంస్థలయివున్నవి. ఈ దుస్థితికి వీనాడో పడినవిత్తనం నేడు ఫలితానికివచ్చింది. ఆ లోపం నేటి పెత్తందార్లదికాదు.

అయితే ఒకరందుకు పంతోషం. బ్యాంకు 'ఎ' క్లాసుకు తెచ్చుటకు మానవ ప్రయత్నం ఎంతైతే పాధ్యమో అంతా జరుగుతున్నది. సొసైటీలు చెల్లించవలసిన బకాయిలు పక్షపాతరహితంగా, నిర్మొగమోటంగా, నిక్కచ్చిగా వసూలు చేయబడుతున్నవి. ఈవరిస్థితుల్లో నిరుత్సాహవార్తలను, యదార్థంకాని వార్తలను శ్రీ రాఘవయ్యగారు వ్రాయడం మందిదికాదు.

శ్రీ రాఘవయ్యగారి పంగతి తెలియని వారులేరు. వారు తిరుగా ప్రజలలో పలుకుబడినంపాదించుకొనుటకు, టపూ విషయం సంబరా విషయంలో, సెంట్రల్ బ్యాంకి బకాయిల వసూలులో నిరంతరం శ్రమిస్తున్న పుత్సాహపంతులపట్ల అర్థరహితంగాను, అనుచితంగాను విమర్శలుచేయడం పాడికాదు.

— కాళహస్తి లక్ష్మీకాంతశర్మ
అధ్యక్షుడు, నాగమాంబపురం–రేపాల సహకారపరపతిసంఘం

వ్యవసాయోద్యోగి

రైతాంగపు మంచికి, మేలుకు వుద్దేశింపబడిన వ్యవసాయశాఖ డెమాన్‌స్ట్రేటరు (అత్మకూరు), వారి సిబ్బంది, రైతులకు అపకారులుగా పరిణమించారు. ఈ క్రింది సాక్ష్యాల్లాలు చూడండి–

(1) నెలరోజులక్రితం 2 బేల బస్తాల మాపరఫాస్ఫేటు వంచకంచేసినప్పుడు, రైతులవద్ద బస్తాకు రెండురూపాయల వంతున వసూలుచేశారు. ఇవ్వకడిగితే ఇతర అప్పులకు బదిలోయిందని చెప్తున్నారు–(2) రైతులవద్ద పేకరించే ధాన్యపుబస్తాల విషయంలో కుంభకోణం జరుగుతున్నదనే అనుమానం కలుగుతున్నది. (3) ఉదిత రసాయనిక ఎరువుల స్కీమ్‌క్రింద రూ 2,000 లు విలువచేసే ఎరువులను ప్రభుత్వం సరఫరాచేస్తే, రైతులవద్ద రసీదులు తీసుకోవడంతప్ప, ఎరువులుయివ్వలేదు. పాంద్రవ్యవసాయ పశకం క్రిందవున్న కోలగట్ల, వాసిలిగ్రామ రైతులకుకూడా ఎరువులు సరఫరాకాలేదు, అవి దిశదిశ మార్గాన్నే ప్రభవించాయి. (4) పగం ఖరీదుకు యివ్వవలసిన తెగుళ్ళమందులు హెచ్చుధరలకు అమ్ముతున్నారు. ఆపీసుకు వచ్చి అడిగిన రైతులవద్ద పాడివంటలకని, విద్యుచ్ఛక్తి ఖుణానికని రసీదులివ్వకుండా వసూలు చేయడంజరిగింది.

ప్రభుత్వం పిటున్నిటిని విచారించి ఈ అక్రమాలను అరికట్టవలసిందిగా కోరుతున్నాను.

—వేమారెడ్డి చలమయ్య.
కొత్తపల్లి పంచాయతీ అధ్యక్షుడు.

నెల్లూరు పోస్టాఫీసు

నెల్లూరు పెద్దపోస్టాఫీసు, ఆ పోస్టు మాస్టరు ప్రజలకు సౌకర్యం కల్గిస్తున్నారో,

—కొరవ 11 వ పేజీలో

ఒంగోలు డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

Nellore D. M. C. File: O. S. No. 48 of 1962.

E. P. No. 560 of 1963.

కోట సుబ్బరాయుడుశెట్టి ... —డిక్రీహోల్డరు

D.6 పీపం రత్తయ్య, D.7 అన్నం అర్జునరావు—ప్రతివాదులు- J. Ds.

సర్వశ్రీ వేపేట డిస్ట్రిక్టు రిజిస్ట్రేషన్, వంగోలు నలు రిజిష్టరులో చేరిన పెద్దూరు గ్రామములో 6-వ ప్రతివాది పీపం రత్తయ్య తాలూకు ఆస్తులయిు యాలము కావలసిన స్థిరాస్తి వివరము:

(1) నె. 926 రు పట్టా సర్వే 580/3 రు య 1-81 ట్టు న. పాట రు. 1500/-
(2) నె. 928 రు పట్టా సర్వే 572/4 రు య 0-56 ట్టు న. పాట రు. 750/-
(3) నె. 918 రు పట్టా సర్వే 573/3 రు య 0-31 ట్టు న. పాట రు. 3500/-
(4) నె. 922 రు పట్టా సర్వే 576/6 రు య 2-80 ట్టు న. పాట రు. 2000/-
(5) నె. 919 రు పట్టా సర్వే 591/4 రు య 2-10 ట్టు న. పాట రు. 2000/-
(6) నె. 919 రు పట్టా సర్వే 592/4 రు య 1-96 ట్టు న. పాట రు. 1500/-
(7) నె. 924 రు పట్టా సర్వే 578/1 రు య 0-46 ట్టు న. పాట రు. 600/-
(8) నె. 1197 పట్టా సర్వే 578/2 రు య 2-40 ట్టు న. పాట రు. 2500/-
(9) నె. 1095 పట్టా సర్వే 680/1 రు య 6-79 ట్టు న. పాట రు. 3000/-
(10) నె. 925 రు పట్టా సర్వే 580/1 రు య 1-18 ట్టు న. పాట రు. 750/-
(11) నె. 922 రు పట్టా సర్వే 582/6 రు య 1-25 ట్టు న. పాట రు. 750/-

7-వ ప్రతివాది అన్నం అర్జునరావు తాలూకు ఆస్తి:-

(12) నె. 47 రు పట్టా దాఖలా సర్వే నె. 593/1 రు య 4-58 ట్టుకు హద్దులు:- [తూ] కంజుల వెంకటస్వామి కొంతవరకు, చెరువు కొంతవరకు [ద] పెండ్యాల రామయ్య భూమి [వ] తుపాకుల మాగమ్మ భూమి [వు] ముప్పా రామారావు వగైరాలు. యీ లోనియ 4-58 సెంట్లు. నర్కారుపాట రూ. 2500/- లు.

షరా:- 8-వఅయిటంలో య 1-30 ట్టున్ను, 9-వఅయిటంలో య 0-96 ట్టున్ను కలసి 17-8-1961 తేదిన ముప్పా రామారావు పేరటికి 6-వ ప్రతివాది వగైరాలు వ్రాయించియిచ్చిన విక్రయ రస్తా వేజు యీ డిక్రీకి వసూలు కాకుండా వుండుటకు లాలాచీగా ప్రతిఫలరహితంగా చేసిన అన్యాక్రాంతం అయినందున లోబడనవసరంలేదు. వేలమువాయిదా 30-11-64 తేది.

—యం. యస్. ఆర్. వి. కృష్ణారావు - అడ్వకేటు.

పల్లెలు

- ★ సూళ్లూరుపేట బి.డి.ఓ.కు ప్రమోషన్
- ★ ఇల్లుకూలి చచ్చిన వెంకటగిరి రోగి
- ★ కావలిలో అంతర్‌జిల్లా దొంగ అరెస్టు
- ★ మనుబోలు కేసులో క్రిందిశిక్ష ఖాయం
- ★ కురుగొండ ప్రశాంతి విద్వన్మహాసభ
- ★ కావలిలో 'సైకతలింగ మహత్మ్యము'

సూళ్ళూరుపేట బి. డి. ఓ.

బి. డి. ఓ. శ్రీ ఎం. నరసింహారావు జిల్లా వ్యవసాయశాఖాధికారిగా (ప్యాకేజి స్కీము) చిత్తూరుకు ప్రమోషన్‌లో బదిలీ చేయబడిన సందర్భంలో, సమితి సిబ్బంది 13 తేది అల్పాహారవిందుతో వీడ్కోలు సన్మానం జరిపింది. ఈసందర్భంలో జరిగినసభకు అధ్యక్షతవహిస్తూ శ్రీ వై. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, శ్రీ నరసింహారావు సమితి అభివృద్ధి కార్యకలాపాలలో చేదోడువాదోడుగావుండి అందరి మన్ననలకు పాత్రుడైనాడని నుడివారు. శాసనసభ్యుడు శ్రీ ఎం. మునుస్వామి, గూడూరు బి. డి. ఓ. శ్రీ ఖామన్‌గారలు నరసింహారావు మంచితనాన్ని కొనియాడుతూ, వారి అభ్యున్నతికి ఆనందిస్తూ ప్రసంగించారు.

—యగంటి రామలింగం.

వెంకటగిరి చావు

ఆయుస్సులేనివాణ్ణి ఎవ్వరూ బ్రతికించలేరు అనేది సామాన్యంగా అనే మాట. కాని, అది అక్షరసత్యమని అప్పుడప్పుడు రుజువవుతుంది. కారణంకే, ఆరోగ్యం సరిగాలేక, చికిత్స నిమిత్తం వెంకటగిరికి వచ్చి, ఒక బాడుగ యింట్లో కాపురముంటూ కోలుకుంటుండిన కుందాంవాసి, రాజయ్య అను వ్యక్తి, 10 తేది వర్షానికి తానున్న పెంకుటిల్లుకూలి ప్రాణాలు కోల్పోడా? విధికృతమది-అంతే!

—బి. వి.



4 తేది ఉదయం బుజబుజనెల్లూరువద్ద ట్రంకురోడ్డుమీద ఒకలారీ ఒక వేపచెట్టును పెళ్లగించి, ఒక తాటిచెట్టును పడగొట్టి, తాను బాగా దెబ్బతిన్నది. కాని లారీలోనివారుమాత్రం నిరపాయంగా తప్పించుకున్నారు. (ఫోటో: ఎతిరాజ్)

కూనిరాగాలు *

◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆ ★★★ 'లోకలిస్టు'

మన జిల్లాపరిషత్తుకు చేతికళలంటే చుల్కనా?

మొన్నటిదాక బొంబాయిల్లో వొక వారం రోజులపాటు దుమ్ము రేగిపోయింది 'హస్తకళల వార'మనే పేరుతో. దాన్ని చూసిం తర్వాత నాలో అనేకానేక అభిప్రాయాలు కలిగాయి. నాలోనేగాదు, అది చూసిన ప్రతివారిలోనూ సహజంగానే అనేకానేక అభిప్రాయాలు కలిగివుంటాయి.

ఈ హస్తకళల వారాన్ని ప్రారంభించిన కలెక్టరు వొక మాటన్నారు ప్రతి జిల్లా కేంద్రంలోనూ వొక చేతి కళల ఎంపోరియం వుంటే చాలా బాగుంటుందని-దాని మీదట పరిశ్రమల శాఖోద్యోగుల్ని అడిగాను- కొన్ని జిల్లాకేంద్రాలలో ఇలాంటి సేల్సు ఎంపోరియంలు వున్నాయికాని, మన జిల్లాలోమాత్రం లేవెందుచేతఅని. వాళ్లు చెప్పినదానినిబట్టి నాకు అర్థమయిందేమిటంటే- ఘనతవహించిన మన ఆంధ్ర ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రితమే మన జిల్లాకు వొక చేతికళల సేల్సు ఎంపోరియంను శాంక్షన్‌చేసి, ఇందుకుగాను మన జిల్లాపరిషత్తుకు సంవత్సరానికి 8వేల రూపాయల చొప్పున కేటాయింపనుకూడా కేటాయించింది. మహా ఘనత వహించిన మన జిల్లాపరిషత్తు కేటాయించిన యీ ధనాన్ని కూడా వినియోగించుకోలేక గవర్నమెంటుకు గుట్టుగా వాపసుచేస్తూ వచ్చింది యీ రెండు సంవత్సరాలు. చూశారా? ఎక్కడైనా వుందా? సంవత్సరానికి మూడువేలిస్తాం వొక చిన్న ఎంపోరియం పెట్టుకోండయ్యా అంటే; అన్నే అది మావల్లగాదు అని వాపస్ చేసేయడం యెక్కడైనా వుంటుందా? ఉపన్యాసాల వేదికమీదమాత్రం మన 'జిల్లాపరిషత్తు' గంభీరంగా మాట్లాడుతుంటుంది- గ్రాంట్లు సరిగా రాలేదని, విరివిగా రాలేదని- ఇట్లా వొచ్చిన గ్రాంట్లను సరిగా వినియోగించుకొనే యోగ్యత లేకుండాపోయిందే అని

—8 రవ 12-వ పేజీలో



నెల్లూరు శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో స్వర్గీయ పొణకా కనకమ్మ, రేబాల పట్టాభిరామరెడ్డిగారల చిత్రపటావిష్కరణసందర్భంలో, ఏర్పాటుచేయబడిన విద్యార్థినుల ప్రదర్శనంలోని ఒకభాగాన్ని తిలకిస్తున్న డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి, జిల్లాజడ్జి శ్రీ ఎం. రామచంద్రరాజు ప్రభృతులు. ప్రభుత్వం యేర్పాటుజేసే హస్తకళల పుత్సవాలవలెగాక ఈ ప్రదర్శనంలో నిజమైన హస్తకళలు ప్రదర్శితమైనాయి.

కావలి దొంగలపైదాడి!

కావలి సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. వి. సుబ్బారావు ఇటీవల దొంగలమీద పెద్ద దండయాత్ర ప్రారంభించినట్టున్నారు. సెప్టెంబరు అక్టోబరు నెలలలో నేరనిరోధకచర్యగా 104 మందిని అరెస్టుచేయబడి శిక్షలు విధింపబడ్డాయట. స్టూవర్టుపురం, చిత్తుగుంట సెటిల్మెంటులకు చెందినవారు కూడా చాలమంది పట్టుబడ్డారు. వాళ్లు దొంగకేసులతో సంబంధమున్న ఒంగోలు పాతదొంగ కాటూరు నాగేశ్వరరావును పట్టుకోవడం, 2 నెలలు శిక్షవిధింపబడడం జరిగింది.

పిటన్నిటికీమించి, మూడు పట్టణాలలో మొత్తం పది దొరనేరాలతో సంబంధంకల, అంతర్‌జిల్లా దొంగ వెంపటి శ్రీనివాసరావు అను 45 ఏళ్ల బ్రాహ్మణ్ణి ఈనెల 8 తేది అరెస్టుచేసి కేసుపెట్టారు. ఇతనిది కడపట. కావలిలో 7, నెల్లూరు 2, రేణిగుంట రైల్వే స్టేషన్‌లో ఒకటి-పట్టపగలు తాళాలు పగులగొట్టి ఇళ్లలోదూరి దొంగతనాలు చేశాడట. ఇతనితోపాటు ఈ నేరాలకు సంబంధించిన, షుమారు రూ 2,600 లు విలువగల సొత్తులనుకూడా కావలి పోలీస్ పట్టుపరచుకున్నదట. ఇతనిమీద కావలి అడిషనల్ జిల్లామునిసిప్ మేజస్ట్రేటు కోర్టులో విచారణ సాగుతున్నది.

నేరనిరోధంలో ఎస్. ఐ. శ్రీ సుబ్బరావు కృషిని ప్రశంసిస్తున్నాము. —మా. వి.



శ్రీ ఎం. ఎల్. స్వామి

1962 నుండి కాళహస్తి డివిజనులో పి. డబ్ల్యు. డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పనిచేస్తుండిన శ్రీ ఎం. ఎల్. స్వామి (మాదిరెడ్డి లక్ష్మణస్వామి) బి. ఇ., సి. ఇ., ఎ. ఎం. ఐ. ఇ. ఆరు నెలలపాటు ఇంజనీరింగు శిక్షణపొందుటకు అమెరికాకు పోయారు. ఈ శిక్షణకయ్యే వ్యయాన్నంతా అమెరికాప్రభుత్వమే భరిస్తుందట.

కావలి మహత్మ్యము

కన్యకావరమేశ్వరి ఆలయంలో ఒక విచిత్రమైన సంఘటన జరిగింది. దశరా పుత్సవాల సందర్భంలో ఆలయ ఆవరణంలోని ఇసుకతిన్నెపై ఆడుకుంటుండిన పిల్లలలో, మెంటా సుబ్బరాయుడు అను పైశ్యయువకుడు ఇసుకతో ఒకమూర ఎత్తు లింగాన్ని తయారుచేశాడు. ఆరాత్రి, మరురోజు కురిసిన వర్షాలకు ఆ లింగం చెక్కుచెదరలేదు. ఇది ఈశ్వర మహాత్మ్యమని ఆరోజు మొదలు పూజలు, భజనలు, అభిషేకాలు, తీర్థప్రసాదాలు ప్రారంభమై నిత్యం జరుగుతున్నవి. ఆ లింగానికి కావలసిన అలంకార సామగ్రి, ధారాపాత్ర, మకరతోరణము, నాగాభరణము, త్రిశూలము, జటాజూటము మున్నగు వస్తువరికరనము దాయమంతా సమకూర్చబడుతున్నవి. ఆలయ నిర్మాణ ప్రయత్నంకూడా జరుగుతున్నది. ప్రజలునిత్యం తండోపతండాలుగా వచ్చి ఈ సైకతలింగ మహాత్మ్యన్ని స్వయంగాచూచి పోతున్నారు.

—బి. వి. రమణాచార్య

మనుబోలు శిక్ష ఖాయం

ఇటుకపల్లివారల సహకార సంఘం తాలూకుధనాన్ని (మొత్తం రూ881-13-6)లు దుర్వినియోగం చేశాడని ఆ సంఘాధ్యక్షుడు శ్రీ చిట్టేటి చెంగయ్య మీద ఐం. పి.

—8 రవ 12 వ పేజీలో

ఒంగోలు

- ★ స్పెషల్ ఆఫీసరు
- ★ ఆహారపరిస్థితి
- ★ నిరాహారదీక్ష
- ★ బాలుని దుర్మరణం
- ★ రెడ్‌క్రాస్ ఉత్సవాలు

మా విలేఖరి

మునిసిపల్ స్పెషల్ ఆఫీసరుగా శ్రీ సి. సీతారామయ్యగారు నియమింపబడి, 14 తేది చార్జితీసుకున్నారు. సీతారామయ్యగారి రాకకు ఈ క్రింది పనులు నిరీక్షిస్తున్నవి: అధ్వాన్నంగావున్న రోడ్లను కొంతవరకైనా బాగుపరచాలి; చీకటిగొట్టుకుంటున్న ప్రాంతాలలో అదనంగా లైట్లు వేయించాలి; పంపులలో రెండుపూటలు నీళ్ళువచ్చునట్లు చేయాలి; మూగపోయిన సైరన్‌ను పునరుద్ధరించాలి; డి. డి. టి. చల్లించి దోమలను నిరోధించాలి.

ఈ విషయాల్లో శ్రీ సీతారామయ్యగారు శ్రద్ధవహిస్తారనే ఆశిస్తాము.

• • •

టవున్‌లో ఆహారధాన్యాల సరఫరా తృప్తికరంగా వున్నదనేచెప్పవచ్చు. కన్నా

—8 రవ 12-వ పేజీలో

బహిరంగ వేలము

నెల్లూరుజిల్లా కోవూరు తా॥ రామతీర్థం శ్రీ రామలింగేశ్వరస్వామివారి దేవస్థానమునకు దుట్టుపాళెం గ్రామంలో హక్కుభుక్తములుగల షెడ్యూలు దాఖలా మెట్టభూములను 25-11-64 తేది మధ్యాహ్నం 2 గంటలనుండి ఫసలి 1874 కి కౌలుకు సేద్యమును హక్కును, పశువులను మేపుకొను హక్కును దుట్టుపాళెం గ్రామంలో హిందూమత దేవాదాయ ధర్మాదాయముల డిపార్టుమెంటు అధికారుల సమక్షములో బహిరంగముగా వేలంవేయబడును.

(2) పాట పాడదలచినవారు బటం 1-కి రూ. 60 లు చొప్పున ధరావతుకట్టి పాటలో పాల్గొనవలయును.

(3) ప్రతి పాటదారు తన ఆస్తికి సంబంధించిన సాల్వెన్సి సర్టిఫికేటు గ్రామాధికారివద్ద సర్టిఫైచేయించి పాటకుముందుగా దాఖలుచేయవలయును.

(4) మిగత వివరములు పాటసమయములో తెలుపబడును.

(5) పాటను హెచ్చుపాటదారునిపేర కొట్టివేసినవెంటనే పాట మొత్తమును పూర్తిగా చెల్లించి సరియైన రశీదు పొందవలయును.

—: షెడ్యూలు :—

(1) బ్లాకు స. నెం 60 రులో య 10—00 ట్లు సాగుబడి మెట్ట
(2) ,, ,, య 40—40 ట్లు బీడు
(3) ,, నెం 1 రులో య 93—66 ట్లు బీడు

బుచ్చిరెడ్డిపాళెం, 14-11-64

బెజవాడ రామచంద్రారెడ్డి, ధర్మకర్త.

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

శ్రీ గోపాలరెడ్డి

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు 24 తేదీ నెల్లూరుకు వస్తారు. బహుశా రెండురోజులు యిక్కడ వుండవచ్చు.

24 తేది సా. 6-00 లకు పురమందిరంలో శ్రీ గుర్రం వెంకటసుబ్బరామయ్యగారు వ్రాసిన ఆంగ్లపద్య కావ్యాన్ని ఆవిష్కరిస్తారు. 25 తేది సా. 5-30 గంటలకు ఎల్. ఐ. సి. వారి ప్రదర్శన కార్యక్రమానికి ప్రారంభోత్సవం జరుపుతారు.

శ్రీ ఏ. సి. రాక

మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు ఈరోజు (20 తేది) రాత్రికి నెల్లూరు వస్తున్నారు. వారు 21, 22 తేదులలో నెల్లూరులో వుండి, 23 తేది రాత్రి డీలక్సులో హైదరాబాదుకు పోతారట.

విశ్రాంతితప్ప శ్రీ ఏ. సి. కి నెల్లూరులో యితర కార్యక్రమమేమీ వున్నట్లులేదు.

ఎల్. ఐ. సి. ప్రదర్శనం

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ నెల్లూరు శాఖవారు 25 తేది నుండి 29 వరకు ప్రజాజీవితంలో ఇన్సూరెన్సు ప్రాధాన్యతను కళ్లకుకట్టే ప్రదర్శనాన్ని; రోజూ నటలు, సాంస్కృతిక వినోద కార్యక్రమాలను ఏర్పాటుచేశారు. 28 తేది మహిళలకు మాత్రం ప్రత్యేకంగా ఏర్పాటుచేశారు. ఆనాటి సభకు కలెక్టరుసతీమణి అధ్యక్షత వహిస్తుంది.

ఎల్. ఐ. సి. ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం. ఈ కార్యక్రమాలకు తోడ్పడు కావలసిందిగా ప్రజలందరినీ ఎల్. ఐ. సి. నెల్లూరు బ్రాంచి వారు కోరుతున్నారు.

ఎన్. సి. సి.

15 తేది వి. ఆర్. కాలేజి మైదానంలో మేజర్ ఆర్. డి. రే పర్యవేక్షణలో ఎన్. సి. సి. దినోత్సవం వేత్రవర్యంగా జరిగింది. బాలబాలికలు యూనిఫారంలలో క్రమబద్ధంగా బారులు దీరి సెల్యూట్ చేస్తుంటే, ఆ దృశ్యం ఎంతో వుత్తేజాన్ని కల్గించింది. ఈ సందర్భంలో రాష్ట్రపతి రాధాకృష్ణన్, రక్షణమంత్రి శ్రీ చవాన్లు పంపిన సందేశాలను శ్రీ రే చదివారు. క్యాడెట్ల వందనాన్ని స్వీకరించిన కలెక్టరు శ్రీ శ్రావణకుమార్ ఎంతో క్రమబద్ధంగా వున్న ఈ వుత్సవాన్ని తిలకిస్తే ఆనందం కలుగుతున్నదన్నారు. ఎన్. సి. సి. ఇదివరకటికంటే వరిరెట్లు పెరిగిందని క్యాడెట్లు ధైర్యసాహసాలు అలవరచుకొని, అదర్శవంతంగా వ్యవహరించాలని శ్రీ శ్రావణకుమార్ వుద్బోధించారు.

ఈ కార్యక్రమ అనంతరం ఒపే వద్ద తిలో అల్పాహారవిందు జరిగింది – కక్తీ మినహా!

కోవూరు మేజిస్ట్రేటు కేసు

ఆ ద్యోగ ధర్మనిర్వహణలోని లోటుపాట్లకు సంబంధించి కోవూరు సబ్ మేజిస్ట్రేటు శ్రీ నాగభూషణరావుమీద మోపబడిన నేరాలను జిల్లా అడిషనల్ సెషన్సుజడ్జి శ్రీ కొత్తపల్లి పున్నయ్యగారు విచారిస్తుండగా; జిల్లాకోర్టు గుమాస్తా మల్లికార్జునరావుగారిసాక్ష్యం అయినపిమ్మట; ఈకేసులో జిల్లాజడ్జి సంబంధంకలవాడు కాబట్టి, వార్కింద వుద్యోగాల అడిషనల్ జిల్లాజడ్జి తన కేసులో న్యాయమూర్తిగా వుండడం తనకు నమ్మకకరంకాదని, తనకు యిక్కడ సరైనన్యాయం జరగదని తాను భావిస్తున్నానని, కాబట్టి తన కేసును హైకోర్టుకుగాని, లేక ఏ యితర జిల్లాకైనాకాని మార్చవలసిందిగా కోరుతూ నాగభూషణరావుగారు పిటిషన్ పెట్టిన కారణంగా, కేసు విచారణ ఆగిపోయినట్లు తెలుస్తున్నది.

డాక్టరు హనుమంతరావు

కందుకూరు డాక్టరైన శ్రీ పి.హనుమంతరావు ఎం. బి., బి. ఎస్., ఎం. ఎస్. కు ఎఫ్. సి. ఎస్. (American College of Surgeons) పట్టప్రదానం జరిగిందట. ఈ అపూర్వగౌరవాన్నిపొందిన అరుదైన ఆంధ్రడాక్టర్లలో శ్రీ హనుమంతరావు వొకరు. నెల్లూరుమండలానికి గౌరవాన్ని తెచ్చిన శ్రీ హనుమంతరావుకు మా అభినందనలు.

జన్నవాడ ఆలయం

జన్నవాడ మల్లికార్జున–కామాక్షితాయి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుమగూర్చి యితరులు ఫిర్యాదు చేయడమేకాదు, మేనేజింగ్ ట్రస్టీగా వున్నవారే ధారావాహినిగా ఫిర్యాదుల పరంపరలను పంపుకుంటున్నట్లు తెలుస్తున్నది. అయితే వీరిదంతా అరణ్యరోదనమే. ఈ నిస్సహాయ పరిస్థితిని సహించలేని ఒక మేనేజింగ్ ట్రస్టీ రాజీనామా యిచ్చి తప్పుకున్నారు. వారు మామూలు వ్యక్తి కాదు. డి. ఎస్. పి. గా రిటైర్ అయిన అనుభవజ్ఞుడు, బాధ్యతగలవ్యక్తి. ప్రస్తుతం మేనేజింగ్ ట్రస్టీగా వున్నవారు యువకుడు కాబట్టి, న్యాయవాది కాబట్టి ఓపికగా ఈ వ్యవహారం అంతుతేల్చుకొనుటకు పూనుకున్నట్లున్నది.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఈ దేవాలయానికివచ్చి ఐదేళ్లయింది. కాపురం జన్నవాడలో కాదు; మినగల్లులో. ఆలయానికి వచ్చే ఆదాయాన్ని సరిగా లెక్కించలెక్కించడు; లెక్కలు అడిగినా ట్రస్టీలకు చూపడు. ఎప్పుడూ పూళ్లోవుండడు, కాకేతీల తాళాలుకూడా తనవద్ద వుంచుకుంటాడు. రూ 400 లు తినేసి గుమాస్తావరాలైతే దాన్ని గుట్టుగా దాచిపెట్టేశాడు. నౌకర్లను నియమిస్తే, ట్రస్టీలదృష్టికివారా తీసుకరాడు. దేవాలయ వుద్యోగులకు సక్రమంగా జీతాలు చెల్లించడు. లెక్కలలో ఎన్నో కుంభకోణాలున్నాయి. దేవాలయ వస్తువులు, కడకు అమ్మవారి నగలుసైతం వాడుకుంటున్నాడనే వదంతి వుంది— ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుమీద చేయబడిన అసంఖ్యాకమైన ఆరోపణలలో ఇవి కొన్ని మాత్రమే. మేనేజింగ్ ట్రస్టీయే కాకుండా, మినగల్లు వగైరా గ్రామస్థులుకూడా నిర్దుష్టమైన ఆరోపణలతో దేవాలయశాఖ పైఅధికార్లకు పిటిషన్ పంపుకున్నట్లు తెలుస్తున్నది.

దేవాలయ పాలనకు బాధ్యత వహించే వ్యక్తులు ఆరోపణలుచేస్తూ, వాటిని రుజావు చేయుటకు తమ సంసిద్ధతను తెలియజేస్తున్నపుడు, అసిస్టెంటు కమీషనరు, తదితర పున్నతాధికార్లు మిన్నకున్నారంటే, ఆ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును ఇంకా అక్కడే వుంచారంటే, వారిపట్లకూడా ప్రజలు అపోహపడే అస్కారం కలుగుతుంది. ఈ ఆరోపణల విషయం ఎట్లున్నా, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు పరిపాలన లోపభూయిష్ఠంగావున్నట్లు రెండేళ్ళనాడే వినబడింది. అందువల్ల వారిని తక్షణం అక్కడనుండిమార్చి, విచారణజరిపి, వారిపై చేసే ఆరోపణలుయదార్థమైనవిగా. రుజువైతేతగు చర్యతీసుకోవడం సమంజసంగావుంటుంది. విచారణకు ముందు వారిని అక్కడనుండి మార్చడం మాత్రం అవసరం.

ఈ అలయ ట్రస్టీల అరణ్యరోదనం దేవాలయాల మంత్రి శ్రీ వెంకట్రామయ్యగారికైనా వినిపిస్తే బాగుండును!

మనోహర్ ఏజన్సీస్

నెల్లూరులో జరిగిన హస్తకళల ప్రదర్శనంలో 'క్రిష్' ఇంజన్లను ప్రదర్శించిన మనోహార్ ఏజన్సీస్ (నెల్లూరు) వారికి ఒక సర్టిఫికేటు, ఒక రజతపాత్ర బహూకరింపబడినవట.

ఆ ప్రదర్శనంలో కొన్ని నందడినికల్గింది, నలుగురిని ఆకర్షించిన ఒకటి రెండు అంశాలలో ఈ 'క్రిష్' ప్రదర్శనం ఒకటి.

పోలీస్ దాడులు

టవున్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ రామయ్య; సబ్ ఇన్‌స్పెక్టర్లు వెంకయ్య, నారాయణస్వామిగారలు 15 తేది సాయంత్రం సెంట్రల్ బ్యాంకు సమీపంలోవున్న ఒక హోటల్‌మీద దాడిజరిపి, పేకాడుతున్న 10 మంది వ్యక్తులను, రూ 400 ల డబ్బుతోసహా పట్టుకొన్నారట.

అట్లనే సబ్ యిన్‌స్పెక్టర్లు వెంకయ్య, మహబూబ్‌హుసేన్‌గారలు తమ సిబ్బందితో కొత్తరోడ్డు (రైలుకట్టక్రిందవుండేది) లోని వ్యభిచార గృహాలమీద 18 తేది దాడిచేసి 5 మంది పడుపుకత్తెలను అరెస్టు చేశారట. పోలీస్ శ్రద్ధకలిగి, ఓపికకలిగి యెడతెగని దాడులు జరుపగలిగితే యీ పడుపుకత్తెల పాపులేషన్ పేలసంఖ్యలో వుంటుంది!

వర్షం

మూడురోజులనుండి సూర్యదేవుని దర్శనంలేకుండా, గొర్రెలాడాకులవలెవర్షపు జల్లులు ఎడతెరిపిలేకుండా కురుస్తున్నవి. 19 తేది రాత్రి వర్షంలేదు. ఈరోజు కాస్తఎండ మబ్బువానగావున్నది. నిన్నమొన్న రానున్నగండాన్నితాకిన తుఫానుదెబ్బ నెల్లూరుకుకూడా వుండవచ్చునని వాతావరణ శాస్త్రజ్ఞులుచెప్పారుకాని; వారు ముందుగా చెప్పినదానివల్లనేమో అది తప్పిపోయినట్లుగానే కనపడుతుంది.

ఈ వర్షంవల్ల మారుప్రాంతాలవిషయం తెలియడంలేదుకాని, బ్రంకురోడ్డులో మామూలుగా రాకపోకలు నిల్చిపోయే గూడూరు – మనుబోలు మధ్య మాత్రం ఈసారి అటంకం ఏర్పడకపోవడం ఆశ్చర్యాన్ని కల్గించే విషయమే! సైదాపురం - గూడూరుమధ్య రాకపోకలు నిల్చిపోయాయట.

నెల్లూరు అనకట్టవద్ద తీసిన లెక్కప్రకారం 18, 19, 20 తేదులలో సుమారు 5 పదుల్ల వర్షం కురిసింది. నెల్లూరు అనకట్టమీద 2.2 అ. నీరున్నది.

నెల్లూరు బజారు

మొలగొలకులు ప్రభుత్వ ధర పుట్టి రూ 405 లు అయినా, పల్లెలలో అక్కడక్కడ రూ 420–430 లవంతున కొంటున్నట్లు తెలుస్తున్నది. అయితే ఈ కొనుగోలు చాలతక్కువ.

క్రొత్త బి. బి.		340–00
టి. కె. ఎం.		340–00
తెల్లశనర్లు		340–00
ఎర్రశనర్లు		320–00
ఈశ్వర్లు		300–00
రాగులు		560–00
జొన్నలు, సజ్జలు		800–00
ఉలవలు 42 కి. (తూ. 1-8)		30–00
పిల్లిపెసలు	,,	30–00
పచ్చపెసలు		50–00
మినుములు	,,	60–00
కందులు		50–00
దేశమిర్చి	1 వీశ	3–50
బళ్లారిమిరప		4–00
చింతపండు, బెల్లం	,,	1–50

కంచు విగ్రహం

(మొదటి పేజీ తరువాత)

క్రింద అప్పటివరకు పమాచైనమొత్తాన్ని కస్తూర్బానిధిలో జమకట్టవలసిందని కోరారు, అలాగేజరిగిందికూడా. సంజీవరెడ్డిగారు నిజంగా సంకల్పించివుంటే తమ విగ్రహ ప్రతిష్ఠాపనను ఆపుచేయగలిగేవారనుకోవచ్చు. విజయవాడలో దాదాపు 20 సంవత్సరాలక్రితం, నేతాజీ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రకాశంగారిచేత ఆవిష్కరింపచేయాలని, ఆతరువాత కొంతకాలానికి ప్రకాశంగారి కంచువిగ్రహాన్నే ప్రతిష్ఠాపన చేయాలని విజయవాడలో ప్రజలు సంకల్పించినప్పటిస్థితివేరు. ఆరోజుల్లో అధికారంలో వున్నవారంతా సహాయనిరాకరణ చేసినా ప్రజలు స్వయంగా స్వచ్ఛందంగా ముందుకువచ్చి కార్యక్రమాన్ని జరిపించుకున్నారు. ఈనాడో? ప్రభుత్వం పోలీసు బలగంతో 'ఉత్సవాన్ని' జరిపించినట్లుగా చూసేవారికి తోచింది.

ప్రజలు తమని విస్మరిస్తారేమో, అందుకు విరుద్ధంగా కట్టుదిట్టాలు బ్రతికి వుండగానేచేసుకోవాలని కొందరు ప్రముఖులైనవారు శాశ్వతయం అరాటం పడడం పరిపాటైపోయినట్లుగా వుంది. అధికారంపైన అధారపడినవి కాలగర్భంలో కలిసిపోతాయి. శిలావిగ్రహాలు శ్మశానవాలు వాటిని సజీవంగా వుంచలేవు. ఒకవేళ అవి కొంతకాలం నిలిచినా, అధికార దుర్వినియోగానికి చిహ్నంగా మాత్రమే వుంటాయి. రెండువందల సంవత్సరాలు అత్యంత హైన్యంగా భారతదేశాన్ని పరిపాలించిన బ్రిటిష్ వైస్రాయిల విగ్రహాలను పరిరక్షించడానికి వాటిని మ్యూజియంలకు తొలగించవలసివస్తున్నదన్న విషయం అధికారంలో వున్నవారు జ్ఞాపకముంచుకోవాలి. విగ్రహాలేకాదు తమపేర శిలాద్వారాలను నిర్మించుకొనేవారుకూడా ఈ విషయాన్ని గమనించాలి.

గుంటూరు సొసైటీ ఎన్నికలు

(మొదటి పేజీతరువాత)

స్వాధీనం చేసుకోవాలని నిశ్చయించుకున్నారు. ఎన్నికలకు కొద్దిరోజులముందు ప్రభుత్వం రంగారెడ్డి అనే ఒక వ్యక్తిని సొసైటీకి ఎన్నికల అధికారిగా నియమించింది. ఈ రంగారెడ్డి క్రితం ఎన్నికలలో చంద్రమౌళితో పోటీచేసిఓడిపోయినవాడు. చంద్రమౌళిగారు హైకోర్టులో రిట్ పిటిషన్ వేసుకున్నందున, ప్రభుత్వ ఉత్తర్వులను రద్దుచేస్తూ జాయింటు రిజిస్ట్రారు గానే రిటర్నింగు ఆఫీసరుగా ఎన్నికలు నిర్వహించాలని తీర్పుచెప్పింది. ఈయన నిర్వహించిన ఎన్నికలలో చంద్రమౌళిగారు మళ్లీ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఒక వెంగళరెడ్డిగారి కులంవారుతప్ప మిగతా కులాలన్నీ చంద్రమౌళిగారినిసమర్థించారు. చివరకి వెంగళరెడ్డిగారు, నారపరెడ్డిగారు సభనుండి లేచిపోయారు.



5 తేది శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో స్వర్గీయ పొణకా కనకమ్మ, శేబాల పట్టాభిరామరెడ్డి చిత్రపటావిష్కరణకు విచ్చేసిన శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిని మాలాలంకృతుని చేస్తున్న స్కూలు కమిటీ అధ్యక్షులు శ్రీ తిక్కవరపు రామరెడ్డి గారు.

హోటల్ నవయుగ

(న్యూ ఉడ్‌లాండ్సుకు ఎదురుగా)

నెం. 1 రు. విపప్ ఆవెన్యూరోడ్ – మైలాపూరు.

మద్రాసు-4.

బోర్డింగు - లాడ్జింగు

రెండు సదుపాయాలూగలిగి ప్రశాంతమైన వాతావరణంలో ఉన్నది. రుచిగల మాంసాహార భోజనం. కలతలేని సుఖమైన నిద్ర.

దయచేసి మీరు రాండి.

మీ వాడు : కేతిరెడ్డి పెంచురెడ్డి.

హైదరాబాదు లేఖ

* మిగులురాష్ట్రమైన ఆంధ్రలోకంటే తరుగురాష్ట్రమైన కేరళలో సలీసు
* ఎన్నికలతర్వాత మొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం
* ముడిపదార్థాలసరఫరాలో దురాచారం

ఆహారసమస్యగురించి చర్చించేటందుకు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు మళ్లీ ఢిల్లీ వెళ్లారు. ఢిల్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశాన్ని కేంద్ర ఆహార మంత్రి మరొకసారి ఏర్పాటు చేశారు.

ఈ అన్ని సమావేశాల్లో ముఖ్యంగా చర్చకువచ్చే సమస్య ఒకటే. మిగులు రాష్ట్రాలు తరుగు రాష్ట్రాలకు బియ్యం అదిగాకల ఆహారపదార్థాలు ఎలా నిరాటంకంగా సరఫరా చేయాలనేదే ఆ సమస్య.

ఆంధ్ర ప్రదేశ్ బియ్యం విషయంలో మిగులు రాష్ట్రంగా చలామణి అవుతున్నది. కనుక మనం మద్రాసు మైసూరు కేరళ రాష్ట్రాలకు బియ్యం మనకున్నా లేకపోయినా, మన రాష్ట్రంలో ధరలు ఆకాశాన్నంటుతున్నా సరఫరా చేసితీరాలి. దేశమంతటా ఒకటే ననుకున్నప్పుడు, ప్రతి రాష్ట్రం, మరొక రాష్ట్రం పైననో రాష్ట్రాల పైననో ఏదో ఒక విషయానికి ఆధారపడి వుండక తప్పదు కాబట్టి, మనకున్న ఆహార ధాన్యాలను, ముఖ్యంగా అదనంగా వున్న బియ్యాన్ని ఇతరరాష్ట్రాలకు సరఫరా చేయడం మనధర్మం. నిజానికి ఇలా ఎగుమతి కావడం మన వ్యవసాయాభివృద్ధికి, రైతుకు న్యాయమైనప్రతిఫలం లభించడానికి అవసరం. కనుక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నడూ బియ్యం ఎగుమతిచేయ నిరాకరించలేదు. అయినా కేరళలో అల్లర్లు జరిగాయనీ, మద్రాసులో "క్యూలు" మరీర్ఘ మవుతున్నాయనీ వార్తలు వచ్చేసరికి ఆంధ్రప్రభుత్వాన్ని కేంద్రంవారు బహిరంగంగా విమర్శించడానికి సంకోచించలేదు. దీనిపైన బ్రహ్మానందరెడ్డిగారు తమ అసంతృప్తిని, విచారాన్ని తెలియజేయడం, తరువాత ఆహారసంక్షోభానికి యెవరినైనా నిందించవలసివుంటే, భారతప్రభుత్వాన్నే కాని మరెవరినీకాదని సుబ్రహ్మణ్యంగారు చెప్పుకోవడమూ జరిగాయి.

ఇక్కడ గమనించవలసిందేమిటంటే, మిగులురాష్ట్రాల్లోకంటే తరుగురాష్ట్రాలలో ఆహారధరలు తక్కువగావుండడం. ఉదాహరణకు కేరళలో ప్రభుత్వ చౌకదుకాణాల్లో బియ్యంధర మనరాష్ట్రంలోకంటే తక్కువ. కేరళకు నెలకు 65, 000 టన్నులు బియ్యం బైటనుంచి రావాలి. వీటిలో సగానికిసగం ఆంధ్రనుంచే సరఫరా అవుతాయి. వేరేరాష్ట్రాలనుంచి వచ్చిన బియ్యాన్నంతా చౌకదుకాణాలద్వారా కేరళలో సరఫరాచేస్తారు. వీటికి కేంద్రం సబ్సిడీ ఉంటుంది. మనరాష్ట్రంలో 1500 చౌకదుకాణాలు ఉన్నాయి. ఈ చౌకదుకాణాలకు ఆహారధాన్యాలను అందజేయవలసినబాధ్యత కేంద్రానిది. కాని గతనెల రోజులనుంచి వీటికి స్టాకులు లభించడం లేదు. స్థానికంగా బియ్యంకొని వీటికి సరఫరాచేసే అధికారం రాష్ట్రప్రభుత్వానికి లేదు. అలాచేసినట్లయితే సబ్సిడీకూడారాష్ట్ర ప్రభుత్వమే భరించాలి.

హైదరాబాదులాంటి పెద్దపట్టణాల్లోరేషనింగు విధింపుకుకూడా రాష్ట్రప్రభుత్వం సుముఖంగాలేదు. రేషనింగు విధించినట్లయితే, విధిగా ప్రభుత్వం లెవీ వ్యవస్థను రైతులవద్దనుంచి బియ్యంసేకరించి సరఫరా చేయాలి. కొరవ రాష్ట్రాలతో పాటు మమ్మల్నికూడా ఈ "ఇబ్బంది"కి ఎందుకు గురిచేస్తారని రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నది. కాని ఏదో ఒక రకమైన రేషనింగ్ దేశమంతటా తప్పనట్లుగా ఉంది.

. . .

రాష్ట్ర శాసనసభ నవంబరు 25 నుండి సమావేశ మవుతుంది. మంత్రివర్గం 24 న సమావేశమై శాసనసభలో ప్రభుత్వపక్షాన ప్రవేశపెట్టవలసిన బిల్లులగురించి నిర్ణయం తీసుకుంటుంది. ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రిగారు కౌలుదారీ చట్టాలను జాగుచేయకుండా అమలుచేయాలని గుంటూరు బహిరంగ సభలోనే ఆంధ్ర ప్రభుత్వానికి సలహా నిచ్చారు. అయినా ఈ సమావేశంలో కౌలుదారీబిల్లును ప్రవేశపెడ్తారని నేననుకోను. మొదటి ఐదు రోజులు ఆహార సమస్యపై చర్చజరుగుతుంది. మరొక ఐదు రోజులు రాష్ట్ర నాల్గవ పంచవర్ష ప్రణాళిక పైన చర్చజరుగుతుంది. ఇదికాక ప్రభుత్వాన్ని అభిశంసిస్తూ ప్రతిపక్షాలన్నీ తీర్మానం నోటీసులు యిచ్చివున్నారు. వీటిలో ఏదో ఒకదానిపైన చర్చజరుగుతుంది. సాధారణ ఎన్నికలు జరిగినతరువాత అవిశ్వాస తీర్మానాన్ని రాష్ట్రప్రభుత్వం ఎదుర్కొనడం ఇదే మొదటిసారి అవుతుంది.

నవంబరు 24 నాటి మంత్రివర్గసమావేశంలో మరొక ముఖ్యవిషయంకూడా చర్చకు వస్తుందని తెలుస్తున్నది. అది రాష్ట్ర పరిశ్రమలకు ముడిపదార్థాల సరఫరాకు సంబంధించినది. మనరాష్ట్రంలో చిన్న, మధ్యరకం పరిశ్రమలు పెక్కింటికి కావలసిన ముడిపదార్థాలు విదేశాలనుండో, రాష్ట్రేతర ప్రాంతాలనుండో రావాలి. కనుక వాటికొరత ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది. లభించిన పరిమితకోటా పంపిణీలో చాలా అవకతవకలు జరుగుతూ ఉంటాయి. అధికారంలోవున్నవారికి తమ అధికారాన్ని దుర్వినియోగం చేసేటందుకు ఇది మంచి అవకాశం. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం, అవినీతిలాంటి దురాచారాలకు కావలసిన అవకాశం ఉంటుంది. హైదరాబాదులోని మూడు ఇండస్ట్రియల్ ఎస్టేట్సులోకూడా, మంత్రివర్గస్థాయిలో, ఈ ముడి పదార్థాల సరఫరాలో చాలాఅన్యాయం జరుగుతోందని,ఏదో విధంగా కొంత ముట్టచెబితేకాని అవి లభించడంలేదని గగ్గోలుగా ఉంది. పరిశ్రమల మంత్రిగా చెన్నారెడ్డిగారు ఈ పరిస్థితికి జవాబుదారీ వహించక తప్పదు. —మా. వి.

గూడూరువార్తలు

బస్‌క్రింద స్త్రీపురుషుల దుర్మరణం!

కావ్యావిష్కరణలు:బియ్యందొంగరవాణా

(మా విలేఖరి)

బస్‌క్రింద దుర్మరణాలు

13 తేది రాత్రి 8–30 గంటలప్పుడు జిల్లాపరిషత్తు హైస్కూలుకు ఎదురుగా నకిరెయ్యావారి ట్రయిల్‌బస్ ఎ. పి. ఎన్. 1720 క్రిందపడి వల్లిపాడు పెంచయ్య (35), చౌడిమాల లక్ష్మమ్మ వురఫ్ చిన్నపిల్ల (36) అనువారలు దుర్మరణం పాలయ్యారు.

ఈ ట్రయిల్‌బస్సును లైసెన్సులేని మెకానిక్ హెల్పర్ షేక్ భాషాహుస్సేన్ నడుపుతున్నట్లు, పోలీస్ అతనిని అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

బస్‌వేగము, అజాగ్రత్త డ్రైవింగువల్ల వీరు దుర్మరణం చెందినట్లు పంచాయతీదార్లు అభిప్రాయం ప్రకటించారు.

"గులాబిమాల"

గూడూరు ఆంధ్రమహిళామండలి ఆధ్వర్యంలో 14 తేది నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలోఏర్పాటైనసభలో "కవిమణి" శ్రీమతి సుంకర మణి రామచంద్రరావు రచించిన "గులాబిమాల" అను బుర్రకథ కృతిని శ్రీ పొన్నలూరు కోటారెడ్డిగారు ఆవిష్కరించారు. నెహ్రూ అంతిమయాత్ర ఈ కృతికి కథావస్తువు. నాటిసభకు మునిసిపల్ స్పెషల్ఆఫీసరు శ్రీ బి.ఎస్. దేవర్ అధ్యక్షత వహించారు.

శ్రీ దేవర్ శ్రీమతి మణియమ్మగారి పాతకృతులను సమీక్షిస్తూ సాంప్రదాయబద్ధంగా, సులలితసుందర భాషాశైలిలో దేశభక్తి, దైవభక్తి, పతిభక్తి, త్యాగము, పీడపూజ మున్నగు గొప్పధర్మములను ఆమె తన కావ్యాలద్వారా ప్రబోధించిందనిచెప్తూ అభినందించారు. గూడూరులో తరచు ఇట్టి సాహిత్యసభలు జరుగుతున్నవని, యిది పౌరుల రసజ్ఞతకు, కవిపోషకుల వుదారతకు తార్కాణమని శ్లాఘించారు. శ్రీ పొన్నలూరు కోటారెడ్డిగారు ప్రసంగిస్తూ, శ్రీ నెహ్రూ వుత్తమగుణాలకు, అవ్యాజమగువారి దేశసేవను సహృదయముగా ఉగ్గడించే ఈ కృతిని ఆవిష్కరించేభాగ్యం తనకుకల్గడం అదృష్టమన్నారు. ఒకవైపు కుటుంబాన్ని నిర్వహించుకుంటూ, మరోవైపు కవితాసరస్వతిని ఆరాధించే మణియమ్మనుచూస్తే, ఈమెకు సరస్వతి పరోక్షంగా సహాయం చేస్తున్నదా అనిపిస్తుందన్నారు. భర్త డాక్టరు రామచంద్రారావు వుచితంగా వైద్యసేవచేయడం, భార్య మణియమ్మ సాహిత్య సేవచేయడం గొప్ప విషయమన్నారు.

శ్రీయుతులు మదివర్తి కొండమాచార్యులు, మల్లెమాల సుందరరామరెడ్డి, టి. అంజన్, చిత్రకవి ఆత్రేయ, అమరా లక్ష్మీశివయ్య గారలు కవయిత్రినిగూర్చి, ఆమె కవిత్వాన్నిగూర్చి మాట్లాడారు. శ్రీ కొండమాచారి శ్రీ భాశిపర్తిప్రసాదరావుగారు పంపిన పద్యసందేశాన్ని చదివారు. శ్రీ లక్ష్మీశివయ్య కవయిత్రికి రూ 16 లు, నెహ్రూ బొమ్మల పుస్తకాన్ని కాన్కగా యిచ్చారు.

సభానంతరం కుమారి సావిత్రి–వి. బలరామయ్య – ఎస్. ప్రకాశ్‌గార్ల బృందం 'గులాబిమాల' బుర్రకథను కర్ణపేయంగా చెప్పారు. మహిళామండలి కార్యదర్శి శ్రీమతి లక్ష్మీమదనమోహన్ బుర్రకథ దళానికి అర్థనూటపదహార్లు బహూకరించి, అందరికీ ధన్యవాదములు చెప్పారు.

"లోకనాయకుడు–వేమన" గ్రంథావిష్కరణ

'రాష్ట్రభాషాప్రవీణ' శ్రీ తోట సుబ్బయ్య ఎం. ఏ., బి. లిట్ (గూడూరు జిల్లా పరిషత్ హైస్కూలు హిందీ పండితులు) గారిచే సంకలనంచేయబడిన 'లోకనాయకుడు–వేమన' గ్రంథావిష్కరణ మహోత్సవం 14 తేది వుదయం కెప్టన్ డాక్టర్ సుంకర రామచంద్రరావుగారి అధ్యక్షతన మున్సిపల్ బాలికల పాఠశాలలో జరిగింది. శ్రీ పొన్నలూరు కోటారెడ్డి ఆవిష్కరణ చేశారు. సంస్కృతీ సమ్మేళనం అధ్యక్షులు శ్రీ అల్లారెడ్డి శ్యామసుందరరెడ్డి స్వాగత వచనాలు చెప్పారు.

ఈ ఆవిష్కరణ సభను సంస్కృతీ సమ్మేళనం, పట్టణవుపాధ్యాయ సంఘం వారు యేర్పాటుచేశారు. ఇరువురు కార్యదర్శులు శ్రీ డి. వి. శేషయ్య, బి. సువార్తదాసుగారలు తమ నివేదికల్లో రచయిత కృషిని ప్రశంసించారు.

వేమన గ్రంథాన్ని ఆవిష్కరించిన శ్రీ పొన్నలూరు కోటారెడ్డి మాట్లాడుతూ ఆలిండియా రేడియో 'సూక్తిముక్తావళి' కార్యక్రమంలో యీ గ్రంథంలోని వేమన సూక్తులనుకూడ వినిపించడం బాగుంటుందని సూచించారు.

శాసనసభ్యులు వసువులేటి సిద్దయ్యనాయుడుగారు, శ్రీ ఉప్పూరు కుమారస్వామిరెడ్డి మాట్లాడుతూ రచయిత పరిశోధన ప్రజ్ఞను కొనియాడారు. శ్రీ ఎ. శ్రీనివాసరావు మాట్లాడుతూ సంస్కృతీ సమ్మేళనం కనీసం రూ. 500 లతో ఒక నిధిని యేర్పరచి వుస్తకప్రచురణకు తోడ్పడాలన్నారు. కార్యదర్శి శ్రీ డి. వి. శేషయ్య గారివందనసమర్పణతో సభసమాప్తమైంది.

బియ్యానికైవచ్చిన చెంగల్పట్టువారు పట్టుబడల

గతవారంరోజులుగా, చెంగల్పట్టు జిల్లాకుచెందిన గుమ్మడిపూండి, మీంజూరు, మద్రాసుప్రాంతాలనుండి 15–30 కిలోలు సరిపోయే గోతపు సంచులతో గూడూరుకువచ్చి యిక్కడ కొంతమందివద్ద బియ్యంకొని రైళ్లలో తీసుకొనివెళ్లడం జరుగుతూవున్నట్లు యీనెల 14 తేదిరాత్రి మద్రాసుకువెళ్లే పార్సిల్ ఎక్స్‌ప్రెస్ గూడూరుకు వచ్చినసమయంలో, 550 కిలోలు బియ్యంకలిగిన 18 సంచులను గూడూరు అసిస్టెంటుతాలూకా సప్లయిఆఫీసరు శ్రీ యమ్. రామస్వామి పశపరుచుకొని, జిల్లా కోఆపరేటివ్ స్టోర్సు గూడూరు బ్రాంచి వారికి స్వాధీనపర్చినట్లు తెలుస్తుంది.

బాలల దినోత్సవం

జిల్లాపరిషత్ బహుళార్థక సాధక పాఠశాలలో నెహ్రూ చిత్రపటాన్ని పుష్పమాలలతో అలంకరించారు. హెడ్మాస్టరు శ్రీ కె. రాధాకృష్ణయ్యగారు పతాకోత్సవంచేశారు.

హెడ్మాస్టరుగారి అధ్యక్షతన జరిగిన సభలో డి. రామకృష్ణయ్య, పి. వి. కృష్ణయ్యగారలు తెలుగులోను, శ్రీ సుంకర చెంగయ్య హిందీలోను, అహమద్ శిద్దిక్, మీరాసాహెబ్‌గారలు వుర్దూలోను నెహ్రూనుగురించి మాట్లాడారు.

సీనియర్ విద్యార్థులకు ఇంగ్లీషులోను, జూనియర్ విద్యార్థులకు తెలుగులోను జరిగిన వ్యాసరచనపోటీల్లో గెలుపొందినవారికి 9 బహుమతులు ఇవ్వబడినవి. జూనియర్ విద్యార్థులు "పింగాణీ ఫ్యాక్టరీ"కి విజ్ఞాన యాత్రగా వెళ్లారు.

ఇతర పాఠశాలల్లోకూడా పిల్లల దినోత్సవాలు జరిగాయి.

మంత్రి శ్రీ అలపాటి

11 తేది గూడూరుకు దేవాదాయ కమీషనర్ శ్రీ జి. నారాయణశెట్టితో కలిసి వచ్చిన మంత్రి శ్రీ అలపాటి వెంకటరామయ్య తిరుపతి యాత్రికుల సౌకర్యార్థం యిక్కడ ప్రారంభింపబడనున్న సత్రానికి అనువైన భవనాలు, ఖాళీజాగాలను కొన్ని టిని చూశారు.

మంత్రిగారు, పట్టణపెద్దలు శ్రీయుతులు వసువులేటి సిద్దయ్యనాయుడు, వి. కోటారెడ్డి, యస్. బి. కృష్ణారెడ్డిగారలతో సుదీర్ఘంగాచర్చించారు. స్టేషన్‌సమీపంలో సువిశాలమైన జాగాలోవున్న మాజీ శాసనసభ్యులు శ్రీ పెల్లేటి గోపాలకృష్ణారెడ్డి భవనం అన్నివిధాల వుపయోగపడ్తుందని తెల్పినట్లున్నారు.

రెండు దశాబ్దాలుగా వాయిదాపడుతూ వున్న యీ సత్రం విషయమై కార్యసాధకుడు శ్రీ అలపాటివారు త్వరలో నిర్ణయం తీసుకోగలరని ఆశిద్దాం.

రూ. 1216 పర్సు బహూకరణ

ఉపన్యాసకేసరి శ్రీ కామేశ్వరరావుగారి గౌరవార్థం శ్రీ పొన్నలూరు కోటారెడ్డి అధ్యక్షతన 14 తేది సన్మానసభ జరిగింది. శ్రీయుతులు సుంకర రామచంద్రరావు, మాంత్రిక చక్రవర్తి ప్రొఫెసర్ టి. అంజన్, చిత్రకవి ఆత్రేయ, మల్లెమాల సుందరరామరెడ్డి, పద్మనాభం, గౌస్‌బాషా గారలు శ్రీ కామేశ్వరరావు పాండిత్యాన్ని గూర్చి ప్రశంసిస్తూ మాట్లాడారు.

శ్రీ భాస్కరరామనాథం దంపతులు వేదికపై 'పార్వతీకళ్యాణం' జరిపింది శ్రీ కామేశ్వరరావుగారికి రూ. 516/- కట్నం, పట్టుదోవతులు, వారి సతీమణికి పట్టు వస్త్రాలు యిచ్చి సత్కరించారు. పట్టణంలోని పలుసంస్థలు, పురప్రముఖుల తరపున శ్రీ సుంకర రామచంద్రరావు రూ. 716/- లు పర్సును బహూకరించారు.

పోస్టలు సభలు

8 తేది గూడూరు మెయిన్ సబ్‌పోస్టాఫీసులో శ్రీ ఆర్. వి. సుబ్బయ్య (కొండగుంట బ్రాంచిపోస్టుమాస్టరు) అధ్యక్షాన అఖిలభారత ఎక్స్‌ట్రా డిపార్టుమెంటు డిమాండ్స్ డే జరిగింది. పరిసర సబ్ బ్రాంచి ఆఫీసులలోని 70 మంది ఇ. డి. వుద్యోగులు పాల్గొన్నారు.

నెలకు కనీసం అలవెన్సు రూ. 50 లు ఇవ్వాలని, సంవత్సరానికి కనీసం 7 రోజులు సెలవులివ్వాలని, 1959 నుంచి స్కేల్సు నిర్ణయించి ఆరియర్స్‌యివ్వాలని, ఇ. డి. అనేపేరుతీసేసి 'పార్టుటైం' ఉద్యోగస్తులక్రింద గుర్తించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

— —

విశాఖపట్నం డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

So. 501 of 61. E. P. 197 of 63.

అడారి పెదసత్యం —డిక్రీహోల్డరు.

దొడ్డి అప్పన్న —జెడ్జిమెంటు డెట్టరు.

— వేలము ప్రకటన —

ఈ నెంబరు వేలం యిస్తిహారు దాఖలా ప్రతివాది తాలూకు యీ దిగువ సుదహరించిన షెడ్యూలు దాఖలా భూమికి రూ. 2500/- లు సర్కారుపాట పెడిస్తూ, 23-12-64 తేదికి యీలం వాయిదా వేసినారు. సదరు తేదీన పగలు 11 గంటల లగాయతు, సాయంత్రం 5 గంటల వరకు యీలము జాబుడును. కాన వలయువారు ఆనాటికి వచ్చి పాడుకోవలెనని ఇందుమూలంగా ప్రచురణ చేయడమైనది.

— షెడ్యూలు —

విశాఖపట్నం డి॥ అనకాపల్లి సబ్ డి॥ కాశరాపల్లి గ్రామంలో ప్రతివాదికి హక్కు అనుభవములు కలిగినటువంటిన్ని సర్వే నె. 267/1 రు, య 0–98 ట్లు, షుమారు రూ. 10/- లు శిస్తుచెల్లే జిరాయితీ పల్లంకు హద్దులు:- [తూ] వరిశా నరసింహం వగైరాల జిరాయితీ [ద] వరిశా నరసింహం జిరాయితీ [ప–ఉ] గూర్జ.

—యం. ఆర్. ఆర్. మాధవరావు, డిక్రీహోల్డరు అడ్వకేటు.

New & Original American Make, 3 Furrow Mouldboard Plows and Disc Harrows (40 Discs)

Are readily available Ex-stock at cheap price Enquire:

Mahalaxmi Agencies,
60, Trunk Road,
NELLORE (A. P.)

కాకినాడ డి॥ ము॥ కోర్టులో

O. S. No. 395 of 1953.

E. P. No. 251 of 1964.

మెర్ల బల్లిరామన్న —వాది–డి. హో.
కొమ్మిరెడ్డి శ్రీవెంకటేశ్వర్లు వగైరా —ప్రతివాదులు–జె. డెట్టర్లు.

వాది ఈ నెంబర్లుగాక రాబట్టుకొనుటకు గాను ప్రతివాదులు తాలూకు యిస్తిహారు దాఖలా ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వేలముకు కోరగా పై కోర్టువారు 8-12-64 తేదీకి వాయిదా వేసినారు. కావలసినవారు సదరు తేదిన పగలు 10 గంటలకు సదరు కోర్టువారియెదుట హాజరై యిస్తిహారు షరతులకు లోబడి పాడుకొనవచ్చును. నంబాయిషీ వాది వకీలుగారి ఆఫీసులో పొందగలరు.

షెడ్యూలు:-

కాకినాడ తాలూకా, కాకినాడ రిజిస్ట్రారులో చేరిన, కాకినాడ రామారావుపేట గ్రామము తాలూకు 1-వవార్డు 11-4-1A నెంబరు గలిగినదిన్ని, వేలము కావలసిన స్థిరాస్తి వివరము:- నివేశనస్థలం అందలి మేడకు హద్దులు:- [తూ] ప్రభాకరవీధి [ప] శ్రీ రాజా బొమ్మదేవర వెంకటరాయలుగారి బంగాళా [ఉ] సాంబమూర్తి [ద] తమిడిపాటి రామమూర్తిగారి స్థలం. సదరు హద్దులమధ్యస్థమైన 1159 చ॥గ॥ గల నివేశనస్థలం అందలి మేడయున్నూ, వృక్షాది సర్వహక్కులు వగయిరా సహా 8-9-1950 తేదిన 1-వప్రతివాది కొమ్మిరెడ్డి రామకృష్ణారావు వగైరాలు, ముత్తా మహాలక్ష్మమ్మ వగైరాల్కు రు. 30,000/- లకు వ్రాయి ఆస్వాధీనం తనఖాదస్తావేజు బాకీ లోబడి యీ వేలము కాబడును. తనఖాకు లోబడి వాదికిమ్మతు రూ. 25/- లు. ఆమీనా కిమ్మతు ప్రీ అప్ మార్టుగేజి రూ. 15,000/- లు.

—రాచకొండ వెంకటేశ్వర్లు.
వాది వకీలు.

తణుకు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో

O. S. No. 132 of 1959.

E. P. No. 287 of 1962.

దిబ్బూరి రత్తమ్మ —డిక్రీహోల్డరు.
శర్వరాజు పరదేశి వగైరాలు —ప్రతివాదులు–జె. డెట్టర్లు.

డిక్రీహోల్డరు చేయించిన ఎడ్వర్టీజిమెంటు:

పశ్చిమ గోదావరిజిల్లా, తణుకు తాలూకా తణుకు సబ్ డివిజనులో చేరిన సూర్యారావుపాలెం గ్రామము తాలూకు ప్రతివాదులు తాలూకు ఈ నెంబరులో కోర్ట అటాచి అయి వేలం కావలసిన స్థిరాస్తి వివరం:-

(1) యీనాం వల్లం R. S. నెం. 34 కు, యకరం 4—64 టు.
(2) డిటో R. S. నెం. 35/2 కు యకరం 0—40 టు.
(3) డిటో R. S. నెం. 172/2 కు, యకరం 1—39 టు.
—కుల్లు:- యకరం 6—43 టు.

భూములున్ను, యిందుల నానావిధ ఫలవృక్షములున్ను సదరాస్తి 30-11-1964 తేదిన పగలు 11 గంటలు లగాయతు వేలము వేయబడునని యిందుమూలముగా తెలియపరచడమైనది.

—పోతాప్రగడ శ్రీరామారావు.
అడ్వకేటు - తణుకు.

శివారెడ్డి పద్యాలు

కాంగ్రెసు కార్యదర్శి

ఆగిపోయె గుండె అలిండ్య కాంగ్రేసు
కుడిభుజమ్ము నేలగూలిపోయె,
రత్నమంటివాడు రాజగోపాలన్న
వొరిగిపోయె అయ్యొ వొకక్షణంలో!

ఎక్కడ నెల్లూరుజిల్లా
ఎక్కడ గుంటూరు మృత్యుశెజయైనావా!
ఎక్కువ కాలము బ్రతుకరు
అక్కజగలవారు చెల్లు అప్పటికప్పే!

డాక్టరు గోపాలరెడ్డి

మాజీ హైకమేండు మంత్రి గోపాలయ్య
తాను యిండియాలో గొనరైతె,
రాయబారిగెళ్తె, రమ్మంటె పియ్యేగ
నేసుపోత పద్దు నేర్చుకుంట!

పాటలల్లుతాడు, పద్యాలువ్రాస్తాడు,
రాజ్యమేలుతాడు రసికమూర్తి
మేటియన్నిటిల్లో మేల్బంతి బెజవాడ
ఆంధ్రులోనలేడు అంతటోడు!

పొన్నలూరు (విడవలూరు)

పత్రికల్లో న్యూసుపడ్డాక విన్నాను
విడవలూరు రెడ్డి వితరణమ్ము,
పొన్నలూరు యూవి, పాయ్యానుచిత్తయ్య
రెండులక్షలంట గుండెబిగె!

ఊరూర కళాశాలలు,
దారిపొడుగు వైద్యశాల్లు ధర్మసత్రముల్
కోరిన గ్రంథాలయములు
సారమున్నవారు కన్ను నగముదెరిస్తే

నెహ్రూ ఎగ్జిబిషణ

అమరజీవి నెహ్రూ అతియ్య తాలూకు
చిత్రపటము లెన్నో సేకరించి
ఎగ్జిబిషనుబెడితె ఎక్కడెక్కడివాళ్లో
వందులేదు వ్రాయ సాధ్యపడదు!

చిన్నవయసు పేరు, శ్రీరాములన్నారు
అపరిచయుడు నాకు
నిర్వహించెదన్ని నెల్లూరుపట్నంలో
వెళ్లిచూచిపచ్చ వెంకట్బాయ్యి

పాతపేన

అత్తగారునాకు అభిమానరూపంలో
పారితోషికంగ పాతపేన
యిచ్చిపంపినారు యింకుపడ్తిన్నుంది!
అంకమ్మదిపిసికి బాగామెత్తు!

రేడియో హరికథ

అంబరీషుగాథ హరికథాటీకలో
ఆడమనిపియువరా రేడియోలో
పందపోయిలు తెలిసి విందుగావించింది
గంటసేపునాకు వంటబట్ట!

షడ్రసోపేతోల్లి శృంగారరసమంటె
మొదటినుండినాకు మోజు అతి
భక్తి అవసరమ్ము భూమిలోప్రజకెల్ల
శక్తి లేకపోతె బాధలేదు

లోకవృత్తం

(3 వ పేజీ తరువాయి)

పొందిన పరిణతి (?) ని వర్ణించడంకంటె మౌనం శ్రేష్టం.

నియంతృత్వంలో నలిగిన తరువాత, అధికారాన్ని వారు స్వల్పంగా కనువిప్పు కాగలదు.

• • •

చైనా–రష్యాలకిక నైనా రాజీ కుదురుతుందా? తమ తమ ప్రతిష్టలు పోకుండా సమాధానమార్గం వదిలితే బాగుండునన్న ఉభయపక్షాలు తాపత్రయ పడుతున్నవి. చైనాకు రష్యా అందించవలసిన సాయం కూడా దర్శుకు వచ్చిందట.

ఇదే సమయంలో, వియత్నాం రంగాన జోక్యం మానుకోవలసిందని అమెరికా ఎర్ర చైనాకు నోటీసిచ్చింది.

జెనావలో, శాంతిదర్శుల వ్యయనంబంమైన బాకీల విషయమై తమ ధోరణి మారేదిలేదని పైకి రష్యా నాయకులు ప్రకటిస్తున్నా, జెనావలోని అమెరికా–రష్యా ప్రతినిధులు కలిసి బాకీల వసూళ్ళ విషయమై ఒక పరిష్కారమార్గాన్ని అన్వేషిస్తున్నారని తెలుస్తున్నది.

పై అంశాలన్నిటి పర్యవసానం ప్రపంచ భవిష్యత్తును దిద్దబోతుంది. రష్యాతో చైనా రాజీపడితే, అమెరికామీద కాఠ్యతారహితంగా ఎగురకు సాగదు. ఇండియాతో వైరం మానకతప్పదు. ఇవి రెండు ఎర్ర చైనాకు వద్ది వెలగకాయలు. అది మింగుతుందా పీకిని? విధిలేమంటే ఏం చేస్తుంది? అంతమాత్రాన మనకు కమ్యూనిజం అనే దానివల్ల అపకారం దాటిందని భావించరాదు. మనం ఎల్లప్పటికి జాగరూకులమై వుండి, కమ్యూనిస్టేతర వంతాలో పురోగమిస్తూ వుండవలెను. అప్పుడే మనం కమ్యూనిస్టేతర రాజ్యాలనుంది ఆదరణను పొందగలము. గుడ్డిగా ఎవరికి లొంగినా, మనకు గౌరవం దక్కదు. సహాయం అనలేరాదు. మన స్వతంత్రపంథా ఇద్దరిని తగినంత దూరానవుంచుతూ, అవసరమైనంత సామీప్యాన్ని లభ్యంచేస్తుంది.

రాజకీయములలో తంత్రనీతియేగాని, విశ్వాసమార్గం ఇంకా అలవడలేదు. చైనా మనకాపాఠం నేర్పింది.

వియత్నాం రంగాన, ఫ్రెంచినియంత పలుకుబడిని ఉపయోగించుకుని, పొలిటికల్ సెటిల్మెంట్ చేసుకుని, తమ మిలిటరీని ఉపసంహరించుకునే ఉద్దేశ్యాన్ని వెలిబుచ్చి, ఆ దిశలో ప్రయాణించదలచితే, అమెరికా చైనాకు జారీచేసిన నోటీసుకు ఫలితం వుంటుంది.

బాకీ ఎగవేసే ధోరణిని అగ్రరాజ్యమైన రష్యా ఏ విధంగానూ ప్రోత్సహించడం భావ్యంకాదు. ఇకమీద, శాంతిదర్శులకు చందాలిచ్చే రాజ్యాల అభిప్రాయాలను ముందుగా తెలుసుకునేపద్ధతిని ప్రవేశపెట్టడానికి అమెరికా ఇష్టపడింది గనక రష్యా రాజీపడడానికి వీలైనది. ఈ వీలును రష్యా కొత్త నాయకులు సద్వినియోగం చేసుకుంటారో లేదో చూడవలసియున్నది.

• • •

మలేషియా రక్షణ సన్నాహాలకు కెనడా, అమెరికా సాయపడుతున్నవి. ఆ రెండుదేశాల మిలిటరీ వర్గాలు రెండు మలేషియా వచ్చి, చర్చలుజరిపి, వెళ్తున్నవి.

ఇది ఇండొనీషియా మలేషియాకు చేసినసేవ. ఈ మూలంగా కార్యసాధన కూడా తనకు జరుగుతున్నది. లోలోన తాను ద్వేషించే ఎర్రచైనా (! నమ్మరా, ఈమాట? రాజకీయమన్నాక వుంటుంది. ఊహాగానంకంటె వాస్తవమే విచిత్రమైనది కాదా?) దాటికి విరుగుడుగా తన ప్రాంతంలో అమెరికన్ నౌకా, సైనిక దళాలు దిగివుంటవి. అందువలన ఎర్రచైనా ఎన్నటికీ పూర్తిగా ఇండొనీషియాను కబళించలేదు!

• • •

ఆ పేరును పక్కెట్టితో తెలుగు పత్రికలలో ఉచ్చరించినట్లే మనంపల్కితే జాన్–పాల్ సార్త్ర అవుతుంది. ఇతడొక వింతమానిసి. ఈయనకు వరిపోల్చదగిన సాధ్వి ఒక్కతె వున్నది: ఆచార్య వినోబా భావే నాయకం. మనదేశంలో యిప్పుడు పద్మభూషణ, విభూషణ, శ్రీలను బిరుదులతో, తదితరమైనవాటితో జాతీయ, సాంఘిక, వైజ్ఞానిక రంగమార్గాండులై వెలసిన సేవకులను, సేవికలను సన్మానించడం ఒక ఆచారమైనది. ఇట్టి ప్రభుత్వ సత్కారాన్ని నవినయంగా ఆతొతాయి నిరాకరించింది. లోగడ, ఆంగ్లసీమలో, జార్జిబెర్నార్డ్షా అనే సుప్రసిద్ధ రచయితకు 'ప్రభువు' బిరుదాన్నిస్తామంటే, ఆయన వద్దన్నాడు. అందుకాయన ఒక రమ్యమైన హేతువును చూపించినాడు. ప్రభువైనవానికి పేరుండదు. ఫలానా పూరికి ప్రభువంటారు. అంతే. అందువల్ల సుందరమైన తన పేరు మాయమైపోతుందిగనక బెర్నార్డ్షా (షేక్స్పియర్ తర్వాత యింతపెద్ద నాటక రచయిత లేడంటారు) ప్రభువుకావడానికి ఒప్పుకోలేదు.

సార్త్ర నిరాకరించిన నోబెల్ బహుమతి (మనదేశంలో రవీంద్రకవివంద్రుడు, చంద్రశేఖర వెంకటరామన్ దీనిని పొందిన వారిలో ముఖ్యులు) మూల్యం, కేవలం అర్థికదృష్ట్యా కొన్నిలక్షల రూపాయలు. ఇంతకుపూర్వం 1945 లో ఫ్రెంచి లీజియన్ అఫ్ ఆనర్ సన్మానాన్ని యిస్తే ఈయన నిరాకరించాడు.

ఇది గర్వమా లేక అవివేకమా లేక సత్యాగ్రహమా? ఏదీకాదు. లోకం తనను గూర్చి ఏమనుకుంటుందన్న గొడవలోకి పోయి, ప్రశాంతమైన తమ పరిస్థితిని సార్త్రవంటివారు ఏకాంతంగానే వుండుకుని ఆనందిస్తారు. గుంపులో వారికి పోయి చేకూరదు.

సార్త్ర రెంటిక్ప్రసిద్ధి జీవనరంగవాదానికి ఈయన మహారథికుడు. డెన్మార్క్ లోని ఒక మహానుభావుడీ సిద్ధాంతాన్ని ప్రథమంలో ప్రతిపాదించాడంటారు కాని సార్త్రయే దానికి జీవం పోశాడు. రెండవది, ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీతో ఈయన సంబంధం. బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీతో విజ్ఞాని జె. బి. యస్. హాల్డేన్ సంబంధంతో దీనిని పోల్చవచ్చును. ఇరువురు ఆ పార్టీల మూలాధారమైన లోకోద్ధారకతత్వం చేత మోహితులై, అందులో తన్మయులై, చివరకు విసుగెత్తి ఈవల బడినారు. అమెరికాలో హొవార్డుఫాస్టు పరిస్థితీ అంతే అయినది.

సార్త్ర జీవన సిద్ధాంతమేమనగా: 'మనిషి స్వేచ్ఛగలవాడు, బాధ్యతగలవాడు; అస్తిత్వం వాస్తవంగనక దానిని గూర్చి మీమాంస అనవసరం. దానిని అనుభవించవలసిందే'. గాంధి మైనస్ గాడ్ (God) గోరా అనట్లుగానే, గోరా మైనస్ కేవలం నాస్తికత్వం సార్త్ర అవుతాడేమో? ద్వితీయ ప్రపంచసంగ్రామంలో ఫ్రాన్స్ పడిన అగచాట్లవలన దుఃఖం అధికమైనది. వ్యక్తికి మనశ్శాంతి కావలసివచ్చింది. ఆసమయంలో సార్త్ర ప్రతిపాదన సాయపడిందంటారు. అదువలన దానికి ప్రఖ్యాతి వచ్చిందట.

క. పార్టీతోకలిసి కృషిచేసినప్పుడు ఈయన శక్తినిగూర్చి లోకం ప్రశంసించింది. ఆసమయంలో ఈయన వైఖరిని సహించలేనివారుకూడా ఆయన దీక్షను కొనియాడినారు. కాని, చివరకు ఆయన గ్రహించిందేమంటే — "రచయితలమైన మేమింకా స్వతంత్రులమేగనక కమ్యూనిజమును కావలాడేవారితో మేము కలియజాలము. రచయితగా నమ్మకంగా కృషిసాగించవలసినవానికి ఫ్రాన్స్లోని స్టాలినిస్టు కమ్యూనిజంతో పొత్తుకుదరదు". ఆయన దృష్టిలో పెంటక్కి బావరు నాలుగు సంస్థలున్నవి – నేషనల్ సోషలిజం, గాలిజమ్, కాథలిక్ మతం, ఫ్రెంచి కమ్యూనిజం.

ఈయన గ్రంథాలు ముఖ్యమైనవి:
1) హేతువాదయుగం 2) ఉపశమనం
3) ఆత్మలో ఇనుము.

ఈయన సతీమణి వ్రాసిన 'రెండవ లింగం' (Second sex) (మహిళా ప్రపంచాన్నిగూర్చిన వర్ణన) అద్భుతంగా వున్నదని సమీక్షలలో నుడివినారు.

కవుల నివాళి

(4 వ పేజీ తరువాయి)

ఇది బాలల దినోత్సవం
ఇది పవిత్ర మహోత్సవం!
నవంబరు
పదునాలుగు
జవహర్లాల్ జన్మదినం!
గతవత్సర మిదేదినం
జయంత్యుత్సవోపేతం
ఈవత్సర మదేదినం
వర్ధంతికదా? చిత్రం!
తీన్మూర్తి భవనంలో
దీపినేడు హసించునా?
భవనోద్యానవనంలో
వికసించిన గులాబీలు
వేనవేల నవ్వులతో
కన్నులతో
వెదకును ఎవ్వరికోసం?
విరిసిన నవగులాబీలు
జవహర్ హాసవిలాసం
గానక
వెలవెలబోవును.
పసిపాపల సమూహములు
అసియాడెడు నగవులతో
అభినందన మతివాదన
మాచరింప వెడలినచో
తీన్మూర్తి సౌధంలో
హసన్ముఖదనుడై
స్వాగత మొనగు మూర్తి కన్పించునె?
కన్పించును
కన్నులున్న కన్పించును
అతడునేడు భౌతికముగ
పరిమితత్వ పరిధిదాటి
భరతదేశ ప్రకృతిలోన
పంచభూతములయందు
విలీనమైయున్నవాడు!
అగణిత జనసామాన్యం
ఏ గభీరవక్తృత్వం
వలచి, తలచి, విని, మథించి,
మధురిమగొని రహించెనో
ఆ గాత్ర గభీరమధుర
గానమింక విన్పించునె?
విన్పించును
వీనులున్న విన్పించును.
బాలలార!
భవ్యులార!
భావిభారతపౌరులార!
ఇది తృతీయ దినోత్సవం
ఇది జవహరు జన్మదినం
భావియుగంబిదే
నవశకకర్తలు మీరే
ఓ బాలలార! భవ్యులార!
మీరు లేతగులాబీలు
మీనవ్వులు భువికి శ్రీలు
నవస్వర్గం నిర్మింపుడు
పతితజనుల
భ్రష్టజనుల
దృగాంచలములందు
వ్యథాకలిత బహోష్ణాశ్రువులను
తుడిచివేయ శ్రమియింపుడు
నవభారత నిర్మాణం
మానవాళికల్యాణం
సాధింపుడు, సాధింపుడు
అతనిఆత్మ హర్షించును
భరతజనని దీవించును.

శ్రద్ధాంజలి

వి. రామమూర్తి ఎం. ఎస్‌సి.

'అమర్ హోగయె నెహరూ!'
అనిన మాటలవిని
అత్యంత దుఃఖము పెల్లుబికెనాలో!
భారతీమతల్లి దాస్యశృంఖలత్రెంప,
బాపూజీపథమునే అనుసరించినావె!
స్వాతంత్ర్యభారత నావకు సరంగువై
పెనుతుఫానులనుండి రక్షించినావె!
శాంతిలేన్నిబతుకు బ్రతుకుకాదనుచు
శాంతికై సమరమును విడువమనిచెబుతు
సకలదేశములకు నీవు సందేశమిచ్చావె!
శాంతిదూతగ నాడు పేరుగన్నావె!
ఇటువైపు చీనీలు, అటువైపు తురకలు
ప్రక్కలో బల్లెమై, పగతురైయుండ
దేశంపు భవిష్యత్తు దేశీయులకెవదలి
దివికెళ్ళితివా నెహరూ!
స్వయంప్రకాశమగు సూర్యుడేగ్రుంగెనని
వాపోవ భారతప్రజల నెటులోదార్తు?
నీ ఆశయములేనేడు కార్యసిద్ధిపొంద,
నీదు నిర్మలమనసే మార్గదర్శముగాగ
దీవించుమామమ్ము దివినుండి జవహర్!
గైకొనుమానేడు నీప్రజల అంజలిని!

చిత్ర జగత్

మా మద్రాసు సినీ విలేఖరి 'శారద'

★ తాపీ చాణక్య ప్రథమ పౌరాణికంలో రుక్మిణిగా అంజలీదేవి
★ హిందీరంగానికి వాసంతి బదలీ
★ ఒకేసారి పి. ఎ. పి. వారి రెండుచిత్రాలు

రుక్మిణిగా అంజలీదేవి

అంజలీదేవి యిటీవల చిత్రాల్లో కనుపించటంలేదు. ఆమె విరమించుకొని, స్వంతచిత్రాల్లోమాత్రమే నటిస్తూ కాలక్షేపం చేయాలనుకున్నది. కాని, ఈమధ్య ఆమె నిర్మించిన హిందీచిత్రం ఆర్థికవిజయాన్ని సాధించలేకపోయేసరికి యిక్కట్లులపాలైంది. ఈపరిశ్రమలో యెవ్వరికీ అపకారాన్ని తలపెట్టని ఆ దంపతులు ఆర్థిక నంక్షోభంలో పడిపోయేసరికి, ప్రారంభించిన తెలుగుచిత్రంకూడా మందగించింది.

ప్రస్తుత ఆర్థిక యిబ్బందులనుంచి ఆమె, ఆమెసంస్థ కోలుకోవాలంటే ఆమె మళ్ళీ నటించకతప్పదు. అందుకే ఆమెపై అభిమానం ఉన్నవారు మళ్ళీ ఆహ్వానిస్తూనే ఉన్నారు. బి. ఎ. సుబ్బారావు 'సక్కుబాయి' చిత్రంలో ఆమె నాగేశ్వరరావు ప్రక్కన నటించవలసివుంది. కాని కారణాంతరాలవల్ల హీరోయిన్ విషయంలో పేచీలు రావటంవల్ల ఆయనా చిత్రనిర్మాణాన్నే విరమించుకున్నారు.

ఆమె చిత్రాలకు పంపిణీదారుడైన సుందరలాల్ నహతా, 'వీరాభిమన్య' చిత్రంలో ఆమెను తీసుకుంటున్నట్లుగా చెప్పారు. కాని తీరా చూచేసరికి వరలక్ష్మి నియమించబడింది! ఇట్లాగే తనవారు అనుకున్న వారంతా ఆమెను అభిమానించటం లేదేమోననిపిస్తుంది.

ఇప్పుడు సురేష్ ప్రొడక్షన్సువారు తీయబోయే 'శ్రీకృష్ణతులాభారం'లో అంజలీదేవిని రుక్మిణిపాత్రకు ఎన్నుకున్నారు. సత్యభామగా జమున, నారదుడుగా కాంతారావు నటిస్తారు. తాపీచాణక్య ప్రప్రథమంగా దర్శకత్వం వహిస్తున్న పౌరాణిక చిత్రం యిదే!

హిందీరంగంలో వాసంతి!

హిందీపరిశ్రమలో చాలామందికి దక్షిణాదివారిపై కన్నుపడింది. వారు అక్కడి తారలతో వేగలేకపోతున్నారు. దక్షిణాదివారు ఉత్తరాదికి ప్రాకటంతో, వాళ్ళకూ కొంచెం రిలీఫ్, వెరైటీ లభిస్తోంది! ఉత్తరాదివారికి వీళ్ళు క్రొత్తముఖాలే కాబట్టి ఆ ప్రేక్షకులకు కొంచెం ఉత్సాహం ఉండొచ్చు. ఆదే చిత్రం మనప్రాంతాల విడుదలైతే, మనతారాలు హిందీచిత్రంలో ఎట్లా నటించారో చూద్దామని ఎగబడవచ్చు. కాబట్టి నిర్మాతకు రెండువిధాలా లాభదాయకం!

అయితే యింతకుముందు భానుమతి, సరోజాదేవి, జమున, అంజలీదేవి, సావిత్రి మొదలైన వారంతా హిందీచిత్రాల్లో నటించినవారేకాని, ఎవరూ కాలునిలద్రొక్కుకొని నిలబడలేకపోయారు. మద్రాసులో డిమాండ్ పెట్టుకొని, బొంబాయికోసం రిస్కు చేయటం దేనికని కొంతమంది భావించకపోలేదు. రాజశ్రీ, హిందీ చిత్రంలో బుక్ అయి షూటింగ్‌కు వెళ్ళినందువల్ల యిక్కడ ఆమెనటిస్తున్న ఒక తెలుగుచిత్ర నిర్మాతకు యిబ్బందికలిగి మరొకరిని నియమించుకున్నారు. ఇలాంటి అవాంతరాలు లేకపోలేదు. కానికి హిందీచిత్రాల్లో అవకాశాలువచ్చినా, తిరస్కరించిన కారణంయిదే కావచ్చు.

ఇప్పుడు - యిక్కడ తెలుగుచిత్రాల్లో నేటికిస్థానాన్ని సంపాదించుకోలేనివాసంతి రవానీఫిలింస్‌వారి 'కృష్ణలీలలు' హిందీ చిత్రంలో రాధపాత్రకు నియమించబడింది. ఆమె అక్కడైనా పేరుప్రఖ్యాతులు తెచ్చుకుని తెలుగువారికి మనకీర్తిని తెస్తుందని ఆశిస్తాను.

పి. ఎ. పి. వారి రెండుచిత్రాలు

ప్రత్యగాత్మ దర్శకత్వాన నాగేశ్వరరావు, సావిత్రి, జగ్గయ్యలతో, యద్దనపూడి సులోచనరాణికథ, మద్దిపట్ల సూరి సంభాషణలతో తెరకెక్కించబడుతోంది. ఈ చిత్రం డిసెంబరు నెలలో హైదరాబాద్‌లో సెట్‌మీదకు వెళ్తుంది.

ఇప్పటివరకు ప్రత్యగాత్మదగ్గర అసోసియేట్‌గా వుంటున్న తాతినేని రామారావు దర్శకత్వాన నాగేశ్వరరావు, కృష్ణకుమారిలతో మరొకచిత్రం జనవరినెలలో ప్రారంభించబడుతుంది.

మొదటి చిత్రంలో నంధ్యకూతురు, 'కానిస్టేబుల్ కూతురు' చిత్రంలో డ్యాన్సు చేసిన జయలలిత పేరలో ప్రసరింపబడుతోంది... పరిచయం చేయబడుతోంది!

హైదరాబాదు చిత్ర సమాచార్

'ఇస్కో'

"అంతస్తులు"

సారథీ స్టూడియోస్‌లో గతనెల 23 వ తేది కొత్త తెలుగుచిత్రం "అంతస్తులు" నిర్మాణం ప్రారంభమైనది. నాగేశ్వరరావు, కృష్ణకుమారి ముహూర్తం షూటింగ్‌లో పాల్గొన్నారు. శ్రీ గోగినేని వెంకటేశ్వరరావు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. జెమిని గణేశన్ క్లాప్‌కొట్టారు. శ్రీమతి సావిత్రి తన కుమార్తె విజయచాముండేశ్వరితో హాజరయింది. భానుమతి నాయికగా నటిస్తున్న యీ చిత్రంలో జగ్గయ్య, రేలంగి, గుమ్మడి, బి. వరలక్ష్మి తదితరులు నటిస్తున్నారు. రచయిత ఆచార్య ఆత్రేయ. సంగీతం మహాదేవన్, దర్శకత్వం మధుసూదనరావు.

గతనెలలో 30 తేది వరకు షూటింగు జరిగింది. ఈ నెల 11 వ తేది నుండి షూటింగ్ ఒక పదిరోజులు జరుగగలదని, 11 వ తేది గుమ్మడి, బి. వరలక్ష్మి షూటింగ్‌లో పాల్గొనగలరని యీనెల 10 వ తేది సారథీస్టూడియోకెళ్ళిన మీ విలేఖరితో నిర్మాత శ్రీ రాజేంద్రప్రసాద్ చెప్పారు.

సావిత్రికి హైదరాబాదు వాతావరణం నచ్చింది!

సినీతార సావిత్రి సకుటుంబముగా హైదరాబాదుకు వచ్చి నాలుగైదురోజులుండినది. "హైదరాబాదు వాతావరణం మీకు నచ్చినదా?" యని అడుగగా "చాలా బాగున్నదండి!" అన్నారు. శ్రీ జెమిని కూడా కులాసాగా ఆంధ్రరాజధానిలో నాల్గురోజులు గడిపారు.

సొహరబ్ మోడి స్టూడియో

ప్రముఖ బొంబాయి చలనచిత్ర దర్శకుడు, నిర్మాత, స్టూడియో అధిపతి, నటుడు అయిన సొహరబ్ మోడి గత మాసం హైదరాబాదుకొచ్చారు. ఆంధ్రప్రభుత్వం యిచ్చే సౌకర్యాలను తెలుసుకున్నారు. స్టూడియో పరికరాల సేకరణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంపూర్ణ సహకారమిస్తే ఒక చక్కటి స్టూడియోను నిర్మించగలనంటున్నారు శ్రీ సొహరబ్ మోడి. హైదరాబాదుకు ఇది నాల్గవస్టూడియోకాగలదు.

ప్రశ్నోత్తరావళి

మహబూబ్ బాషా — వాకాడు

ప్ర: చిత్రాలలో వర్షాలులేక, నీళ్ళదొరక్క పశువులు, మనుషులు చనిపోవునట్లు చూపించేబదులు పశువులకు గడ్డిలేక, మనుషులకు అన్నంలేక చనిపోవునట్లు చిత్రిస్తే బాగుండదా?

జ: సెన్సారువారు పూరుకోవద్దూ!

రహింతుల్లా — సూళ్ళూరుపేట

ప్ర: 'తోబుట్టువులు'లో హీరో యెవరు?

జ: కాంతారావు.

వి. రాము — ఉలవపాడు

ప్ర: కొందరికి రామారావు నటించేచిత్రాలు, మరికొందరికి నాగేశ్వరరావు నటించే చిత్రాలు నచ్చుతాయి. ఎందువల్ల?

జ: కొంతమందికి వంకాయకూరం టేయిష్టం, మరికొంతమందికి బెండకాయకూరంటే ప్రీతి. ఎందువల్ల?

జె. శ్రీధర్ — వెంకటగిరి

ప్ర: 'నవగ్రహపూజామహిమ'లో రావణాసురుడుగా నటించినది రామారావేనా?

జ: ఆ చిత్రంలో రామారావు యే వేషమూ వేయలేదు.

ఖాదర్ వలిబాషా — వెంకటగిరి

ప్ర: 'మహామంత్రి తిమ్మరుసు'లో నటించినవాలుడు మాస్టర్ బాబు అని నేను, కాదని నా మిత్రుడు- ఎవరిది నిజం?

జ: మీమాటే కరెక్టు.

రంగారావు — నందిగామ

ప్ర: 'రాముడు - భీముడు'లో రాజనాల శాంతకుమారిని కొట్టినప్పుడు చెంపల మీద కన్పించనిగురుతులు, ఆమె కోలుకున్నతర్వాత కన్పిస్తవి. ఇది దర్శకుని పొరపాటంటే ఒప్పుకుంటారా?

జ: ఎందుకు అంగీకరించను!

వి. వి. సుబ్బారావు — కనిగిరి

ప్ర: రామారావు, బి. సరోజాదేవి ఏ చిత్రంలోనైనా నటించారా?

జ: ఎందుకు నటించలేదు! అసలు సరోజాదేవికి తెలుగుచిత్రాల్లో తొలిఅవకాశాన్నిచ్చింది రామారావే! 'పాండురంగ మహాత్మ్యం', 'ఇంటికిదీపం ఇల్లాలే', 'దాగుడుమూతలు' చిత్రాల్లో యిద్దరూ నటించలేదా!

> **ప్రశ్నలను**
> ఈ క్రింది చిరునామాకే పంపాలి.
> "శారద"
> 69 లేక్‌వ్యూరోడ్, మాంబలం,
> మద్రాసు—33.

వి. వి. సుబ్బారావు — గార్లపేట

ప్ర: 'రాజనందిని'లో హీరో యెవరు?

జ: ఎన్. టి. ఆర్.

కె. ప్రసాదరావు — కోగిలి

ప్ర: జగ్గయ్య యేదైనా పౌరాణికచిత్రంలో నటించారా?

జ: 'శ్రీకృష్ణగారడి' అనేచిత్రంలో జగ్గయ్య అర్జునుడువేషం వేశారు.

పి. సి. కోటయ్య — కావలి

ప్ర: సినీనటుడు రమణారెడ్డిగారి సోదరుడైన టి. వి. రెడ్డి యే చిత్రంలోనైనా నటించిగాని, దర్శకత్వంవహించిగాని వున్నాడా?

జ: కొన్నాళ్ళు అసిస్టెంట్‌డైరెక్టర్‌గా పనిచేశారు. ఇప్పుడెక్కడెక్కడా కనుపించటంలేదే!

టి. బాపయ్య — కందుకూరు

ప్ర: రమణమూర్తి పౌరాణిక చిత్రాల్లో నటించలేదేమి?

జ: ఎవరూ ఆ అవకాశాన్నివ్వలేదు.

చంద్రయ్య — జలదంకి

ప్ర: మంచిమనసులు'లో "ఓహో ఓహో పావురమా" పాట పాడిందెవరు?

జ: ఎల్. ఆర్. ఈశ్వరి.

దేవస్థానము పనులకు టెండరు నోటీసు

★ ★ ★ ★

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా:-

సూళ్ళూరుపేటలో వేంచేసియుండు శ్రీ చంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానమునకు యీ క్రింది చూపబడిన పనులకు టెండర్లు కోరబడుచున్నవి.

పనులవివరం	ఎస్టిమేషను	శాంక్షను
(1) దేవస్థానమునకు అర్జంటురిపేర్లు	రు. 3800/- లు.	రు. 3434/- లు.
(2) కళ్యాణమండపము ఇంప్రూమెంటు	రు. 1850/- లు.	రు. 1672/- లు.
(3) Kattam Janam Iron Frame	రు. 2400/- లు.	రు. 2169/- లు.

యీ పనులు నెల్లూరు దేవస్థానముల అసిస్టెంటు కమీషనరువారిచే శాంక్షను కాబడి యున్నవి. సదరు దేవస్థానము పనులు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సీల్డు టెండరు సూళ్ళూరుపేట దేవస్థానము ఆఫీసులో దాఖలు చేయవలెను. ప్రతి ఒక్కపనికి డిపాజిట్టు రూ. 200/- లు చెల్లించి, రసీదు టెండరుతో జతపరచి 30-11-1964 తేది లోపల దేవస్థానము ఆఫీసులో దాఖలు చేయవలెను. వివరములు - దేవస్థానము ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

—మాకాని పెంచలయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు — సూళ్ళూరుపేట.

ప్రకటన

కొత్తవంగల్లు గ్రామవాసి, నా మేనమామ మురహరిశెట్టి కృష్ణయ్యను 25 సంవత్సరముల క్రిందట వివాహమాడినాను. మాకు సంతానములేదు. నా భర్త చాలాకాలముగా అప్పుడప్పుడు మతిస్థిమితములేక చంచల చపలచిత్తుడై యుంటూ, నన్ను పలువిధములుగా బాధించుచూ, అనేకమార్లు వెళ్ళగొట్టుచూ, మనసు కుదుటపడినప్పుడు నన్ను తిరిగి రప్పించుకొనుచు వుంటూయున్నాడు. నాభర్త పినతల్లి సోదరుడు వరసయ్య నన్ను లోపరచుకొనుటకు యత్నించి విఫలుడై, అస్థిరచిత్తుడైన నా భర్తను లోబరచుకొని నా యొక్క హక్కులను భంగపరచుటకున్నూ, ఆస్తిని కాజేయుటకున్నూ నా భర్తచేత ఆస్తి పరాధీనములు చేయుటకు పత్రములు సృష్టించుటయు వగైరా చేయుటకు ప్రయత్నించుచున్నట్లు తెలియుచున్నది. నాభర్త తమ్ముని ప్రోత్సాహముతో వారమురోజులనాడు నన్నుకొట్టి షుమారు రూ. 3000/- లు విలువగల నా నగలను బలవంతముగా తీసికొని వెళ్ళగొట్టినాడు. నా భర్త గవర్నమెంటువారికి అచ్చవలసిన లోనుబాకీతప్ప ఇతర బాకీలు లేవు. రావలసిన బాకీలున్నవి - షుమారు ఆరుయకరముల మాగాణిన్నీ, రూ. 5000 విలువచేయు చరాస్తులుయున్నవి. నా భర్త చేయు ఆస్తుల పరాధీనములున్నూ, సృష్టిపత్రములు యేవత్తున్నా చెల్లనేరవనిన్నీ, నన్ను బద్ధగించవనిన్నీ యిందుమూలకముగా బహిరంగముగా తెలియజేయడమైనది.

మురహరిశెట్టి సుబ్బమ్మ.
17-11-1964.

నంద్యాల డి॥ ము॥ కోర్టులో

O. S. 26 of 62. E. P. 88 of 64.

యం. అబ్దుల్ హఫీజువగైరా —వాదులు.
అబ్దుల్ సత్తారు ఆర్టీ వగైరాలు
... —ప్రతివాదులు.

వేలంనోటీసు:- పై నెంబరులోని వాద్ల డిక్రిమొత్తము రాబట్టుకొనుటకు షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టువారు 2-12-64 తేదిన యేలము పాడించెదరు.

— షెడ్యూలు —

నంద్యాల గ్రామములోని 3-వ వార్డు వాది ఆస్తి సర్వే నెం. 1911/2 కు పైకి యు 0-06 టు॥ [తూ] చింతల పాపన్న పరిమడి [ప] రోడ్డు [ఉ] మోదీఖాశా యిల్లు [ద] వతంగె యీశ్వరరావుయిల్లు. యీలోనైన H. నెం. 1-A-2/2 కు గల బయలుస్థలము.

— తొగర్శెటి పద్మనాభశాస్త్రి, వాది అడ్వకేటు.

నెర్వొటాల్

నరముల బలహీనత - - రక్తపుపోటుకు

బంగారము, మంచిముత్యములు మొదలగు విలువగల భస్మసంపుటితో తయారుచేయబడినది. ఎట్టి నరముల బలహీనతనైనను పోగొట్టి, దక్కని దేహదారుఢ్య మొసగును. నిద్రలేమి, నిస్సత్తువ, కళ్ళుతిరుగుట, తలతిరుగుట, సొలుమానిక, కాళ్ళు, చేతులు మంటలు, తిమ్మిరులు, చెవిలో హోరు, వయసు తగ్గుట, గుండెదడ, ధాతునష్టము మొదలగువాని నన్నిటిని నిర్మూలించి, మంచికాంతిని, మహోల్లాసమును కలిగించుటలో దీనికి మించిన ఔషధము మరొకటి లేదు.

8 ఔ॥ సీసా 5-75 న. పై.

ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ

బ్రాంచీలు : రాజమండ్రి - నెల్లూరు. రాజమండ్రి - గుంటూరు. బజారు వీధి - వాయుపేట.

ప్రింటింగ్ మిషన్ అమ్మబడును

జపాన్ మేక్, సింగిల్ డెమ్మీ, డబుల్ కాన్, ప్రింటింగు మిషన్, సెకండ్‌హాండ్, మంచి అర్డరులో నున్నది. అమ్మబడును.

— మేనేజర్. జమీన్ రైతు.

శూలహరిణి



పరిణామ శూలల కు (శేక) కడుపు నొప్పులకు.

వ్యాధిలక్షణము:- గర్భ గోళములో ను; వెన్నెముక యందును భరింప రాని నొప్పి - గుండెభాగములో మంట, పేగులులాగుట, కడుపు ఉబ్బరము, పులి తేపులు, వెక్కిళ్ళు, వాంతులు, మలబద్ధకం, ఈ లక్షణములు ఉండును. ఏ వ్యాధి ఎన్ని సంవత్సరాలనుండి వున్ననూ, ఎంత సోదా వుప్పు సేవించివున్ననూ బాగుఅగును. అప శేషను అవసరంలేదు. 15 రోజుల ఔషధం రు. 20/-. రు. 5/- అడ్వాన్సు పంపాలె.

పి. సుబ్రహ్మణ్యం.

అనుభవ వైద్యశాల,

ఫోన్ : 71. నెల్లూరు-2.

కావలి డి॥ ము॥ కోర్టులో

E. P. 51 of 64. Sos. 134 of 60.

తేళ్ళ చినమాలకొండయ్య —వాది.

(1) నోటి అబెమ్మవగైరా —ప్రతివాదులు.

యీ క్రింద వుదహరించిన షెడ్యూలు దాఖలా ప్రతివాదుల స్వాధీనములోని లేటు నోటి సుబ్బారెడ్డి జాలాకు స్థిరాస్తిని వాది యీలముకు తెచ్చినందున సదరు వేలము 7-12-64 తేదిన హైకోర్టువద్ద బహిరంగ ముగా యీలము జరుపబడును.

— షెడ్యూలు —

(1) నె. 108 రు పట్టా దాఖలా తోట సర్వే నె. 184/13 రు యి 0-80 ట్లు శిస్తు రూ. 1-55 పైసలు భూమికి హద్దులు:- [తూ] కాల్వ కొంతవరకు, బావిదారి [ద] అరిశల అంకిరెడ్డితోట [ప] బాట [వు] అరి కల కొండా రెడ్డి వగైరాల భూమి. యీ హద్దులలోని యి 0-80 సెంట్లు.

— సర్కారుపాట రూ. 1000/- లు.

(2) నె. 108 రు పట్టా దాఖలా తోట సర్వే నె. 184/16 రు యి 0-53 ట్లు శిస్తు రూ. 1-03 పైసలు భూమికి హద్దులు:- [తూ] కందంరెడ్డి పెద్దరెడ్డిభూమి [ద] వాగు [ప] బాట [వు] అరికల అంకిరెడ్డి భూమి. యీ హద్దులలోని యి 0-53 సెంట్లు. పై 1, 2 నెంబర్లు అయిటములకు పారుదల అయ్యే సిక్కిరెంటుమిషన్‌లో 10-వభాగం హక్కున్నూ. స. పాట రు. 800/- లు.

(3) నె. 106 రు పట్టా దాఖలా మెట్ట సర్వే నె. 127/3 రు, యి 0-54 ట్లు శిస్తు రూ. 0-40 పైసలు గల భూమికి హద్దులు:- [తూ] నోటి వెంకటసుబ్బారెడ్డి భూమి [ద-ప] నోటి భగవంతురెడ్డిభూమి [వు] నోటి కొండారెడ్డిభూమి. యీ హద్దులలోని యి 0-54 ట్లు .స. పాట రూ. 200/- లు.

—గి. రామకృష్ణరాజు—అడ్వొకేటు.

పసిరికలు -

- కామెర్లు

భయపడపనిలేదు

•

డాక్టరు సి. రామయ్యంగారు.

రంగనాయకులపేట—నెల్లూరు

తోచడంలేదు అనేది ఒక విచిత్రమైన వ్యాధి!

తోచడంలేదు...

అని విచారించడంకన్నా, ఏమి చేస్తే తోస్తుందో తెలిసికోవాలి!

పిల్లలను స్కూలుకుపంపి మిగతా కొన్ని యింటిపనులు పూర్తిచేసుకొని లతగారి వారిజ పూర్తిచేయాలని పుస్తకం చేతికితీసు కొన్నాను. మా సరోజ రిక్షాదిగి లోనికి వచ్చినది. నా చిన్ననాటి స్నేహితురాలు, విద్యావతి, గృహిణి. నాచేతిలోని పుస్తకం చూస్తూనే తీరికగా నిన్ను డిస్టర్బుచేయటం లేదుగా? నీవేమో మా ఇంట్లకురావు కాని నాకేమో తోచడంలేదుకనుక నిన్ను వెతు క్కుంటూ వచ్చానన్నది.

ఆమెకు ఇద్దరుపిల్లలున్నారు. ఆమెభర్త ఆఫీసరు. పిల్లలు, భర్త ఉదయం 10 గంట లకు స్కూలుకు ఆఫీసుకు వెళ్లితే సాయం కాలం 4 గం॥ లకు కాని రారు. వారు వెళ్లగానే ఆవిడ తోచడంలేదంటూ స్నేహి తులు మొదలైన వాళ్లిళ్లకెళ్లి కబుర్లతో కాలాన్ని సద్వినియోగంచేస్తుంది! నేను ఆవిడ కలిసి సాయంకాలం 3 గంటల వరకూ ఏవో సినిమాలు, రేడియో వనితా వాణి, కామన్ ఫ్రెండ్సు, పెమినిస్టుల్పుమీద సవ్వుకుంటూ సరదాగాకబుర్లు చెప్పుకు న్నాం. కాని నా మనస్సేమో వారిజమీదే

పోయిగా మరచిపోతాం. అందరికీతెలుసు మనస్సే జీవితాన్ని శాసిస్తోందని. కాని దాని పోషణకు శ్రద్ధచూపించం. మంచి పరిశుభ్రమైన నీరు, నిర్మలమైన గాలి, పుష్టికరమైన ఆహారం అందరికీ వాంఛనీ యం. నేటికాల దృక్పథంలోనూ జీవన గమ్యంలోనూ మానవుని దృష్టి ఇదే. కాకుంటే కాలానుగుణంగా ఆచార వ్యవ హారాలు, ఆధునిక సౌకర్యాలు ఈనాడు మారాయి. అనాటి ప్రజలు మతానికి ప్రాముఖ్యతయిస్తే ఈనాడు మేధాశక్తికి పోటీపడుతున్నారు.

స్త్రీ, పురుషులు తమమనస్సును చైతన్య వంతంగావుంచుకొనుటకు ప్రయత్నించాలి. స్వంతపనులను ఉత్సాహంగా చేసుకో లేని (సోమరితనం) బలహీనతను ఈ చైతన్యశక్తి పారద్రోలుతుంది. పోతే స్త్రీలు అనగా నా స్నేహితురాలివంటివాళ్లు కొంద రుంటారు. వారిని మార్చలేం. చదువు కోమంటే వారికి నచ్చినపుస్తకాలు దొరక లేదంటారు. ఈనాటి రచనలమీద దండ యాత్ర సాగిస్తుంది. అల్లికలు, కుట్లు

శ్రీమతి రేబాల దమయంతీదేవి

వుండినది. ఆవిడ వెళుతూవెళుతూ ఓ చెణుకు విసరింది. నీకు చేతినిండాపని వుంది, పెంచక్కగా ప్రొద్దుపోతుంది. ఏదో ఒక వ్యాపకం చక్కగా కల్పించుకొని చేస్తావు. నాకుతోచదు ఏంచేసేది? అని అంది.

ఈమాటవినటం ఇది నూరో పర్యా యమో ఏమో కనుక విని వూరుకొన్నాను. లేకుంటే తోచేందుకు ఒక చక్కని జాబితా తయారుచేసి చేతికిచ్చేదాన్ని!

అసలు తోచకపోవడం అనేది ఒక విచిత్రమైనవ్యాధి. చిన్నప్పటినుండి తల్లి తండ్రులు అతి గారాబంగా పెంచడంతో సోమరితనం అలవడుతుంది. చదువుకొనే పిల్లలకి ఈ పనులన్నీ ఎందుకు? వాళ్ళు నౌకర్లను, వంటవాళ్లనూ పెట్టుకొని చేయించుకుంటారు అని అంటారు తల్లులు. ఈ తల్లులు పిల్లలను నిష్కారణంగా చెడ గొడుతున్నారు. చదువుకొన్నంతమాత్రాన ఇంటిపనులు అలక్ష్యం చేయాలా? ఎప్పు డైతే ఇది తక్కువ ఎక్కువ అని అనుకుం టామో అప్పుడే కృత్రిమవిలువలు ప్రారంభ మౌతవి. మనఇల్లు అన్నతర్వాత అన్ని పనులూ మనవే. అందులో హెచ్చుతగ్గులు లేవు. నౌకర్లను పెట్టుకొన్నా, పనులు తానే చేసినా, చేయించినా; వంటవారిని పెట్టుకొన్నా, వంటతానేచేసినా, చేయించి పెట్టినా, బాధ్యత అనగా గృహనిర్వహణ, స్త్రీది. మన బాధ్యతలను అనగా మన పనులను మనం ప్రేమించి సక్రమముగా చేయను ప్రయత్నించాలి. పనికి దొంగలు కారాదు. సోమరితనంగాని మత్తుగా నిద్ర పోవాలనిగాని లేక కబుర్లతో గాలిపోగు చేసుకోవాలనికాని కూడ రాదు. కాని చాలా మంది చేసేపని ఇది. దీనివల్ల మనస్సు పెరుగకపోవడం మాట అటుంచి మొద్దుబారిపోతుంది.

భోజనం, టిఫిన్లు, కాఫీలు, మరచి అందంకొరకు ఆరోగ్యంకొరకు మహాశ్రమ పడుతాం. చక్కగా అందాన్ని పొందాలని దేహానికిచ్చే శ్రద్ధ, అనగా పోషణ, మనస్సు విషయానికి వచ్చేవరకూ

నేర్చుకోమంటే, అ పింటో విసుగేస్తుంది, తలనొప్పి, అసలు డబ్బుపెడితే యింతో చక్కగా కుట్టినవి కొనుక్కోవచ్చు అం టుంది. సంగీతం నేర్చుకోమంటే నాపాట వినను గాడిదలురావాలి అంటుంది. అవిడ గారి అద్భుతమైన చేతివ్రాతచూచి చిత్ర లేఖనం నేర్చుకో అనే సాహసం చేయలేక పోయినాను. వంటచేసేరకం అసలేకాదు. వీరికి ఏం చెబుతాం? తోచడంలేదంటూ తిరుగవలసినదే!

ఇంకొందరుస్త్రీలున్నారు- మధ్యాహ్నం కాగానే చీట్లపేకో, చదరంగమో ఆడాలి. దానికొరకు ఇతరుల ఇండ్లకువెళ్లడమో లేక ఇరుగుపొరుగులను ప్రతిదినలాడి పిలు చుకొచ్చుకొని ఆటలాడటమో సాగిస్తారు. ఇకవీరికి గంటతెలియదు. పిల్లలు స్కూలు నుండివచ్చి పిలువులు ప్రారంభించేవరకూ లేవరు. లేవరావటానికి ఆదినమే ప్రామిస్ తీసుకోవటం, కాఫీ, టిఫిన్లుపెట్టి రాబట్టు కోను ప్రయత్నిస్తూంటారు. తోచడంలేదు కనుక ఇదంతా ఓ కాలక్షేపం!

లలితకళలు స్త్రీల సొమ్ము అంటారు. ఈ తోచడంలేదు అనే సోమరితనం వెళ్ల గొట్టడానికి వాడిన అద్భుతమైన దివ్యౌ షధమే. సంగీతం, చిత్రలేఖనం, కవిత్వం ఈ మూడింటిలో స్త్రీలుకూడా రాణించ గలరు. ఇవి స్త్రీకి సహజా భరణాలవలె రాణిస్తాయి. వీటిలో ఆత్మానందంవుంది. ప్రతి చిన్నజీవితంలోనూ పరిపూర్ణతవుంది. దాన్ని అన్వేషించాలి. తోచడంలేదు అని విచారించేకన్నా ఏదిచేస్తే తోస్తుందో తెలు సుకోవాలి. వినోదంలోనే మనస్సునుంచ లేము. అదీ కొన్నాళ్లకు విసుగేస్తుంది. కనుక దానితోకూడా విజ్ఞానం కూడా జోడిస్తే మనస్సు జ్ఞానంపెరుగుతుంది. అప్పుడే శాంతి సౌఖ్యాలు.

అల్లిక, చేతిపనులు, ఎంబ్రాయిడరీ, కత్తిరింపులు, మిషన్‌కుట్టడం, తోటపని, గ్రంథపఠనం, వ్రాతకంపంటలు చేయడం వీటిలో యువరికిష్టమైనవి వారు నేర్చుకొని ప్రావీణ్యం సంపాదించను ప్రయత్నిస్తే తోచడంలేదు అనేమాట అమడదూరంపారి

పోతుంది. కృషి ముఖ్యం. దాంతో సౌభా గ్యం, ఆత్మానందం, తృప్తికలిగి జీవితానికి క్రొత్త వెలుగు, సంతోషం కలుగుతుంది.

వారం......వారం

(3 వ పేజీ తరువాయి)

ఇంకా వినండి: 'ఆ దేశాలలో (కమ్యూ నిస్టు సీమలలో –దే. ప్రి.) జరిగేవాటి నన్నింటినీ ప్రచారంచేయడం, సమర్థిం చడంఅనేది పాతధోరణి; మనకే సంతృప్తి కల్గించనివిషయం; (క్రింది గీత పెట్టింది దే. ప్రి.) ఎవ్వరైనా అనుకోనిఘటన సంభవించితే ఆశ్చర్యాన్ని, నిరాశావాదాన్ని పెంపొందించుతుంది. సోషలిస్టు శిబిరం (తమ శిబిరానికి కమ్యూనిస్టులుచేసుకున్న నామకరణం –దే. ప్రి.) లోనే భేదాలకు తావికవునాదివుందని గమనించాలి. సోష లిస్టుదేశాలకు అప్పుడప్పుడు ప్రతినిధివర్గా లను పంపాలి. సోవియట్‌రష్యాపార్టీతో నహా, ఇతర పాలకవర్గపార్టీలతో ద్విపక్ష సంభాషణలు జరపాలి (క్రిందిగీత దే. ప్రి. పెట్టినది.)'

ఇంకా వినండి: 'సోషలిస్టుదేశాలలో చాలావాటిలో యింకా పూర్తిగా పరిష్క రింపబడవలసిన ప్రధాన సమస్యలలో (క్రిందిగీతలు దే. ప్రి. పెట్టినది) ఒకటి రాజకీయ ప్రజాస్వామ్యం. శ్రామికవర్గ నాయకత్వానికే ప్రత్యేకంగా బాధ్యతఅని యిదివరలో భావించబడిన కర్తవ్యాలను కొన్నిదేశాలలో యిప్పుడు పూర్తిచేస్తున్న విప్లవప్రజాతంత్రవాదుల పాత్రనుగురించి కొంత ఆలోచించాలి.' (చూడువిశాలాంధ్ర ఆదివారం తే 8-11-64 పత్రిక చర్చా వేదిక).

ఈ మోహిత్ సేన్ మాటలువింటే, క్రమేపీ కమ్యూనిజం సోషలిజంవలె నిర పాయమై, జనసమ్మతమై, లోకంలోని కన్సర్వేటివులను పరసంగా ప్రజాస్వామి కంగా ఎదిరించే విధానమై శోభిస్తుంది. అంతదూరం వెళ్ళినవారికి మార్క్సిజం- లెనినిజం అనే నమకచమకాదుల పునశ్చ రణతో అవసరం వుండదు. అప్పటి కమ్యూ నిస్టులు థామస్ మూర్, బకునిన్, క్రొపోట్కిన్, మార్క్సు, లెనిన్, మహాత్మా గాంధీ, కెన్నెడీ, కృశ్చెవ్, నెహ్రూ, మార్షల్‌టిటో మొదలైన వారందరికీ వార సులైవుంటారు.

కాని, ఈయనను, డాంగేను ●●సి మెడతెల్లి మురితవేసి ఎగరగొట్టి తాను అధిష్టుడు గావలెనని కలలుగనే భూపేష్ గుప్త మాటేమిటి?

రష్యా కొత్తనాయకుల అడుగులకు మడుగులొత్తేవారు వస్తేతప్ప చైనావారి పీలంట్లను గట్టిగా ఎదుర్కోవడం దుర్లభ మనే వాదన పార్టీలో నెగ్గితే సేన్–డాంగే బృందంగతి ఏమవుతుంది?

అప్పుడు ధైర్యంతో వీరు బయటకువచ్చి, విప్లవ ప్రజాతంత్రవాదులతోకలిసి కృషి చేయడానికి పూనుకుంటారా లేక అందు మళ్ళీ అవకాశానికై ఎదురుచూస్తూ అణగి పోతారా?

కాంగ్రెస్‌లో పురోగామిశక్తుల పల్కులు కాంగ్రెసేతరులకు రుచించినంతగా కాంగ్రెసుపార్టీని నడిపే అధిక సంఖ్యా కులకు రుచించవు. అట్లే కమ్యూనిస్టు పార్టీలోని ప్రాజ్ఞుల హితోక్తులు కమ్యూ నిస్టేతరులైన పురోగామిశక్తులకు రుచించి నంతగా ఆ పార్టీలోని అధికసంఖ్యాకులకు రుచించవు.

అందువలన ఏపార్టీలోవున్న ప్రాజ్ఞుల కైనా ఈ సంకటంలోనుండి బయటపడటం మహాయజ్ఞమైపోతున్నది. దిక్కులేనివారికి దేవుడేదిక్కు. ఇంతకంటే యిప్పుడు మన మేమీ అనలేము.

ప్రపంచపరిస్థితి ఉదాత్తమైన నాయ కత్వాన్నీ, ప్రజాపక్షాలనూ వాంఛిస్తున్నది. అవివేకులు, హ్రస్వదృష్టులు పరిస్థితిని కంట్రోల్ చేయవలెనని చూస్తున్నారు. ఈ వైరుధ్యం అంతరించేమార్గం గోచరం కావ

డంలేదు. ఐనా, ఆశాజ్యోతి కన్పిస్తూనే వున్నది.

' ' '

చైనాకాంబు మన అధీన ప్రవృత్తిని మార్చివేయవలెననే గగ్గోలు తగ్గలేదు. స్వతంత్రపార్టీలోనుండి కాంగ్రెస్ పార్టీ లోకి ఈ గందరగోళం వ్యాపించింది. ఈ విమర్శకులన్నట్లు మనం 'చైనాకు విరోధు లైన పాశ్చాత్యులతో' పొత్తు కుదుర్చుకుంటే మనస్థితి ఏమవుతుంది?

అసలీ ప్రపంచంలో ఎవరు ఎవరికి విరోధులు? ఇది తేల్చినదెవరు? ప్రస్తుతం ఒక పెద్ద బ్రిటిష్ పారిశ్రామికసంత చైనా రాజధానిలో (పెకింగ్‌లో) జరుగుతున్నది. రష్యామీద పోటీగా ఎర్రచైనా వుంటే దానిని పూర్తిగా అణచివేయడం మంచిదా అని ఆలోచించే అమెరికన్ ప్రవృత్తిని గూర్చి మనం వినలేదా? మనమీదకు పాకిస్తాన్ కుంపటిని ఎప్పటికప్పుడు ఊది, దానిని ఆరకుండా జేసేదెవరు? ఆ కుంపటివెళ్ళి, ఇంకొక కుంపటితో కలిసినా, యీ ద్రాలా పంగా మందలించడం తప్ప మరేమిచేయక వూరుకున్నవారెవరు? ఇట్టి వారితో పొత్తు మనకు క్షేమకరమా?

అంటే, రష్యాతో పొత్తు మనకు క్షేమ కరమని మా అభిప్రాయమని చదువరు లూహించరాదు. అగ్రరాజ్యమనేది అపాయ కరం. దానితో చెలిమిగానీ, చెలగాటం గానీ, తలపెట్టేవారు కేవలం అవివేకులు. అందువల్లనే ప్రాజ్ఞుడైన నెహ్రూ మనకు అలీనవృత్తిని ఆదేశించినాడు. అతి చాతు ర్యాన్ని ప్రదర్శించి, నెహ్రూకంటె తెలి విగా ప్రవర్తిందామని అనిపించుకోవాలనే కోరిక మన కొంప ముంచుతుంది. గుడ్డిగా నెహ్రూ చేసిన పొరపాట్లన్నీ సుగుణ పుంజంక్రింద జమకట్టి వర్తించడం క్షంతవ్యం కాదనుకోండి.

మన సౌభాగ్యవశాత్తూ నెహ్రూ తర్వాత మనకు ప్రధానిగా సామ్యశ్రీ వచ్చాడు. అతడికి బలం కల్గించి, లోకనాయకత్వంలో అతడి దీర్ఘదర్శిత్వంద్వారా మనం భాగ స్వాములం కావలెను. ఇంతకన్న మనకు చక్కని వంరక్షణమార్గంలేదు.

సంశయాత్ములకిక చెవిఒగ్గి లాభం లేదు. ధీరుడైన సామ్యశ్రీని విశ్వసించి ముందుకు నడవడమే మన కర్తవ్యం.

' ' '

లండన్ వెళ్ళి, చవాన్ మనకు కొన్ని నౌకలు, ఒక అటమిక్ సబ్‌మెరైన్, యింకా అయిదేండ్ల రక్షణ సన్నాహానికి కావలసిన సామగ్రిని సరఫరా చేసు కునేందుకు ఒప్పిస్తూవుంటే, ఇది తనకు ప్రమాదమని అయూబ్‌ఖాన్ మళ్ళీ పాత పాట మొదలుపెట్టినాడు. ఎన్నికలలో ఇత డోడి, ఫతిమా నెగ్గినా ఈధోరణిలో మార్పు వచ్చేట్లు కన్పించదు.

ఐతే, పాకిస్తాన్ మనమీద 'దాడి' చేసిన ఎర్రచైనాతో చేతులు కల్పినే, దానికి మనం ఆ సీమకు నేతలైన వారిని ఏ విధంగా వర్ణించవలెను?

' ' '

కేరళ పరిస్థితి ఫుడ్ కార్పొరేషన్- రేషనింగ్ వగైరా కార్యక్రమాన్ని వేగం పూర్తిచేయడానికితోడ్పడవలెను. ఈలోగా, ఇందిరాగాంధి వంటివారు మౌనంవహించ డం మంచిది. తాము చేయవలసిన పనులు సక్రమంగా చేయలేక, ఆ లోటుకు ప్రతి పక్షాలవారెవరో కారకులని ఆరోపించడం ఏమీ బాగాలేదు. లోకం దానిని మెచ్చదు.

శాస్త్రి - సుబ్రహ్మణ్యంగారలకు, దయ చేసి, ఈ ఘనాపాటీలు ఆహారకార్యక్ర మాన్ని విడిచిపెట్టడం మంచిది. మధ్య, మధ్య, అర్థికమంత్రికృష్ణమాచారికల్పించు కోవడం, సాహోబాపాటిల్ సూక్తిముక్తా వళిసూడా అనవసరం.

' ' '

ఒరిస్సా విద్యార్థులగొడవ కేవలం తమ గొడవ కాదుగదా! అందువలన, అంత సులభంగా సమస్యలు పరిష్కారంగావు.

ఒరిస్సా, కేరళ రాష్ట్రాలకు ప్రెసిడెంట్ పాలన అయిదేళ్లయినా వుంటేతప్ప, అక్కడి ప్రజలకు హాయిదొరకదు. ఇకఅన్య క్షేమం.

★★ పండిట్జీకి జోహార్లు ★★

(4వ పేజీ తరువాయి)

ర్శనం 14, 15 తేదులలో వేలాదిమంది ప్రజలను అత్యంతగా ఆకర్షించింది.

తనను చూడవచ్చిన ప్రజలకు అభివాదంచేస్తు స్వాగతంచెప్తున్నాడా అనిపించే ముకుళితహస్తాలతో మందహాసవదనంతో నిల్చున్న నెహ్రూచిత్తరువు ప్రదర్శనంలో తొలి ఆకర్షణ. బాల్యంమొదలు, నిర్యాణం వరకు వివిధ భాగాలుగా కూర్చబడిన చిత్రాల సంపుటి ఒక్కొక్కటిగా చూస్తుంటే ఒక ప్రేక్షకుడు వెలిబుచ్చినట్లు "ప్రదర్శనం చూచినంతసేపు పండిట్ నెహ్రూతో గడిపినట్లేవుండినది." కలెక్టరు శ్రీ శ్రావణకుమార్ సతీసమేతంగా వచ్చి గంటసేపు ప్రతిబొమ్మను పరికించారు. కడకు శాశ్వతనిద్రలో ప్రసన్న గంభీర వదనంతోవున్న నెహ్రూ మృతదేహపు చిత్తరువును చూచినప్పుడు వారికంట్లు సజలాలైనవి. అందుకే వారన్నారు "The pictures will inspire every one who visits" అని. అదిఅక్షరాలానత్యం. ఆ ప్రదర్శనం,చూచిన ప్రతిఒక్కరిని వుత్తేజపరచింది. ఆ ప్రదర్శనం విద్యార్థులను సైతం ఎంతగా ఆకర్షించింది, ముగ్ధులను చేసింది ఒక పన్నెండవక్లాసు విద్యార్థి మాటలలో "...ప్రదర్శనం చాల సంతృప్తికరంగా వుంది. దీనిద్వారా నెహ్రూ వున్నతభావాలను నేను గ్రహించగలిగాను". చిత్రాలకుతోడు వాటిక్రింద వ్రాయబడిన వ్యాఖ్యలు, శ్రీ నెహ్రూ మూర్తులు ప్రేక్షకుల హృదయాలను తాకివచ్చే అతిశయోక్తిగాదు. ఒక వున్నతాధికారి వెలిబుచ్చారు "ఒక్కవ్యక్తి ఇన్ని చిత్రాలను సేకరించడం అభినందించదగిన విషయం" అని. ఇంకొక ప్రేక్షకుని మాటలలో "మానవునికి ఎన్నో అభిలాషలుంటాయి. వాటికి రూపురేఖలివ్వగలవారే సమర్థులు. శ్రీ దేవతా శ్రీరాములు అట్టి అభిలాషను నెరవేర్చగల సమర్థులని వారి సేకరణ రుజువుచేస్తున్నది".

మామాటలకంటే ప్రేక్షకుల మాటలలో ప్రదర్శనపు విలువను పాఠకులకు వివరించడం బాగుంటుందని కొందరి అభిప్రాయాలను పైన వుదహరించాము. ఒక్కవ్యక్తి వుత్సాహము, శ్రమ, ఇచ్చు ఇంతమంది ప్రేక్షకులకు వుత్సాహాన్ని వుత్తేజాన్ని కల్గించింది. విగతజీవుడైన నెహ్రూను సజీవంగా ప్రజల కండ్లముందు వుంచిన చిత్రసేకరణశిల్పి శ్రీ దేవతా శ్రీరాములుగారిని అభినందిస్తూ, వీరి కృషికి ప్రభుత్వ ప్రచారశాఖలు వుచితరీతి సహాయ సహకారాలందించడం ధర్మమని సూచిస్తున్నాము.

పల్లెలలో....

పల్లెలలో జరిగిన పండిట్జీ జన్మదినోత్సవవార్తలు కొన్ని దిగువయిస్తున్నాము—

కనిగిరి: హయ్యర్ సెకండరీస్కూల్లో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వై. వెంకటసుబ్బయ్య అధ్యక్షతన వైభవంగా జరిగింది. హెడ్మాస్టరు శ్రీ ఎస్. శంకరయ్య, శ్రీ సత్యనారాయణరెడ్డిగారలు నెహ్రూ త్యాగసేవామయ జీవితగాథను వివరించారు. కోట సోదరకవులు 'నెహ్రూభాయీ' అను మకుట సంకలితమగు నవరత్న పద్యహారాని పండిట్జీ కీర్తిమూర్తికి అంకితం గావించారు. —రామానుజాచార్యులు.

సూళ్ళూరుపేట: హైస్కూలులో సమితి ప్రెసిడెంటు శ్రీ వై. రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. 12 వ తరగతి విద్యార్థులు బహూకరించిన నెహ్రూ చిత్రపటమును పాత కాంగ్రెస్ వాది శ్రీ యాగంటి రామలింగం ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం. సుబ్రహ్మణ్యం, బి. రంగాచార్యులు, కె. నారాయణరెడ్డి, పి. రామలింగారెడ్డి, పీటర్గారలు వుపన్యసించారు. సాయంత్రం బి. డి. ఓ. శ్రీ నరసింహారావు అధ్యక్షతన కవిగోష్ఠి జరిగింది. చెందలరావు, విశ్వేశ్వరరావు, బలరామయ్య, నారాయణరెడ్డిగారలు తమ కావ్యాలలోని పద్యాలను చదివారు.

పంటపాళెం: ప్రాథమిక పాఠశాలలో బాలలదినోత్సవం బ్రహ్మాండంగా జరిగింది. పంచాయతీ ఉపాధ్యక్షుడు శ్రీ కె. వి. శేషారెడ్డి, ఎం. కోటేశ్వరరావు, ఎం. కోటయ్య ప్రభృతులు స్కూలు ఆవరణంలో పూలమొక్కలు నాటారు. ఆటల పోటీలు నిర్వహింపబడినవి. పంచాయతీ అధ్యక్ష ఉపాధ్యక్షులు సి. వి. శేషారెడ్డి, కె. వి. శేషారెడ్డిగారలు పిల్లలకు భోజనం వడ్డించారు. సాయంకాలం మంగళవాద్యాలతో వుత్సవం,నిడిగుంటపాళెం హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ వేములపాటి సీతారామారావు అధ్యక్షతన సభ జరిగాయి. ఎస్. నాగేశ్వరరావు, పి. రామమూర్తి, కె. గోపాల్గారలు వుపన్యసించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ బి. రామమూర్తి వందన సమర్పణం గావించారు. —పి. వెంకయ్య

దగదర్తి: మిడిల్ స్కూలులో శ్రీ ఆదెపునాయుడు పతాకావిష్కరణం జరుపగా, శ్రీ బి. పెదవెంకయ్యనాయుడు సభకు అధ్యక్షించారు. ఎ. రమణయ్య, హెడ్మాస్టరు బి. చెన్నపనాయుడు, బి. వెంకయ్య, కె. శంకరరావుగారలు వుపన్యసించారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ డి. రామయ్య పిల్లలకు తినుబండారములు పంచారు. —బి. వి.

ఈపూరు: ఈపూరు, వెంకసపాలెం, మిట్టపాళెం పాఠశాలలవారు ఈపూరు పాఠశాలలో నెహ్రూ జన్మదినోత్సవం జరుపుకున్నారు. శ్రీ పి. సీతారామయ్య అధ్యక్షత వహించిన సభలో, ఇనవాక చంద్రశేఖరరెడ్డి, పి. సుబ్రహ్మణ్యంగారలు మాట్లాడారు. శ్రీ ఎ. వి. రమణాచార్యులు స్కూలులో కళాయిని నెలకొల్పారు. శ్రీ ఎస్. చెన్నకేశవయ్య వందనము లు చెప్పారు. —కె. వి. సుబ్బారావు

బుచ్చిరెడ్డిపాళెం: శ్రీ దొడ్ల లక్ష్మి నరసారెడ్డి జిల్లాపరిషత్తు మహోన్నత పాఠశాల విద్యార్థిసంఘం ఆధ్వర్యాన జరిగింది. హెడ్మాస్టరు శ్రీ ఎస్. నీలకంఠేశ్వరరావు అధ్యక్షతన సభ, ఆటల–వక్తృత్వపోటీలు నిర్వహింపబడినవి. —పి. సుబ్బారావు

కలువాయి: ఎలిమెంటరీ స్కూలులో శ్రీ దర్లా రాజగోపాలురెడ్డి అధ్యక్షతన నెహ్రూ జన్మదినం జరిగింది. శ్రీ నాగిరెడ్డి రామరెడ్డి సగందార్లీలతో పిల్లలకు సినిమా ప్రదర్శనాన్ని చూపించారు.

గూడూరు: మునిసిపల్ మిడిల్ స్కూలులో, స్పెషల్ఆఫీసరు శ్రీ బి. ఎస్. దేవర్ అధ్యక్షతన జరిగింది. ఉరుగొండయ్య, హెడ్మాస్టరు మహమ్మద్ హనీఫ్గారలు వుపన్యసించారు.

చెల్లాయపాళెం: పాఠశాల ఆధ్వర్యాన, హెడ్మాస్టరు శ్రీ పి. లక్ష్మీనరసు అధ్యక్షతన జరిగిన బాలలదినోత్సవసభలో శ్రీమతి సిహెచ్. వెంకటసుబ్బమ్మ, బి. పాల్ వుపన్యసించారు. శ్రీ గ్రిద్దలూరు మల్లికార్జునరావు బహూకరించిన తినుబండారములు పిల్లలకు పంచిపెట్టబడినవి.

ఏ. యస్. పేట: హైస్కూలులో అపూర్వ సంబరంతో జరిగింది. శ్రీ యస్. వెంకట్రామరెడ్డి జండానెగురవేసి, నెహ్రూ జీవిత చరిత్రను వివరించారు. హెడ్మాస్టరు శ్రీ బి. కృష్ణారెడ్డి, సి. వంగల్రాజు, పి. కామేశ్వరయ్య, టి. వెంకటసుబ్బయ్య, షాగులాం మహమ్మద్కూడా వుపన్యసించారు. పిల్లల 'గార్డ్ ఆఫ్ ఆనర్' ముచ్చటగా వుండినది. —మా. వి.

ఆత్మకూరు: హైస్కూలు సభలో హెడ్మాస్టరు శ్రీ వరదరాజులునాయుడు, బాలాజీసింగ్, నరసింహశర్మగారలు వుపన్యసించగా; ఎలిమెంటరీస్కూలు వేడుకలో మేజిస్ట్రేటు శ్రీ రామమోహనరావు, బి. డి. ఓ. శ్రీ రఘురాంగారలు మాట్లాడారు. —మా. వి.

పవ్వేరు: శ్రీ దామవరపు రమణయ్యనాయుడు అధ్యక్షతన జరిగినసభలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ బీమలమర్రి వెంకటకృష్ణయ్య వుపన్యసించారు.

నాగరాజపురం: (సూళ్ళూరుపేట): వివేకానంద మెమోరియల్ పాఠశాల అధ్యాపకులు పిల్లలు మౌనంగా నెహ్రూ పటాన్ని పూజించి భక్తితో ప్రార్థనలు జరిపారు. శ్రీ మౌన శ్రీ తియ్యనిమాటలతో నెహ్రూ చరిత్రను బోధించగా, శ్రీమతి సరళాదేవి కమ్మని మిఠాయి పంచిపెట్టింది.

యల్లసిరి: పాఠశాలదాత శ్రీ ఎం. తిరుపతిశెట్టి అధ్యక్షత వహించి సభలో డాక్టర్ హనీఫ్ పండిట్జీ త్యాగాన్నిగూర్చి, తిరుపతిశెట్టి దాతృత్వాన్నిగూర్చిమాట్లాడారు. శ్రీ బి. పద్మనాభరెడ్డి ఆటలపోటీలు నిర్వహించి, పిల్లలకు చిరుతిండి పెట్టారు. శ్రీ జి.ప్రభాకర్రెడ్డి ధన్యవాదములుచెప్పారు.

వరగలి: మాధ్యమిక పాఠశాలలో వుత్సాహవంతులైన హెడ్మాస్టరు శ్రీ సి.వి. కృష్ణారావు పండిట్జీ జన్మదినాన్ని ప్రశంసనీయంగా జరిపించారు. ఈ సందర్భంలో చారు వుపన్యసిస్తూ స్కూలు ఆవరణంలో నెహ్రూ విగ్రహాన్ని ప్రతిష్ఠింపదలచామని, కాని చోటు రిజిష్టరు కాని కారణంగా అది విరమించుకున్నామని, స్థలాన్ని సత్వరం రిజిష్టరు చేసియివ్వవలసిందిగా గ్రామస్తులకు విజ్ఞప్తిచేశారు. —బి. వి.

జనవాణి

(4 వ పేజీతరువాయి)

ఆపోశర్యాన్ని కష్టనష్టాలను కల్గిస్తున్నారో మా యీక్రింది స్వానుభవం వివరిస్తే మీకే తెలుస్తుంది.

31–10–64 తేది విజయవాడలో మాకొక రిజిష్టరు కవరు డెస్పాచ్ చేశారు. దానికొరకు నెల్లూరులో నాలుగురోజులు వరుసగా పోస్టాఫీసుచుట్టూ తిరిగాము. రాలేదంటే రాలేదన్నారు. 5–11–64 తేది విజయవాడకువెళ్లి విచారించగా, 31 తేదిన రిజిష్టరు చేసినట్లు దాఖలా చూపించారు. ఆ కవరుమీద శ్రీనివాస కంట్రాక్టర్సు, రైల్వేకంట్రాక్టర్సు, నెల్లూరు అని వ్రాసివుండినారు. 6 తేది నెల్లూరు హెడ్పోస్టాఫీసుకువెళ్ళి, పై అడ్రసుకు రిజిష్టర్డు లెటరు వచ్చివుండాలని, యివ్వవలసిందని పోస్టుమాస్టరుగారిని అడిగాను. దానిమీద సరైన అడ్రసు వ్రాయలేదని, యిచ్చుటకు వీలులేదని చెప్పారు. మా ఆఫీసు ఇండియన్ బ్యాంకుకు ఎదురుగా వున్నదని, కావలిస్తే ఇండియన్బ్యాంకి ఏజంటు సాక్షిసంతకం చేయించగలనని చెప్పాను. దానికి పోస్టుమాస్టరుగారు సరే నన్నారు. మేము ఆరోజు 3 గంటలవరకు చూచి రిజిష్టరు రానందున, తిరుగా పోస్టుమాస్టరుగారి నడుగగా, దాన్ని 5 తేదిననే రిటర్న్ చేసినట్లు బాధ్యతారహితంగా జవాబు చెప్పారు. మేము మరలా అదినం రాత్రే విజవాడకెళ్లి 7 తేది మధ్యాహ్నం 12 గంటలకు విచారించగా, రిజిష్టరు వింకీ రిటర్న్ రాలేదని చెప్పారు. 9 తేది వరకు అచ్చే కాచుకొని వుండగా, ఆరోజు తిరిగి వచ్చింది.

ఈ విధంగా పోస్టుమాస్టరుగారు, ఆపోస్టుమ్యాన్ మమ్ములను కష్టనష్టాలకు గురిచేశారు. మావలెనే ఎంతమంది ఈ విధంగా యిబ్బందులకు గురియౌతున్నారో చెప్పలేము.

—పి. ఈశ్వరచంద్రారెడ్డి.

బర్రె పోయింది

కొమ్మిరకం బర్రెపడ్డ, 4 సం॥ వయస్సు గలది, 15 తేదినుండి కనుపించడంలేదు. వెనుక కొంచం వంపుగల చిన్నకొమ్ములు, వీపున ముందువెనుక బొలుగుసుళ్లుకలవు. పోటిడితెల్పినా, నాకు తోలిపెట్టినా రూ. 25/- లు బహుమతి యివ్వగలను.

దండు పెంచలయ్య.

17/389. దాకలివీధి - నెల్లూరు.

నెల్లూరు అ॥ సబ్ కోర్టులో

I. A. 28 of 64. O. S. 69 of 62.

ఇండియన్బ్యాంకి లిమిటెడ్ —పిటీషనరు.

(5) కె. గోవిందభగవాన్ వగైరాలు ... —రెస్పాండెంట్లు.

ఫైనల్ డిక్రీనిమిత్తం దాఖలు చేయబడియుండు యీ పిటీషన్ 5-వ రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తము 27–11–1964 తేదికి వాయిదా వేయబడియున్నది. గనుక 5-వ రెస్పాండెంటు తేదేని ఆక్షేపణలున్న నాటిరోజు పగలు 10 గం॥కు పై కోర్టుకు హాజరై కోర్టువారికి తెలుపుకోవలెను.

—మేనకూరు ఆదిశేషారెడ్డి, పిటిషనరు అడ్వకేటు.

కావలి సబ్ కోర్టులో

E. P. No. 302 of 1963.

S. C. No. 158 of 1962.

భూమా వెంకటేశ్వర్లు —వాది.

కాకిరెడ్డి వెంకటేశ్వర్లు —ప్రతివాది.

యీ నెంబరున ప్రతివాది తాలూకు స్థిరాస్తిని పై కోర్టులో 30–11–64 తేది యేలము జరుగబడును.

— షెడ్యూలు —

పొదిలె సబు రిజిష్టరులో చేరిన జువ్వలేరు గ్రామములో:-

(1) నెం. 390 రు పట్టా మెట్ట తోట సర్వే నెం. 119/6 రు, య 0–85 ట్లులో య 0–56 ట్లు. స. పాట రు. 1000/-

(2) నెం. 433 రు పట్టా తోట సర్వే నె. 128/1 రు, ఈ 2–45 ట్లు. సర్కారు పాట రూ. 2000/- లు.

(3) నె. 391 రు పట్టా తుమ్మలచేను మెట్ట సర్వే నె. 138/1 రు య 1–46 ట్లు. సర్కారుపాట రూ. 1500/- లు.

(4) నెం. 456 రు పట్టా మెట్ట సర్వే నెం. 147 రు పెట్టి యినాం య 14–53 సెంట్లులో య 6–24 సెంట్లు. సర్కారు పాట రూ. 3000/- లు.

(5) పురోహిత మాన్యం మెట్ట సర్వే నె. 156/1 రు వుత్తరళివాయి య 6–87 ట్లు సర్కారుపాట రూ. 3000/- లు.

—శింగంపల్లి రామమూర్తి, వాది అడ్వకేటు.

పెద్దాపురం డి॥ ము॥ కోర్టులో

S. C. No. 203 of 1964

వేమల సూర్యనారాయణ సోమయాజులు —వాది.

To:
సూరపరపు దివాణం అనే అప్పలస్వామి 5th deft. పిఠాపురం, బొర్రా గంగమ్మ సా॥ సత్యవరం 10th deft. శిగిరెడ్డి సత్యవతి సా॥ సత్యవరం 11th deft.

పైనెంబరు దావా 1, 2 ప్రతివాదుల చేటు సుబ్బారావు వాదిపేర వ్రాయించి యిచ్చిన ప్రోనోటు బాకీ విషయమై తేలడినది. సదరుదావా లేటు సుబ్బారావు వారసులైన వారసులలో మీకు సమస్త అమలుజరగనందున పత్రికాముఖేనద్వారా మీకు నోటీసు అర్డరు అయినది. సదరుదావా క్లయిం విషయమై మీకు ఆక్షేపణ వున్నయెడల 3–12–64 తేది వుదయం 10 గంటలకు కోర్టువారియెదుట మనవి చేసుకోవలెను. లేనిచో ఎక్సుపార్టీగా తీర్మానించబడును.

—ఆర్. కామరాజు, అడ్వకేటు.

MARCH 1965
P. U. C., 7th Form
S.S.L.C., Matric.,
4, 5, 6 Forms.
PERFECT TUITION!
PASS OR CLASS!!
— JOIN —
SRI
VANI TUTORIAL
COLLEGE
51, Achari St., NELLORE,
(ESTD: 1950)
HOSTEL-LABORATORY
attached
FEES REDUCED!
JOIN SOON!!
ENSURE SUCCESS!

నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా:-

నెల్లూరుటవున్ వార్డు నెంబరు 15, డోరు నెంబర్లు 280, 281 యిండ్లు - ఖాళీ స్థలం, సుమారు 75 అంకణముల సొంతదార్లగు Sri T. Mahimasthothram Rangaiah, వారి అన్నదమ్ములు South Africa లో ప్రస్తుతంవున్నారు. వారితరపున నేను Registerd General Power of Attorney Agent గా నియమింపబడియున్నాను.

పై యిండ్లను–ఖాళీస్థలమును దుంపల ఆనందమ్మ అను ఆమె లీజుకు యివ్వటాపు ప్రయత్నములో వున్నట్లు తెలియుచున్నది. యిట్టి ఏర్పాట్లు చేయుటకు ఆమెకు ఏ విధమైన హక్కుగాని, అధికారముగాని లేదని అందరికి యీ నోటీసు ద్వారా తెలుపుచున్నాను.

—D. JAYAMMA,
(Wife of late Sri D. Vijayam)
Power of Attorney Agent,
Nellore 17-11-64.

గుడివాడ ప్రి॥ డి॥ ము॥ కోర్టులో

O. S. No. 173 of 1963.

E. P. No. 117 of 1964

బొప్పన రాజేశ్వరమ్మ —డి. హో.

కమ్మిలి రామచంద్రరావు—జె. డి. ఆర్.

యీ నెంబరు డిక్రి బాకీక్రింద జె. డి. తాలూకు యీ దిగువ సుదహరించిన ఆస్తి 18–1–65 తేదిన వేలం వేయబడును.

షెడ్యూలు: కృష్ణా డిస్ట్రిక్టు, కైకలూరు సబ్ రి॥ యిలాకా, వింజరం గ్రామంలోని ఆర్ సర్వే నెం. 26/1 రు, య 2–78 ట్లలో య 2–00 ట్లు: [తూ] ననకా నరసత్తమ్మ [ద] రంగిశెట్టి రంగమ్మభూమి [ప] యీ నెంబరులో జె. డి. తాలూకు భూమి [ఉ] ముదుగుకాలవ. కోర్టువారి కిమ్మతు రూ. 1400/- లు.

—యం. వెంకట్రాయుడు, అడ్వకేటు.

కావలి డి॥ ము॥ కోర్టులో

I. A. 576 of 64 O. S. 49 of 62

మహమ్మదు గౌనుసాహెబు —పిటీషనరు–వాది.

షేకు బాషాసాహెబు —రెస్పాండెంటు–ప్రతివాది.

ఈనెంబరున వాది ప్రతివాదిమీద తాను పొందిన ప్రిలిమినరి డిక్రీనిబట్టి వయిసలు డిక్రి యిప్పించమని పిటిషన్ పెట్టినందుకు ప్రతివాదికి నోటీసు నిమిత్తం 18–12–64 తేదిన పై కోర్టుకు హాజరయి ని ఆక్షేపణ ఉన్న తెలుపుకోవలెను.

—యస్. వి. సుబ్బారెడ్డిగారు, వాది అడ్వకేటు.

పల్లెలు

(5 వ పేజీ కొరవ)

కో. 409 క్రింద మోపబడిన నేరాన్ని విచారించి, సూళూరు జిల్లామునిసిఫ్ మేజిస్ట్రేటు విధించిన ఒకనెల జైలు, రూ. 100 ల జరిమానా శిక్షలను, అప్పీలులో జిల్లా సెషన్సుజడ్జి శ్రీ ఎం. రామచంద్రరాజు గారు ఖాయపరుస్తూ 12 శేది తీర్పు చెప్పారు.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ పక్షంగా శ్రీ ఐ. సారంగపాణి, ముద్దాయిపక్షంగా శ్రీ వి. అనంతరామయ్య వాదించారు.

కురుగొండ అస్తికసభ

శ్రీ ము మ్మా రెడ్డి అదినారాయణరెడ్డి అధ్యక్షుడుగా నెలకొల్పబడిన ప్ర శా ం తి విద్యన్మోహనశాఖ, 6 శేది చక్కని కార్యక్రమాన్ని నిర్వర్తించింది.

5 శేది ఉదయం ప్రా ర ం భ మై న అఖండనామ సంకీర్తన కార్యక్రమం జరపై నాలుగు గంటలసేపు కొనసాగి, 6 శేది ఉద్వాసనజరిగింది. 6శేది సత్యసాయి సం కీర్తన, పూర్ణకుంభం, వేదాధ్యయనం,సత్య సాయిబాబావట వృత్తం, సాయంకాలం వెంకటగిరి కుమారరాజా అధ్యక్షాన సభ జరిగినది. శ్రీ ముమ్మా రెడ్డి అదినారాయణ రెడ్డి స్వాగతం పలికారు. శ్రీయుతులు దీపాల పిచ్చయ్యశాస్త్రి, తిరుమలాచారి, వెంకటసుబ్బానాయుడు వి. ఎ., బి. ఎల్. గారల సత్యసాయి లీలావిశేషాలను, సనా తన ధర్మవిశిష్టతను అపరి జనకంగా, భ క్తి భావ జనితంగా వివరించారు. ఎంతో అనం దంగా జరుగుతుండిన ఈ కార్యక్రమాన్ని వరుణదేవుడు కొంత భంగ పరచినా, విజయవంతంగానే పూర్తి అయినది.

అప్పుడప్పుడు ఇలాంటి అస్తికసభలు, సమావేశాలు, భ జ న లు జరిపి భక్తి భావాన్ని పెంపొందింపజేస్తున్న కురుగొండ కార్యకర్తలు అభినందనీయులు. —ఒ.వి.

రావూరు సమావేశం

రావూరు పబ్ లో పోస్టాఫీసుక్రిందవుండు బ్రాంచి ఆఫీసులకు చెందిన గ్రా. డి. వుద్యోగుల సమావేశం 8 శేది జరిగింది. పద కొండు తీర్మానాలు గావించబడినవి.

గ్రా. డి. వుద్యోగుల సంఘానికి ఎం. పెంచలరెడ్డి అధ్యక్షుడుగ; డి. వెంకటేశ్వర్లు కార్యదర్శిగ; షేక్ బాషా కోశాధికారిగా; టి. సి. వెంకటయ్య, వి. కృష్ణయ్య నాయుడు, పి. రాజశేఖరరెడ్డి, సి. హెచ్. శ్రీనివాసులు, షేక్ మానూం సభ్యులుగా ఎన్నుకోబడినారు. —ఒ. వి.

పెనుబర్తి క్రొత్తభవనం

పాఠశాల నూత్నభవన ప్రవేశోత్సవం 15 శేది జరిగింది. ఈ సందర్భంలో పీర్వా హ్నిక సభకు శ్రీ సోమవరపు పిచ్చిరెడ్డి అధ్యక్షతవహించారు. శ్రీ బాలకవి వెంకు పావయ్య వుపన్యాసానంతరం, హెడ్మా స్టరు శ్రీ ఎన్. చిన్న ప్ప మాట్లాడుతూ, ప్రస్తుతం కట్టించిన భ వ ప ం ణాలదని, మరొక భవనానికి విరాళాలిచ్చి సహాయ పడవలసిందిగా గ్రా మ స్థు ల కు విజ్ఞప్తి చేసారు. గ్రామస్థులు అందుకు తమ సమ్మ తిని తెలిపారు. ప్రస్తుత భవనానికిగూడా ప్రహరీగోడలు కట్టించి యిమ్మనుకు శ్రీ వెదనవర్తి రమణారెడ్డి వాగ్దానం చేశారు. త్వరలో పా ఠ శా ల కు మరొకభవనం చేకూరగలదని ఆశిస్తాము.

—పి. సుబ్బారావు.

కూనిరాగాలు

(5 వ పేజీ కొరవ)

మాత్రం నాబోటివాడు జాపపడడం సహ జం. ఈ సంవత్సరమైనా హ్యాండీ క్రాఫ్ట్ సేల్సు ఎంపోరియం పాక దానిని జిల్లా పరిషత్ యేర్పాటు చేస్తుందని, పరిశ్రమల శాఖ అసిస్టెంటు డైరెక్టరు తగిన వస్తువిడి పినుకొని రాగలరని ఆశించవచ్చా?

' ' '

జిల్లాపరిషత్‌ను పదిజేసి అనలు విష యానికొస్తాము. మాస్తకళల వారమనిచెప్పి టౌన్‌హాల్ చుట్టూ పాకలు వేశారు. ఆ పాకల్లో ప్రదర్శనశాలలు పెట్టారు. ఈ ప్రదర్శన శాలల్లో తట్ట, బుట్ట, కత్తిపీటల దగ్గర్నుంచి ట్రిపి యింజన్లు, కాలగ్యాస్ స్టాప్‌ల దాకా అమర్చారు. చేతికళలూ, యంత్ర కళలూ చిందరవందరగా పెట్టారు. మన జిల్లాలో స్టెయిన్‌లెస్ స్టీలు కోటా దారులు 20 మందిదాకవున్నా యేవలుగు రైదుగురోతప్ప స్టెయిన్‌లెస్ స్టీలు పాత్రలు శే నే లే దు. తెచ్చినవాళ్ళకూడా పీ కాంతి స్టోరునుండో, విజయాస్టోరునుండో తెచ్చి పెట్టశేమగదా - అని వ్యాఖ్యానించాడు ఒకవ్యక్తి! నిజమే, నేటి పరిస్థితి అంతే.

పోతే ప్రదర్శించిన వాటిలో నిజమైన 'హస్తకళలు' అనతగినవి: అ త్త కూ రు తాలూకా బంగారుచెర్వుపల్లె తోలుబొమ్మల వృత్తిది కేంద్రం; ఉదయగిరి కొయ్య నగిషీ పని కేంద్రం; వరిగొండ కొయ్య పొట్టు బొమ్మలకేంద్రం; చేనేత సిల్కు గుడ్డలు వుండనేవున్నవిగదా!

వీటిల్లో కొన్ని విదేశ మారకాన్నికూడా సంపాదిస్తున్నాయంటే అతిశయోక్తిలేదు. ఇటీవలనే అఖిలభారత హ్యాండీక్రాఫ్ట్స్‌బోర్డు అధ్యక్షురాలు కమలాదేవిచటోపాధ్యాయ వచ్చినప్పుడు ఆ మొదటి మూడుకేంద్రా లను ప్ర శ్నే కి ంది శ్లాఘించారు. అంతే కాకుండా ఆమె 2 వేల రూపాయలు ఖరీదు చేసే తోలుబొమ్మలు కొన్నదటకూడా. వరి గొండబొమ్మలు, ఉదయగిరి కొయ్యనగిషీ వస్తువులపి విదేశాలకుకూడా వెళ్తున్నట్లున్నవి. పిటికెన్నో నమూనాలున్నవి, పీటిని పరిశ్ర రించాలి. ప్రారంభదినం న భ లో అనం వెంకటరెడ్డిగారన్నట్లు ప్రభుత్వంనుందివచ్చే గ్రాంట్ల లో గ ట్టా మె శెల్సే ఆఫీసరుగానే కాకుండా, జిల్లాలో పరిశ్రమలకు వంబం ధించి అసిస్టెంటువైరెక్టరు ఒక 'అథారిటీ'లా వుండాలన్నారు. అట్లా వుండి నడిపిస్తేనే కొంతైనా పారిశ్రామికవికసనం సాధ్య మవుతుంది. మొత్తానికి వారంరోజులు జరి గిన ఈ పారిశ్రామికప్రదర్శన ఈ లోపా లన్నింటిని గుర్తుకుతెచ్చింది.

ఒంగోలు

(5 వ పేజీ కొరవ)

మర్‌పొసైటీ, లాయర్ పేటసొసైటీ, పంత పేట కస్టమర్ సొసైటీఁబ్రాంచి వుదయం నుండి సాయంకాలంవరకు పనిజేస్తున్నవి. బండ్లమిట్టలోవున్న సొ సై టీ బ్రా ం చి ని శాశ్వాశ్వతికంగా మూసివేశారట. ప్రతివ్యక్తికి 5 కిలోల వంతున యిస్తున్నారు. ప్రభుత్వో ద్యోగులకు వారానికొక్కసారిగా యిస్తు న్నారు. ఇంతయిస్తున్నా కొరదుకాణాల వద్ద వందలకొలదిమంది చేరివుంటున్నారు. అదనంగా 4, 5 దుకాణాలైనా తెరువనిదే ఈ రద్దీతగ్గదు.

' ' '

అదనపుపీఠాలు కోరుతూ అండోళన పాగిస్తున్న ఎలక్ట్రిసిటీ శాఖోద్యోగులు డివి జనల్ ఆఫీసుముందు 16 శేది నిరాహార దీక్ష ప్రారంభించారు.

' ' '

5 శేది ఒంగోలుస్టేషన్ దక్షిణదిశన్ సిగ్నల్ వద్ద రైలుక్రింద పడుతుందని ఒక గేదెను తరుమలోయి ఒక 8 ఏళ్ళ బాలుడు తాను రైలుక్రిందపడి దుర్మరణంచెందాడు. ఆ గేదెకూడా చనిపోయింది.

' ' '

ఒంగోలు రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యర్యాన రెడ్‌క్రాస్ వారోత్సవాలు 13, 14 శేదులలో వైభవంగా జరిగాయి.

13 శేది వుదయం శ్రీ కె. నాగేశ్వర రావు రెడ్‌క్రాస్ పతాకాన్ని ఎగురవేశారు. రెడ్‌క్రాస్ ఎగ్జిబిషన్ ప్రారంభించబడింది. అనాటి సాయంకాలం డాక్టరు ఎ. సూర్య నారాయణగారి అధ్యక్షతన జరిగినసభలో శ్రీ ఎన్. డి. వాంఛ్‌యిని, డాక్టరు శ్రీమతి లిల్లీ సుందరం గారలు వుపన్యసించారు. తర్వాత నృత్యవినోదప్రదర్శనాలుండినవి.

14 శేది ప్రిన్సిపల్ సబార్డినేట్ జడ్జి శ్రీ ఎం. ఎ. హకీంగారి అధ్యక్షతన సభ జరిగింది. ఆర్. డి. ఓ. శ్రీ ఆర్. కువ్వరావు గారు అతిథులకు స్వాగతం చెప్పారు. కలెక్టరు శ్రీ శ్రీనివాస్‌దారిగారు వుపన్యసించి, ఒంగోలు రెడ్‌క్రాస్ సంఘ అవరణంలో మండపం నిర్మించుకొనుటకు రూ 250 లు విరాళమిచ్చారు. శ్రీ కొండపల్లి వాగేశ్వరరావు కార్యదర్శి నివేదిక పదివారు.

' ' '

ఒంగోలు చీమకుర్తి కొండమీద 200పిల్ల నాటి, పుమారు రూ 2000 ల విలువజేసే, 104 గ్రామాల పరువుగల బంగారు నాణె ములు దొరకగా, కాసిల్దారు ట్రెజరీలో జమకట్టారట. ఇవి అర్వయకాలంనాటివని కొందరు, ఎహదార్ షా నాటివని కొందరు అంటున్నారు.

' ' '

ఒంగోలు ప్రిన్సిపల్ సబ్‌కోర్టులో రేప్ కేసు ఒకటి విచారణ జరుగుతున్నది. వమిడిపాడు మజరా మాలెంపాటివారిపాళెములో వంకాయలపాటి అంజమ్మ అనే 9 ఏళ్ళ బాలికను, మాలెంపాటి వెంకటేశ్వర్లు అను 17 ఏళ్ళ కాలుడు చెరిచాడనేది అభియోగం.

ప్రాసిక్యూషన్‌కు శ్రీ గాదంకెట్టి సత్య నారాయణ, ముద్దాయిపక్షంగా శ్రీ ఎస్. దశరథరామరెడ్డి వాదిస్తున్నారు.

కార్పొరేషన్ బ్యాంకు క్రొత్త మేనేజరు

కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో 30 సంవత్సరాలు సేవజేసిన శ్రీ కె. ఎస్. వినాయక్ వుద్యోగవిరమణ గావించగా; వారిస్థానంలో జనరల్ మేనేజరుగా, ప్రస్తుతం డివ్యూటీ చీఫ్ ఆఫీసరుగా వున్న శ్రీ కె. రామదాస్‌నాయక్ ఎం. ఎ. గారు నియమించబడి, 20శేది బాధ్యతలుకున్నారు.

పంచాంగం

వర్షం

డిశంబరు 14 శేది వరకు వర్ష సూచనలు గోచరమగుచున్నది.

అనూరాధ

ఈ 19 నుండి డిశంబరు 2 శేది సా. 4 గంటల 55 నిమిషములవరకుండును.

ముహూర్తములు

నవంబరు 21, 23, 25, 29 శేదీలు ముహూర్తదినములు.

నవంబరు తిథులు

21	శని	విదియ	సా. 5–31	గంవ
22	అది	తదియ	ఉ. 8–09	గంవ
23	సోమ	చవితి	మ. 12–28	గంవ
24	మంగళ	పంచమి	ఉ. 10–00	గంవ
25	బుధ	షష్టి నవమి	ఉ. 7–02	గంవ
26	గురు	అష్టమి	రా. 3–55	గంవ
27	శుక్ర	నవమి	రా. 2–42	గంవ

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

జిమీఁదారైతు

సంవత్సరం చందా రు. 10–00
6 నెలలకు ,, 6–00
అంతకు రద్దుచేయబడదు చందాదారుడు.

పలువురి కోరికపై శ్రీ వాణీ ట్యూటోరియల్ కాలేజి అధ్వర్యమున

బాలవిద్యానికేతన్

(ఇంగ్లీషు మీడియం స్కూలు)

7-12-64 నుండి ప్రారంభింపబడుచున్నది

9 నుండి 12 సంఖల బాల-బాలికలకు ఇంగ్లీషు మీడియం 1-వ ఫారం ప్రవేశమునకును, లేక E. S. L. C. పరీక్షకు పిమ్మట ఇంగ్లీషు మీడియం 4-వ ఫారం ప్రవేశమునకును తగినట్లు ఉత్తమ శిక్షణ ఇంగ్లీషు మీడియంలో యివ్వబడును. మరియు చక్కని తెలుగు - జాతీయ ప్రాశస్త్యనాగీకములు, అవసర మగునంతవరకు హిందీ, నులభపద్ధతులతో నేర్పబడును. మన కారకజాతి ఉత్తమ భావిపౌరులుగా తీర్చిదిద్దగల విద్యాబోధనా పద్ధతులలోను, మద్యాను ఇంగ్లీషు కాన్వెంటుస్కూలు పద్ధతులలోను బాల-బాలికలకు దిక్కిలి శ్రద్ధతో విద్యనేర్పబడును. అనుభవముగల ఉపాధ్యాయబృందము గలదు. తమ పిల్లలను పంపి మా ప్రయత్నమును విజయవంతంగా చేయమని (నెల్లూరు పురజనులను) ప్రార్థించుచున్నాము. అడ్మిషన్లు 20–11–1964 శేదినుండి.

మాడరేటుఫీజు:- నెలకు రూ. 10/- లు మాత్రమే.

క్లాసులు:. ఉ॥ 10 నుండి 12-30, మ॥ 2 నుండి 4 వరకు.

—: వివరములకు :—

శ్రీ వాణీ ట్యూటోరియల్ కాలేజి,

51, (మంటపాలు) ఆచారివిధి - నెల్లూరు.

అక్సిలరీనర్సు మిడ్‌వైఫ్సు కోర్సు

1965—66

గవర్నమెంట్ హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్, నెల్లూరు.

★ ★ ★ ★

నెల్లూరు హెడ్‌క్వార్టర్సు హాస్పిటలులో 1-1-65 నుండి ప్రారంభింపబోవు "అక్సిలరీనర్సు – మిడ్‌వైఫ్సు" కోర్సుకు 7-12-64 శేది సాయంత్రం 5 గంటలలోగా స్త్రీలనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. కనీస విద్యార్హతలు:- (1) స్కూలులో మొదటి పీడు తరగతులు పూర్తిచేసి యుండవలెను. లేక (2) అదే అర్హతకు తగిన వ్యవహారపరీక్షయందు రెండవ భాష తెలుగు, లెక్కలు, సైన్సులతో ఉత్తీర్ణులై యుండవలెను. (పిలిలో నెల్లూరుజిల్లావాసులకు, ఎస్.ఎస్.ఎల్.సి. పాసులు అయినవారికి, ప్యాసయిన వారికి - అంతకు యెక్కువ విద్యార్హతలు గలవారికి, అవివాహితులకు- - యెక్కువ బంధకాలులేని చితంతువులకు ప్రాధాన్యత కొనగబడును. స్వీయనింగులో బేసినాటికి వయస్సు 17 సంవత్సరములకు తక్కువలేక 30 సంవత్సరములకు మించకుండ యుండవలెను.

దరఖాస్తులు యీక్రింది వివరములతో మూపరింటెండెంటు - గవర్నమెంటు హెడ్‌క్వార్టర్సు హాస్పిటలు నెల్లూరువారికి నేరుగా 7-12-64 శేది సాయంకాలం 5 గంటలలోగా చేరునట్లు పంపుకొనవలెను. ఆ శేది తరువాత వచ్చిన దరఖాస్తులు పరిశీలింపబడవు.

(1) పూర్తిపేరు (విడిఅక్షరములతో)

(2) వయస్సు, పుట్టినశేది (గజిటెడ్ ఆఫీసరుచే ధ్రువపరచబడిన కాపీ జతపరచవలెను.)

(3) విద్యార్హతలు మరియు బోధనాభాష (గజిటెడ్ ఆఫీసరుచే ధ్రువపరచబడిన కాపీ జతపరచవలెను.)

(4) నివాసస్థానము - (ఓటరువల్ జాబితాలో పేరు ఉన్నట్లు జతపరచవలెను.)

(5) అవివాహితయా, వివాహితయా లేక బాధకలుండీలేని చితంతువా

(6) ప్రస్తుత నివాసపు అడ్రసు (పత్యుత్తరములు పంపుటకు) సరిఅయిన అడ్రసు తెలుపవలెను.

(7) జాతి – (వెనుకబడినజాతి, షెడ్యూల్డుజాతి లెగలకు చెందిన వారు ఒరిజినల్ కమ్యూనిటీ సర్టిఫికేట్లు జతపరచవలెను.)

రెండు సంవత్సరములపాటు జరుగు ఈ కోర్సుకు తీసికొనబడిన వారికి నెలకు రూ. 50/- లు వంతున స్టయిపండు యివ్వబడుతుంది. దరఖాస్తుకుపైన మిడ్‌వైఫు అభ్యర్థినులు వెనుకవైపు సంతకము చేసిన తమ పాస్‌పోర్టుసైజు ఫోటోను అతికించి పంపవలెను. తెలియపరచిన శేదిగాని, తరువాత గాని అభ్యర్థినులు హెడ్‌క్వార్టర్సు హాస్పిటలులో నెల్లకము కమిటీముందు తమ ఒరిజినలు సర్టిఫికేట్లతో హాజరుకావలెను. ఇంటర్వ్యూకు - సెలక్షనుకు యే విధమయిన వ్యయానవు ఖర్చులు యివ్వబడవు.

—డా॥ జి. రాధాకృష్ణారెడ్డి, ఎమ్. బి., బి. ఎస్.,
సూపరింటెండెంటు.
గవర్నమెంటు హెడ్‌క్వార్టర్సు హాస్పిటలు – నెల్లూరు.

Edited, printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thippara juvari Street, Nellore. (A P)